ఈనాడు
మంచిర్యాల

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు



నేతల ట్రాక్టర్ వస్తోంది..

పక్కకు పక్కకు జరగండి..

- గోదావరిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు

★ చెన్నూరులోని గోదావరినది తీరంలో అడ్డగోలుగా ఇసుకను తవ్వుతూ ఇలా ట్రాక్టర్ల ద్వారా అక్రమ వ్యాపారం చేస్తున్నారు. గోదావరిలో ఇసుక తవ్వకాలు చేపట్టవద్దనే ఆదేశాలున్నప్పటికీ ఇక్కడ అవేమీ అమలుకు నోచుకోవడంలేదు. నిత్యం ఇలా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

చెన్నూరు గ్రామీణం, చెన్నూరు, న్యూస్‌టుడే

గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు నిషేధం.. అనుమతి లేకుండా తవ్వకాలు చేపట్టరాదు.. రాష్ట్రమంతటా ఇవే నిషేధాజ్ఞలున్నా.. చెన్నూరులో మాత్రం యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారు. అధికారపార్టీకి చెందిన పలువురు నాయకుల ట్రాక్టర్లే ఇసుకను తరలిస్తున్నాయి. భవన నిర్మాణాలు చేపడుతున్న వారి అవసరాలను ఆసరాగా చేసుకొని వేలాది రూపాయలు దండుకుంటున్నారు. గత కొంతకాలంగా హద్దులేకుండా ఈ వ్యవహారం సాగుతున్నా.. సంబంధిత అధికారులు మాత్రం 'మామూలు'గా తీసుకుంటున్నారు. చెన్నూరు గోదావరినదిలో నాయకులు కొనసాగిస్తున్న అక్రమ ఇసుక వ్యాపారంపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం..

చెన్నూరు గోదావరినది ఇసుక వ్యాపారులకు కల్పతరువులా మారింది. ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన నాయకులు రాజకీయ అండతో అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. ఒక్కో ట్రాక్టరుకు రు.2 వేల నుంచి రు.2,500 వరకు విక్రయిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. చేసేది ఏమీ లేక గృహనిర్మాణదారులు అధిక ధరలకు కూడా తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భవన నిర్మాణాలకు గోదావరి ఇసుక ఎక్కువగా అవసరం ఉంటుంది. నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు.



గుట్టుచప్పుడు కాకుండా ...

చెన్నూరులో గోదావరి ఇసుక వ్యాపారం నాయకుల కనుసన్నల్లో నడుస్తోంది. వారికి చెందిన ట్రాక్టర్లే గోదావరి నుంచి ఇసుకను తరలిస్తున్నాయి. నిత్యం తెల్లవారుజామున, రాత్రివేళల్లో ఈ దందాను నడిపిస్తున్నారు. ట్రాక్టర్ ఇసుకకు రు.2 వేలకు పైగా ఆదాయం ఉండటంతో ఇద్దరు నాయకులైతే ఈ దందాను అదుపు లేకుండా కొనసాగిస్తున్నారు. రోజుకు 50 నుంచి 80 ట్రిప్పుల ఇసుకను గోదావరి నుంచి తరలిస్తూ.. పెద్దమొత్తంలో సంపాదిస్తున్నారు. ఇతరులకు చెందిన ట్రాక్టర్లు గోదావరినది నుంచి ఇసుకను తరలిస్తే తమ రాజకీయ పలుకుబడితో అడ్డుకుంటున్నారు. అధికారులకు సమాచారం అందించి వారి ట్రాక్టర్లను పట్టిస్తున్నారు. దీంతో అధికార పార్టీ నాయకుల ఇసుక దందా మూడు పూలు..ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.. భవన నిర్మాణదారుల అవసరాలను ఆసరాగా చేసుకొని ట్రాక్టర్ ఇసుకకు రెట్టింపు డబ్బులను వసూలు చేస్తున్నారు. గోదావరి ఇసుక కావాలంటే ఆ నాయకులనే సంప్రదించాల్సిన పరిస్థితులు దాపురించాయి. ఇటీవల చెన్నూరు పట్టణంలో వందలాది భవన నిర్మాణ పనులు ప్రారంభం కావడం అక్రమార్కులకు కలిసి వచ్చింది. నాయకులు చేస్తున్న ఈ అక్రమ వ్యాపారం సంబంధిత అధికారులకు తెలిసినా.. చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే ఇతరుల ట్రాక్టర్లు అయితే దాడులు నిర్వహించి మరీ పట్టుకుంటున్నారు.

ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుక సరఫరా..

చెన్నూరు పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ నిర్మాణాలకు అధికార పార్టీకి చెందిన వారి ట్రాక్టర్లే ఇసుకను (మిగతా 7లో)




ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ .... వివరాలు లోపలి పేజీలో

బాబోయ్... బాంబ్ సైక్లోన్! 14లో

అసౌకర్యాలే అసలు పరీక్ష





★ చెన్నూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త భవనం ఉన్నా గదుల కొరత వేధిస్తోంది. ఇక్కడ ప్రయోగశాలలకు ప్రత్యేకంగా గదులను నిర్మించలేదు. గతంలో కళాశాలను కొనసాగించిన ఉన్నత పాఠశాల పాత భవనంలోని రెండు గదులను ల్యాబ్‌లకు కేటాయించారు. ఒక గదిలో భౌతిక, రసాయన, మరో గదిలో వృక్ష, జంతు శాస్త్రాలకు వేర్వేరుగా రెండు గదులు కేటాయించి ఇలా ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రయోగాలు బోధిస్తున్నారు. పరీక్షల సమయంలో గదుల కొరత విద్యార్థులకు ఇబ్బందిగా మారనుంది.

- 1 నుంచి ప్రయోగ పరీక్షలు
- విద్యార్థులకు ఇబ్బందులు

చెన్నూరు, లక్సెట్టిపేట, న్యూస్‌టుడే

మాధ్యమిక విద్యలో ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్న వేళ కళాశాలల్లో వసతుల కొరత అటు అధ్యాపకులు, ఇటు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తోంది. జిల్లాలో కొన్ని చోట్ల ప్రభుత్వ కళాశాలలకు సొంత భవనాలు లేకపోగా మరి కొన్ని చోట్ల పాఠశాల, జూనియర్ కళాశాలలు ఒకే భవనంలో నిర్వహించాల్సి రావడంతో గదుల కొరత వేధిస్తోంది. దీంతో అరకొర వసతుల నడుమ ఉన్న అవకాశాలను సద్వినియోగపర్చుకుంటూ నెట్టుకురావాల్సి వస్తోంది. గదుల కొరత కారణంగా కొన్ని చోట్ల తరగతి గదుల్లోనే ప్రయోగ పాఠాలు నేర్పుతుండగా మరికొన్ని కళాశాలల్లో అన్ని ప్రయోగాలకు ఒకే గదిని వంతుల వారీగా వినియోగించుకోవాల్సి వస్తోంది. ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు మరో 20 రోజుల్లో ప్రారంభం కానుండగా జిల్లా వ్యాప్తంగా కళాశాలల్లో మౌలిక వసతుల లేమి, తలెత్తుతున్న ఇబ్బందుల గురించి 'న్యూస్‌టుడే' కథనం...

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఖ్య	10
ఆదర్శ పాఠశాలలు	03
ప్రైవేటు జూనియర్ కళాశాలలు	28
ప్రయోగ పరీక్షలు రాయనున్న విద్యార్థుల సంఖ్య	1,741

ఇంటర్ బోర్డు గతేడాది నుంచి కళాశాలల్లో ప్రయోగ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు (మిగతా 7లో)

నిఘా నిర్వీర్యం..



- వసూళ్ల కేంద్రాలుగా అటవీ చెక్‌పోస్టులు
- వాహనాన్ని బట్టి ధర



ఈనాడు-ఆదిలాబాద్

అక్రమంగా తరలిపోతున్న అటవీసంపద, అడవి జంతువుల కళేబరాలు, మాంసం రవాణను అడ్డుకోవడానికి ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలు (చెక్ పోస్టులు) వసూళ్లకు అడ్డాగా మారాయి. వాహనాలను సక్రమంగా తనిఖీ చేయకుండానే మామూళ్లు తీసుకుని వదిలేస్తున్నారు. జన్నారం మండలం తపాల్‌పూర్ వద్ద అధికారిక వసూళ్లకు తెరలేపారు. అడవులను కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటైన చెక్‌పోస్టులు.. టోల్ ప్లాజాలుగా మారిపోయాయి. ఇదే అదునుగా భావించి ఇక్కడి అధికారులు, సిబ్బంది బలహీనతలనే ఆసరాగా చేసుకుని ఆదిలాబాద్ అడవుల నుంచి కలప భారీగా తరలిపోతోంది.

అడవులను కాపాడుతూ అక్రమ కలప దందాను నిరోధించడానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా వాహనాల్లో కలప అక్రమంగా రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేయాలి. నిబంధనలను ప్రకారం కొనుగోలు చేసిన కలపను సైతం చెక్‌పోస్టుల్లో తనిఖీ తరువాతనే ముందుకు వెళుతుంది. అయితే అటవీచెక్‌పోస్టుల ఏర్పాటు తీరును పరిశీలిస్తే నామమాత్రంగానే ఉంది. తాత్కాలిక షెడ్లు, విద్యుత్ సమస్య, సిబ్బంది (మిగతా 7లో)

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

సెపక్‌తక్రా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే


అతిథులకు గౌరవ వందనం చేస్తున్న ఆదిలాబాద్ జిల్లా జట్టు క్రీడాకారులు

నస్పూర్ కాలనీ(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో తెలంగాణ స్థాయి 4వ అంతర్ జిల్లాల 'సెప క్‌తక్రా' పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, ఎమ్మెల్యే నడి పెల్లి దివాకర్‌రావు, ఏరియా ఇన్ఛార్జి జీఎం పీవీ సత్యనారా యణ, సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ ప్రేంరాజు అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభిం చారు. ముందుగా తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చిఫాస్ట్ నిర్వహించగా, అతి థులు క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శ్రీరాంపూర్ ఏరియా కార్మిక క్షేత్రంలో రెండు రోజులపాటు రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి.


రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు

క్రీడలు, క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది

- ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

తెలంగాణ ఏర్పడిన తర్వాత తెరాస ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కు మార్ పేర్కొన్నారు. పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి సంవ త్సరంలోనే కేసీఆర్ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్‌లో నిధులను కేటాయించిందని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారు లను గుర్తించి వారికి తగిన శిక్షణను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జిల్లా కవులు, కళాకారు లకు పెట్టింది పేరని, సింగరేణి పుణ్యమా అని మంచి నైపుణ్యాలు కలిగిన క్రీడాకారులు వెలు గులోకి వస్తున్నారని పేర్కొన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకొంటూ మెలకువలు నేర్చుకొని క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు.

మరింత ప్రచారం కల్పించాలి

- శాసన సభ్యుడు నడిపెల్లి దివాకర్‌రావు

సెపక్‌తక్రా క్రీడకు ఇప్పటికీ సింగరేణి ప్రాంతాల్లో తగిన ఆదరణ లేదని, దీనికి మరింత ప్రచారం నిర్వహిం చాల్సిన అవసరముందని శాసన సభ్యుడు నడి పెల్లి దివా కర్‌రావు సూచించారు. మొదట్లో కొన్ని జిల్లాలకే పరిమి తమైన ఈ ఆట క్రమక్రమంగా రాష్ట్రమంతటికి వ్యాపిస్తోం దని తెలిపారు. ఈ క్రీడల్లో నైపుణ్యాలు పెంచుకొని క్రీడా కారులు అంతర్జాతీయ పోటీల్లో రాణించి దేశానికి పత కాలు తీసుకురావాలన్నారు. అనంతరం ఏరియా ఇన్ఛార్జి జీఎం పీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో చాలా మంది జాతీయ స్థాయి పోటీల్లో ఆడుతున్నారని పేర్కొన్నారు. సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ ప్రేంరాజు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సహకరించడం వల్లనే శ్రీరాంపూర్ ఏరియాలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణకు చెందిన చాలా మంది వర్ధమాన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ఉత్తమ నైపుణ్యాలు ప్రదర్శించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోనే సెపక్‌తక్రా కమిటీ వైస్‌ఛైర్మన్ ఆర్. నారాయణరెడ్డి, పోటీల నిర్వాహణ కమిటీ ఉపాధ్యక్షుడు కె.సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ బేర సత్యనారాయణ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సాగె వెంకటేశ్వరరావు, సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ సీహెచ్.అశోక్, గోపాల్‌రెడ్డి, ఇతర నాయ కులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


సెపక్‌తక్రా ఆడుతూ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, చిత్రంలో ఎమ్మెల్సీ పురాణం


పోటీల్లో తలపడుతున్న ఆదిలాబాద్, హైదరాబాద్ జట్ల క్రీడాకారిణులు

ఆటో ఢీకొనడంతో వ్యక్తి మృతి

బెల్లంపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బెల్లంపల్లి మండలం లంబడితాండ శివారుల్లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన పేరం భూమయ్య (52) అనే వ్యక్తి చనిపోయాడు. వివరాల్లోకి వెళితే.. భూమయ్య కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇంటికి వస్తున్న క్రమంలో ఆటో ఢీకొట్టినట్లు, వెంటనే ఆటో సైతం బోల్తా పడినట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని బెల్లంపల్లి ప్రభు త్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తీవ్రగాయాలు కావడంతో చనిపోయి నట్లు తెలిపారు. ఈ విషయమై తాళ్లగురిజాల పోలీసులను వివరణ కోరగా. లంబడితాండ శివారుల్లో జరిగిన ప్రమాదంలో వ్యక్తి చనిపోయినట్లు పేర్కొ న్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశామన్నారు.

అనుమానాస్పద స్థితిలో...

కోటపల్లి: కోటపల్లి మండలం దేవులవాడ గ్రామానికి చెందిన సెగ్గెం వెంక టమ్మ (35) అనే వివాహిత శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఏఎస్ఐ నాగేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు తాగింది. ఇరుగుపొరుగు వారు చూసి భర్త చెంద్ర య్యకు సమాచారమందించడంతో వైద్యచికిత్సల కోసం వాహనంలో ఆసుప త్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. తల్లి పోసు ఫిర్యాదుమే రకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కాగా మృతురాలికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గురువాపూర్ గ్రామానికి చెందిన గెడం పద్మ(30) అనే వివా హిత పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకుందని కాసిపేట ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. కడుపు నొప్పి భరించ లేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం సాయంత్రం పురుగుల మందు తాగింది. అపస్మా రక స్థితిలోకి వెళ్లి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థాని కంగా అక్కడే ఆడు కుంటున్న పిల్లలు చూసి చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. దీంతో బంధువులు వెంటనే ఆటోలో కాసిపేట ఆసుపత్రికి తీసుకురాగా అక్కడి నుంచి మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురా లికి భర్త అమృతరావు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


మృతిచెందిన గెడం పద్మ


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

లారీ డ్రైవర్‌కు వారం జైలు

హుజూరాబాద్ పట్టణం: హుజూరా బాద్ పోలీసులు ఈనెల 5న నిర్వహిం చిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగి పట్టుబడిన లారీ డ్రైవ ర్‌కు వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ 2వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.రాధిక తీర్పు చెప్పారు. పట్టణ సీఐ వి.వి.రమణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా ఇందారం గ్రామా నికి చెందిన పక్కల తిరుపతి మద్యం తాగి లారీని నడుపుతూ పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. దీంతో శని వారం కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రాధిక వారం రోజుల జైలు శిక్షను ఖరారు చేసినట్లు వివరించారు. దీంతో ఆయనను జైలుకు తరలిం చారు.

కంచె చేను మేసింది..

★ ఆశ్రమ పాఠశాలలో సరకుల తరలింపును అడ్డుకున్న విద్యార్థులు
★ అర్ధరాత్రి పోలీసులకు ఫిర్యాదు.. సరకులు సీజ్
★ విచారణ చేపట్టిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి
★ వార్డెన్, వాచ్‌మెన్ సస్పెన్షన్.. ఇద్దరు తాత్కాలిక సిబ్బంది తొలగింపు


బాధ్యులపై డీటీడీఓకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థులు

కౌటాల గ్రామీణం, న్యూస్‌టుడే : మండలం లోని మొగడ్‌దగడ్ బాలుర ఆశ్రమోన్నత పాఠ శాలలో శుక్రవారం రాత్రి అక్రమంగా సరకులు తరలిస్తున్న వార్డెన్, సిబ్బందిని విద్యార్థులు అడ్డుకుని పోలీసులకు సమాచారం అందిం చారు. ఈ ఘటనపై రాత్రి ఏఎస్ఐ హన్మాండ్లు వసతి గృహానికి చేరుకుని సరకులను సీజ్ చేశారు. శనివారం జిల్లా గిరిజన సంక్షేమ అధి కారి కృష్ణానాయక్ ఆశ్రమ పాఠశాలలో విచారణ చేపట్టారు. ఈ విషయంపై విద్యార్థులు డీటీడీఓ కృష్ణానాయక్‌కు జరిగిన విషయాన్ని తెలియజే శారు. రాత్రి 11 గంటల సమయంలో వసతి గృహంలోని స్టోర్‌రూం నుంచి ఒక క్వింటాల్ కంది పప్పు, 50 కిలోల పెసర పప్పు, 60 కిలోల సెనగపప్పుతో పాటు 2 కాటన్ల మంచి నూనెను వార్డెన్ నాందేవ్, తాత్కాలిక సిబ్బందితో బయ టికి తరలించే ప్రయత్నం చేశారని తెలిపారు. దీంతో వార్డెన్, తాత్కాలిక సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తరలింపునకు యత్నిం చిన సరకులను ఆయన పరిశీలించారు. వసతి గృహంలోని సామగ్రిని ఎలా తర లిస్తున్నారని ఆరా తీశారు. విద్యార్థులతో ప్రత్యే కంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు తమకు జరుగుతున్న ఇబ్బం దులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వార్డెన్ నాందేవ్ సహా సిబ్బంది సరకులు తరలింపు ఇది తొలిసారి కాదని అనేక సార్లు ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, వార్డెన్ నాందేవ్‌లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పట్టుబట్ట డంతో వారి నుంచి లిఖితపూర్వకంగా ఫిర్యా దును తీసుకున్న జిల్లా సంక్షేమ అధికారి తక్ష ణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విచారణలో ఏఎస్ఐ హన్మాండ్లు, ఏటీడీఓ శ్రీని వాస్‌రెడ్డి, ఐటీడీఏ డైరెక్టర్ కుమురం మాంతయ్య, సర్పంచి ఉర్వత్ జీజాబాయి, ఎంపీ టీసీ కన్నాకె శీల తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందిపై చర్యలు

వసతి గృహం నుంచి అర్ధరాత్రి సరకులు తర లిస్తూ పట్టుబడ్డ మొగడ్‌దగడ్ ఆశ్రమ పాఠశాల వార్డెన్, సహా ఇద్దరు తాత్కాలిక సిబ్బందిపై జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి కృష్ణానాయక్ చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన ఫిర్యా దుతో విచారణ చేపట్టి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తు న్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలి గినా పట్టించుకోని ప్రధానోపాధ్యాయుడు కృష్ణారా వుకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనకు ప్రధాన కారకులైన వార్డెన్ నాందే వ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు వివరించారు. సరకుల తరలింపునకు సహకరిస్తున్న తాత్కాలిక సిబ్బంది సంతోష్, సంజీవ్‌లను విధుల నుంచి తొలగిస్తు న్నట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన నైట్ వాచ్‌మెన్ శంక ర్‌ను సస్పెండ్ చేసినట్లు ఆయన వివరించారు.

పంటపై అడవి పందుల దాడి

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలం లోని పెద్దనపల్లి శివారు ప్రాంతంలోని ఆరుట్ల చంద్రయ్య అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంటపై అడవి పందులు దాడి చేయడంతో నష్టం వాటిల్లింది. మొక్కజొన్న పంట ఏపుగా పెరుగుతున్న క్రమంలో పందులు దాడి చేసి పంట నష్టం చేశాయని వివరించారు. అధికా రులు స్పందించి ధ్వంసమైన మొక్కజొన్న పంటకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, పందులను సంబంధిత శాఖ అధికారులు నియంత్రించాలని రైతులు కోరుతున్నారు.


పందుల దాడిలో ధ్వంసమైన పంట

హోరాహోరీగా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

తుదిపోరులో అప్లాబ్ ఆదిలాబాద్, నిజామాబాద్ ఎలెవన్

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: సిరి స్పోర్ట్స్ కన్వెన్షన్(గోపి), తెలంగాణ క్రికెట్ సంఘం(టీసీఏ) సంయుక్త ఆధ్వర్యంలో గత పక్షం రోజులుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతు న్నాయి. శనివారం సెమీస్‌లో అప్లాబ్ ఆదిలా బాద్, నిజామాబాద్ ఎలెవన్ జట్లు గెలిచి తుదిపోరుకు సిద్ధమయ్యాయి. ఉదయం జరి గిన మొదటి సెమీస్‌లో అప్లాబ్ ఆదిలాబాద్, నాందేడ్ జింఖాన జట్లు తలపడ్డాయి. ఇందులో మొదటగా బ్యాటింగ్ చేసిన అప్లాబ్ ఆదిలాబాద్ 148 పరుగులు చేసింది. జట్టుకు చెందిన మసూద్ 65 పరుగులు చేసి రాణిం చారు. లక్ష్యఛేదనకు దిగిన నాందేడ్ జింఖాన 128 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో సెమీస్‌లో ఆదిలాబాద్ జాహ్నవి, నిజామా బాద్ ఎలెవన్ జట్ల మధ్య పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ ఎలె వన్ జట్టు 127 పరుగులు చేసింది. లక్ష్యఛేద నకు దిగిన జాహ్నవి జట్టు 104 పరుగులకు కుప్పకూలింది. జట్టు క్రీడాకారులు నిర్లక్ష్యంగా బ్యాటింగ్, సమన్వయ లోపంతో రనౌట్లు అయ్యారు. ఆదివారం ఉదయం 11 గంటలకు నిజామాబాద్ ఎలెవన్, ఆదిలాబాద్ అప్లాబ్ జట్ల మధ్య తుదిపోరు జరగనుంది.

పారదర్శకతకు మరింత హామీ



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

చెన్నూరు, న్యూస్‌టుడే

- ఉపాధి పథకంపై క్షేత్రస్థాయిలో బోర్డులు
- చేసిన పనులు మళ్లీ చేయకుండా కేంద్రం చర్యలు
- సిబ్బందికి ఏడు దస్త్రాల నిర్వహణ బాధ్యతలు
- ప్రజలు చైతన్యవంతమైతేనే అక్రమాలకు అడ్డుకట్ట

పల్లెల్లో భారీ ఎత్తున నిధులు వెచ్చిస్తున్న ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట, పారదర్శకత పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టింది. ఏటా గ్రామ సభలు, మండల స్థాయిలో సామాజిక తనిఖీలు, జియోట్యాగింగ్‌లు చేపడుతున్నా అక్రమాల సంఖ్య తగ్గిందే తప్ప వాటికి అడ్డుకట్ట పడటం లేదు. ఈ నేపథ్యంలో సమాచారం అందరికీ అందుబాటులో ఉంచడమే పరిష్కారమని భావించిన కేంద్రం మరింతగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ఆ శాఖ అధికారులకు ఇప్పటికే ఉత్తర్వులు అందటంతో క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం సజావుగా జరిగేందుకు కేంద్రం తీసుకున్న చర్యలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

ఉపాధి లేక వలసలు అధికంగా ఉన్న మంచిర్యాల జిల్లాలో వలసల నివారణకు ప్రభుత్వాలు అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నాయి. ఇప్పటి వరకు రూ. వందల కోట్లు ఖర్చు చేశారు. అయినా గ్రామాలు అభివృద్ధికి దూరంగానే ఉన్నాయి. ఇప్పటి వరకు సుమారు 6,205 కుటుంబాల వరకు వంద రోజుల ఉపాధి పనులు పూర్తి చేశాయి. 2017-18 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.27.94 కోట్లకు ప్రతిపాదనలు పంపించగా రూ.63.61 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేశారు. వీటిలో సీసీ రహదారులు, ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, మరుగుదొడ్లు, గ్రామీణ రోడ్ల మరమ్మతులు, ముళ్లపొదలు, ముళ్ల పొదల తొలగింపు, హరిత హారం పనులు చేశారు. చేసిన పనులు మళ్లీ చేయకుండా ఉండాలన్న లక్ష్యంతో 2016-17, 2017-18 సంవత్సరాల్లో చేసిన పనుల వివరాలను గోడలపై రాయిస్తున్నారు. బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.

బోర్డుల ఏర్పాటు ఇలా..

చేపట్టిన పనులను బట్టి బోర్డులను మూడు రకాలుగా ఏర్పాటు చేయనున్నారు. మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు వంటి పనుల వివరాలపై ఒక్కో బోర్డును రూ.350 వ్యయంతో పని జరిగిన ప్రదేశం వద్ద ఏర్పాటు చేస్తారు. రహదారి నిర్మాణం, హరితహారం, నీటినిల్వ గుంత, ఇంకుడు గుంతలు వంటి వాటి వివరాలను రూ.2 వేల వ్యయంతో రాతి ఫలకాలపై రాసి పని జరిగిన ప్రదేశంలో ఏర్పాటు చేస్తారు. గ్రామం మొత్తంలో జరిగిన పనుల వివరాలను ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలందరికీ తెలిసేలా గ్రామ సమాచార బోర్డుల పేరుతో గోడలపై రూ.3 వేలతో రాయిస్తారు. ఇలా జిల్లాలో 14 మండలాల్లోని 209 పంచాయతీల్లో 49,679 బోర్డులు రాయించేందుకు సుమారు రూ.7 లక్షలు కేటాయించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ బోర్డుల్లో 8 నుంచి 10 రకాల సమాచారం అందుబాటులో ఉంటుంది. పని పేరు, గుర్తింపు సంఖ్య, పనిచేసిన ప్రదేశం, అంచనా విలువ, కూలీల వివరాలు, వ్యయం, సామగ్రి వ్యయం, చేసిన పనిదినాలు, ప్రారంభం, ముగింపు తేది తదితర వివరాలు రాయించాల్సి ఉంటుంది. దీనివల్ల చేసిన పనులు మళ్లీ చేసేందుకు వీలుండదని అధికారులు పేర్కొంటున్నారు.

జిల్లాలో ఉపాధి కూలీలు, పంచాయతీల వారీగా సమాచార బోర్డులు రాయాల్సిన వివరాలు

మొత్తం పంచాయతీలు	209
జాబ్‌కార్డులు	1,22,810
ఉపాధి కూలీలు	2,52,868
సమాచార బోర్డులు ఏర్పాటు చేయాల్సినవి	49,679

ప్రతి విషయం నమోదు చేయాల్సిందే..

ఉపాధి హామీలో క్షేత్ర సహాయకుడి(ఎఫ్‌వో)దే కీలక బాధ్యత, ఇప్పటి వరకు వారు పనుల గుర్తింపు, మస్టర్లు వేయటానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వీరిపై మరింత బాధ్యత మోపింది. ఉపాధికి సంబంధించి ఏడు రకాల దస్త్రాల నిర్వహణ చేపట్టేలా చర్యలు చేపట్టింది. దస్త్రాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓల పర్యవేక్షణ ఉంటుంది. పనులు, గ్రామసభలు, కూలీలు, ప్రతిపాదనలు, పనుల గుర్తింపు, ఖర్చు, వేతనాలు, చెల్లింపులు, ఫిర్యాదులు తదితర వివరాలను ఏడు దస్త్రాల్లో తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరిపినప్పుడు నోటి మాటలతో తప్పుడు లెక్కలు చెప్పే వీలుండదు. దస్త్రాల రూపంలో ఉన్న సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

ఆదేశాలు అందాయి..

-మల్లేశం, ఏపీడీ, చెన్నూరు



ఉపాధి హామీని మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్రం పలు మార్పులు తీసుకొస్తోంది. దీనిపై ఆదేశాలందాయి. అన్ని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల వివరాల బోర్డులు రాయిస్తున్నాం. త్వరలో పూర్తి చేస్తాం. క్షేత్ర సహాయకులకు ఏడు దస్త్రాల నిర్వహణ చేయాలని ఆదేశాలు ఉన్నాయి. దీనిపై వారికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. త్వరలో పూర్తి వివరాలు తెలుస్తాయి.



చెన్నూరు మండలం చింతలపెల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించుకున్న మరుగుదొడ్డికి సంబంధించిన వివరాలను దాని గోడపై రాస్తున్న దృశ్యమిది. దీని నిర్మాణానికి పథకం ద్వారా ఎన్ని నిధులు కేటాంచారు, ఎంత ఖర్చు చేశారు, లబ్ధిదారుడి పేరు తదితర వివరాలతో సమగ్ర సమాచారం ఉంటుంది. దీంతో అర్హులైన వారికి తగిన న్యాయం జరగడంతో పథకంలో అక్రమాలకు తావులేకుండా ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇలా ఈ వివరాలను రాయించేందుకు రూ.350 కేటాయిస్తున్నట్లు తెలిపారు.



ఉపాధి హామీ పథకంలో భాగంగా చెన్నూరు పంచాయతీలో ఏడాది కాలంగా చేపట్టిన పనులకు సబంధించిన సమగ్ర వివరాలను ఉపాధి అధికారులు ఈవిధంగా గోడపై రాయిస్తున్నారు. పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో పథకం కింద చేపట్టిన, చేపట్టబోయే పనుల పూర్తి వివరాలతో ఉన్న గ్రామసమాచార వివరాల పట్టిక ఇది. ఏడాది కాలంగా పథకం కింద చేపట్టిన పనుల వివరాలు, ప్రాథమిక సమాచారం పూర్తి స్థాయిలో ఇక్కడ ఉంటుంది. దీంతో పథకంలో ఎలాంటి పనులు, ఎంత వ్యయంతో జరుగుతున్నాయనేది ప్రజలకు ఇట్టే తెలిసిపోతోంది.

గైర్హాజరైన కార్మికులకు వేతనాల చెల్లింపు బిల్లుపై ఆగ్రహం?

పారిశుద్ధ్య సిబ్బందిపై మండిపడిన కమీషనర్ చింత శ్రీకాంత్

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాల పురపాలక సంఘం పారిశుద్ధ్య పనులు చేసే ఒప్పంద కార్మికులు గైర్హాజరైనా అక్రమంగా వేతనాలు చెల్లించడానికి తయారు చేసిన బిల్లును గుర్తించి కమిషనర్ చింత శ్రీకాంత్ ఆ దస్త్రాన్ని పక్కన పడేసి పారిశుద్ధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. గైర్హాజరైన కార్మికుల స్థానంలో అదనంగా కూలీలలో పారిశుద్ధ్యం పనులు చేయించినట్టు 348 రోజులకు దాదాపు రూ.1.04 లక్షల వేతనాలు చెల్లించడానికి శనివారం కమిషనర్ సంతకం కోసం బిల్లు పెట్టారు. ముందస్తు అనుమతి లేకుండా ఎలా అదనపు సిబ్బందితో పని చేయించారని వారికి వేతనాలు ఇవ్వమని కమిషనర్ హెచ్చరించినట్టు తెలిసింది. మంచిర్యాల పురపాలక సంఘంలోని 32 వార్డుల్లో 273 మంది ఒప్పంద కార్మికులు పారిశుద్ధ్యం పనులు చేస్తున్నారు. వీరిని 10 జోన్లుగా విభజించి ఏడుగురు గుత్తేదారులతో పారిశుద్ధ్యం పనులు చేయిస్తున్నారు. ఒక్కొక్క కార్మికుడికి నెలకు రూ.8,300 వేతనం చెల్లిస్తున్నారు. ప్రతి నెల ఒక్కొక్క కార్మికుడు దాదాపు ఐదారు రోజుల గైర్హాజరు అవుతారు. ఇలా నెలకు నాలుగైదు వందలు గైర్హాజరు అవుతున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్యం విభాగం అధికారులు, గుత్తేదారులతో కుమ్మక్కై గైర్హాజరు అయినా కార్మికుల స్థానంలో వెరే కూలీలతో పని చేయించినట్టు కాకిలెక్కలు రాసి ప్రతి నెల రూ.లక్ష స్వాహా చేస్తున్నారని తెలిసింది. తాజాగా గత నవంబర్ నెలలో కార్మికులు 348 రోజులు గైర్హాజరు అయితే వారి స్థానంలో వేరే కూలీలతో పని చేయించినట్టు అక్రమంగా బిల్లు పెట్టడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

ప్రభుత్వ భూమిలో వెలిసిన గుడిసెలు

- 25 ఎకరాల్లో 500లకుపైగా గుడారాలు ఏర్పాటు
- నిర్లక్ష్యం చేస్తున్న రెవెన్యూ అధికారులు



మంచిర్యాలలోని రాజీవ్‌నగర్‌లో గల ప్రభుత్వ భూమిలో నిర్మించిన తాత్కాలిక గుడిసెలు

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాలలోని రాజీవ్ నగర్‌లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని తాత్కాలిక గుడిసెలు నిర్మించుకున్నారు. సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం నాయకులు భూపోరాటం పేరుతో ప్రజలతో గుడిసెలు వేయించారు. వాటిపై ఎర్ర జెండాలు కట్టారు. వారం రోజులుగా దాదాపు 25 ఎకరాల ప్రభుత్వ భూమిలో 500పైగా గుడిసెలు వేసి అక్కడే చంటిపాపలతో ఉంటున్నారు. రోజురోజుకు గుడిసెల సంఖ్య పెరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలోనే భూఆక్రమాల పర్వం కొనసాగుతున్నా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇళ్లు లేని నిరుపేద ప్రజలకు ప్రభుత్వ ఇంటి స్థలాలు ఇవ్వడంలేదని ఆరోపిస్తూ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ప్రభుత్వ భూమిలో ప్రజలతో గుడిసెలు వేయించారు. స్థానిక రాజీవ్‌నగర్‌లోని సర్వే నెం.345లో దాదాపు 310 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో గతంలో 120 ఎకరాల భూమి జంగు సిపాయిలకు ఇవ్వగా మిగతా భూమిలో గతంలో అర్హులైన నిరుపేద ప్రజలకు అసైన్డ్ చేశారు. ఈ అసైన్డ్ పొందిన లబ్ధిదారుల నుంచి స్థిరాస్తి వ్యాపారులు అక్రమంగా తక్కువ ధరకు భూములు కొనుగోలు చేశారు. ఈ భూమికి పక్కన ఉన్న ఖాళీ స్థలాలను కూడా కబ్జా చేసి రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చుకున్నారు.

రాత్రింబవళ్లు అక్కడే..

మంచిర్యాల పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములను భూ ఆక్రమార్కులు కబ్జాలు చేస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తూ పేద ప్రజలకు గుంట భూమి ఇవ్వనందుకే ఆక్రమించున్నామని భూపోరాట నాయకులు వాదిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూమిలో 500లకుపైగా గుడిసెలు నిర్మించుకున్నారు. ఈ గుడిసెల్లోనే రాత్రింబవళ్లు తేడా లేకుండా అక్కడ చంటిపిల్లలతో ఉంటూ, అక్కడే వంట చేసుకుంటున్నారు. కొంతమంది కూలీ పనికి వెళ్తే జాగ రాదనే ఉద్దేశంతో వేసుకున్న గుడిసెలో కుటుంబ సభ్యులతో కాపలా ఉంటున్నారు. అధికారులు భూపంపిణీ చేస్తారో లేదో తెలియదుకాని గూడు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోని ఇళ్లులేని నిరుపేద ప్రజలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వ స్థలంలో గుడిసె వేసుకొని ఉన్న మహిళలు



ఇళ్ల స్థలాల కోసం రాజీవ్‌నగర్‌కు వచ్చిన ప్రజలు

అధికారులు స్పందించనందుకే గుడిసెలు వేయించాం

- దేవరాజ్, న్యూడెమాక్రసీ నాయకులు



నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్, సంయుక్త పాలనాధికారి సురేందర్‌రావులను కోరాం. వారు స్పందించలేదు. విలువైన ప్రభుత్వ భూములను స్థిరాస్థి వ్యాపారులు కబ్జా చేస్తుంటే పట్టించుకోని అధికారులు, నిరుపేద ప్రజలకు కనీసం గుంట భూమి ఇవ్వాలని కోరితే ఇవ్వడంలేదు. అందుకే భూపోరాటం చేపట్టి ప్రజలతో గుడిసెలు వేయించాం. గతంలో అధికారులు లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చినా ఇంతవరకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదు.

మంచిర్యాల

భాజపా ఓబీసీ మోర్చా మండల కమిటీ నియామకం

నస్పూర్(శ్రీరాంపూర్ గ్రామీణం): భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నస్పూర్ మండల కమిటీని శనివారం నియమించారు. ఓబీసీ జిల్లా, మండలాధ్యక్షులు విజయ్‌కుమార్, పిట్టల రాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నస్పూర్ మండల భాజపా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఆనందం ప్రశాంత్, మహేష్, ఎ.సతీష్, రాజుకుమార్, మధు, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా రణధీర్, నిజాంపేట శివ, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

రక్తనిధి కేంద్రంలో నిల్వలు

ఏసీసీ(మంచిర్యాల): మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రంలో నిల్వలు శనివారం వరకు ఎ పాజిటివ్ 17 ఎ నెగటివ్ 1, బి పాజిటివ్ 27, బి నెగటివ్ 1, ఏబీ పాజిటివ్ 5, ఏబీ నెగటివ్ 2, ఒ పాజిటివ్ 24, ఒ నెగటివ్ 8 అన్ని పరీక్షలు చేసి సిద్ధంగా ఉన్నాయి. అవసరం ఉన్నవారు కేంద్రం స్థిరవాణి సంఖ్య(08736-259259, 252259)లను, లేదా రక్తనిధి కేంద్రం నిర్వాహకుడు డా.డి.విష్ణుమూర్తి చరవాణి(9492557337)ని సంప్రదించగలరు.

సరస్వతి నిలయం.. ప్రతిభలో ఘనం

ఆదర్శంగా వెల్గనూర్ ఉన్నత పాఠశాల ★ ఏడు సార్లు మండల స్థాయిలో ప్రథమ స్థానం


వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులలో చదువుకుంటున్న విద్యార్థులు

దండేపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే:

నేటి సమాజంలో ప్రభుత్వ పాఠశాల అంటే పెదవి విరుపు. రూ.వేలకు వేలు ఫీజులు కట్టి మరీ పిల్లలను ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల పట్టుదల ఉంటే ఎక్కడైనా మంచి మార్కులు సాధించవచ్చు. ప్రైవేట్‌కు దీటుగా మార్కులు సాధించవచ్చు. ఆ దిశగా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ లక్ష్యం దిశగా నడిపించే విధంగా కార్యచరణ రూపొందించి ప్రైవేటు కంటే మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు దండేపల్లి మండలం వెల్గనూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. ఈ పాఠశాల గురించి స్ఫూర్తిదాయక కథనం.

ప్రైవేట్ పాఠశాలలో చదివితేనే మంచి మార్కులు సాధించవచ్చునే అపోహ ఇప్పటికీ చాలా మంది తల్లిదండ్రుల్లో ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదివితే పిల్లలకు ర్యాంకులు రావని కష్టమైన బోలెడు ఫీజులు పోసి తాహతుకు మించి మరీ పిల్లలను పంపిస్తున్నారు. వీటిల్లోనూ మెరుగైన ఫలితాలను సాధించవచ్చు. వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఆ దిశగా సంసిద్ధులను చేసేందుకు ఉపాధ్యాయులు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. విద్యార్థుల్లో ఎప్పటికప్పుడు ఆత్మవిశ్వాసం నింపుతూ వారిలో ఆత్మస్థైర్యం తెస్తున్నారు. గత ఏడేళ్లుగా పది ఫలితాలలో మండలంలో ప్రథమ స్థానంలో నిలిపారు. ఈ ఏడాది సైతం మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యచరణ, ప్రణాళికతో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. రోజూవారీ పరీక్షలు నిర్వహిస్తూ సందేహాలను నివృత్తి చేస్తూ ఈసారి జిల్లా ప్రథమ స్థానంలో నిలవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల తోడ్పాటు

విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల కృషి తోడవడంతో మెరుగైన ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. క్రమశిక్షణ, పట్టుదలతో కఠోర సాధన చేస్తే లక్ష్యం సాధించవచ్చు. ఇప్పటికే పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. పోటీ ప్రపంచంలో నెగ్గుకొచ్చేందుకు విద్యార్థులు కసరత్తు ప్రారంభించారు. ప్రైవేట్‌లో చదివితేనే ఎక్కువ మార్కులు సాధించవచ్చునే అపోహను తుడిచిపెడుతున్నారు.

★ గతేడాది పాఠశాల నుంచి జాతీయ స్థాయి ఉపకార వేతనం(ఎన్ఎమ్ఎమ్ఎస్)కు 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇప్పటి వరకు మొత్తం 87 మంది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. మేధా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన పోటీ పరీక్షలో చుంచు విష్ణు, శ్రీహర్షిణి, మహేందర్, అహల్య విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి రెండేళ్ల పాటు కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత విద్య, భోజన వసతి సంస్థ తరఫున ఉచితంగా అందిస్తున్నారు. బాసర ఐఐఐటీకి కొంతం శరత్, తీగల హరీష్, కాంద్రపు సోనియా, పెట్టెం రజిత, కాంద్రపు నవ్య, అల్లంల హరీష్ పెట్టెం సౌమ్య అనే విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ పాఠశాలలో చేపడుతున్న పలు విద్యా విషయ సంస్కరణలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఆది నుంచి పాఠశాలలో ఉత్తీర్ణత శాతం అధికంగానే ఉంది

☛ వీరంతా దండేపల్లి మండలం వెల్గనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉపకార వేతనాలు పొందుతున్నారు. తమ చదువులో ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని విద్యార్థులు చెబుతున్నారు.



☛ ఈ విద్యార్థిని పేరు పెట్టెం సౌమ్య. గతేడాది పదో తరగతి వార్షిక ఫలితాలలో 9.7 జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. బాసర ఐఐఐటీకి ఎంపికైంది. పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కగా బోధించే వారని, సందేహాలను పూర్తిగా నివృత్తి చేస్తూ తమను ఎంతో ప్రోత్సహించారని సౌమ్య చెబుతోంది.



ఏడేళ్లుగా ఉత్తీర్ణత శాతం

విద్యాసం..	విద్యార్థులు	ఉత్తీర్ణులైనవారు.	శాతం
2009.10	35	31	89
2010.11	26	26	100
2011.12	61	58	95
2012.13	49	47	96
2013.14	70	69	98
2014.15	62	53	86
2015.16	87	82	94
2016.17	76	72	96

విజయానికి అనుసరిస్తున్న మార్గాలు

☛ డిసెంబర్ ప్రారంభం నుంచి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.

☛ ప్రతి రోజు చదువుకున్న అంశాలపై పరీక్షలు నిర్వహించడం. కాల నిర్ణయ పట్టిక తయారు చేసి ఇంటి వద్ద చేయాల్సిన పనిని అప్పగించడం. అర్థం కాని విషయాలపై పునఃశ్చరణ

☛ తల్లిదండ్రుల చరవాణి నెంబర్లు సేకరించి విద్యార్థుల నడవడిక తెలుసుకోవడం. వ్యక్తిగత శుభ్రత ఆహార నియమాలు తెలిపి వారిని పాటించేలా చేయడం..

☛ వ్యక్తిగత కుటుంబ విషయాలు విద్యార్థులపై పడకుండా ధ్యానం చేయించడం. విద్యార్థులను గ్రూపులుగా విడదీసి క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయడం

సమష్టిగా కృషి చేస్తున్నాం

సఫ్దర్ ఆలీఖాన్, వెల్గనూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



పాఠశాలలో మంచి ఫలితాల సాధనకు ఉపాధ్యాయులందరం కలిసి సమష్టిగా కృషి చేస్తున్నాం. విద్యార్థుల లోపాలను పసిగట్టి వారికి ప్రత్యేక తరహాలో బోధిస్తున్నాం. వారికి పరీక్షలంటే భయం లేకుండా సంసిద్ధులను చేస్తున్నాం. ఆరోగ్య, ఆహార అలవాట్లలోనూ వారికి కాలనిర్ణయ పట్టిక తయారు చేసి ఇచ్చాం. ఒత్తిడి తగ్గేలా చర్యలు తీసుకుంటున్నాం. అందరి కృషితో ఈ ఏడాది మంచి ఫలితాలను రాబట్టేందుకు ప్రయత్నిస్తాం.



ఉత్తమ డ్రైవర్‌కు బహుమతి అందజేస్తున్న అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర తదితరులు

కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం కార్మికులు మంచిర్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపిక అయ్యేలా కృషి చేయాలని అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర అన్నారు. మంచిర్యాలలోని ఐకేపీ భవనంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పట్టణంలో ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించడంలో విజయం సాధించామన్నారు. చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి కార్మికులు కృషి చేయాలన్నారు. మంచిర్యాలను పరిశుభ్రంగా ఉంచడానికి బాగా పని చేసిన కార్మికులను గుర్తించి వారి ప్రత్యేక బహుమతులు అందజేస్తామని తెలిపారు. పారిశుద్ధ్యం వాహనాలు సరిగా నడిపిన ఉత్తమ డ్రైవర్లు దర్శనాల నర్సయ్య, మెరుగు శంకర్, రుద్రారాపు అంజయ్య, కొప్పుల శ్రీనివాస్, గజ్జెల్లి సత్యనారాయణలకు బహుమతులు అందజేశారు. అనంతరం మంచిర్యాల పురపాలక సంఘం స్వచ్ఛసర్వేక్షణ్ ప్రచారకర్తగా జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గుండేటి యోగేశ్వర్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ చింత శ్రీకాంత్, ఎం.ఇ. సాంబయ్య, ఏ.ఇ. నర్సింహాస్వామి, ఇన్చార్జి పారిశుద్ధ్య నిర్వహణ అధికారులు అజీం, గడ్డం సత్యం, సలీం తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన మేళా విజేతలకు బహుమతుల ప్రదానం

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్యూర్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన మేళాలో సైన్స్ విజ్ఞాన మేళాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పురపాలిక కమిషనర్ శ్రీకాంత్ విద్యార్థులు విజ్ఞాన రంగంలో రాణించినట్లయితే రాబోవు రోజుల్లో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం మేళాలో ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన మిమ్స్, బాష్యం, కృష్ణవేణి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆయన బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా, స్యూర్ సంస్థ ప్రతినిధులు ఇందిరా ప్రకాష్, గోపాల్‌రెడ్డి, ప్రకాశ్, పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పురపాలిక కమిషనర్ శ్రీకాంత్

అంతర్జాల సేవలు పునరుద్ధరించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దండేపల్లి, న్యూస్‌టుడే: గత పది రోజులుగా అంతర్జాల సేవలను నిలిపివేయడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులతో పాటు సామాన్యులు పలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సేవలు పునరుద్ధరించాలని ఎస్సీఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జిల్లపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోళ్ల రాజమల్లు కోరారు. ఈమేరకు వారు శనివారం తహసీల్దార్ దత్తు ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజులుగా అంతర్జాల సేవలు నిలిచిపోవడం వల్ల ధ్రువీకరణ పత్రాలు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సంబంధించి వివిధ ఉపకార వేతనాల దరఖాస్తులు అందజేయడం ఇబ్బందిగా మారిందని రైతులు పహానీలు పొందాలంటే అవస్థలు పడుతున్నారని, నిరుద్యోగులు ఉద్యోగ సమాచారం, ఇతర సమాచారం తెలుసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సేవలు పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు లింగంపల్లి బాపు, నాయకులు మ్యాడ దయాకర్, బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ప్రైవేటు పాఠశాలలపై నిఘా పెంచాలి

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు పలు శిక్షణల పేరిట విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న అధిక ఫీజులను ఆరికట్టాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ సంఘం నాయకులు శనివారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో బోధన ఉపాధ్యాయులు తగిన అర్హతలు కలిగి ఉండటం లేదని, బస్సులలో డ్రైవర్లతో పాటు క్లీనర్‌లు ఉండాల్సి ఉండగా ఏలాంటి భద్రత చర్యలు లేకుండా రవాణా నిర్వహణ సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్తిక్, సునిల్, నవీన్, అక్షయ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల

చేతిపంపు పనులు ప్రారంభం

చింతపల్లి(దండేపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: దండేపల్లి మండలం చింతపల్లిలో శనివారం 9, 10 వార్డులలో చేతి పంపు పనులను జడ్పీటీసీ సభ్యుడు యశ్వంత్‌రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధుల నుంచి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేతి పంపుల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లింగంపల్లి రాజు, ఎంపీటీసీ సభ్యురాలు మల్యాల జ్యోతి, ఉప సర్పంచి గొర్ల మధు, నాయకులు తిరుపతి, దాసరి జనార్దన్, ఆకుల పోషన్న పాల్గొన్నారు.


కస్తూర్బా విద్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న పర్యవేక్షణ సభ్యుడు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

దండేపల్లి, న్యూస్‌టుడే: వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారు అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర పర్యవేక్షణ (మానిటరింగ్) బృంద సభ్యుడు ధర్మేంద్రసింగ్ సూచించారు. ఆయన శనివారం స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, గణితంలో చతుర్విత ప్రక్రియలు వచ్చేలా చూస్తూ అన్ని సబ్జెక్టుల్లో రాణిస్తారని పేర్కొన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న ప్రాజెక్టు పని, ప్రయోగశాల కృత్యాలు, బోధనాతీరును, విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. ఇటీవలి వరకు నిర్వహించిన త్రీఆర్స్‌పై రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట మండల విద్యాధికారి బొలిశెట్టి రాజయ్య, ఎస్ఓ మంజుల, సీఆర్టీలు ఉన్నారు.


రాంచెరువు పార్కులో స్థానికులతో మాట్లాడుతున్న ఏసీపీ గౌస్‌బాబా

జన్మభూమినగర్‌లో ఏసీపీ పరిశీలన

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని జన్మభూమినగర్‌తో పాటు రాంచెరువు పార్కును శనివారం మంచిర్యాల ఏసీపీ ఎండీ గౌస్‌బాబా పరిశీలించారు. ఈసందర్భంగా కాలనీవాసులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఏసీపీ దృష్టికి తీసుకువచ్చారు. బెల్లంపల్లిచౌరస్తా నుంచి రాంచెరువు పార్కు వరకు గల రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపార సముదాయాలలో ద్విచక్రవాహనాలను రోడ్డుపైనే పెట్టడంతో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రాంచెరువుపార్కులో ప్రేమికులతో పాటు మద్యం బాబులు సంచరిస్తున్నారని దీంతో పార్కుకు వచ్చే ప్రజలకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. దీంతో ఏసీపీ మాట్లాడుతూ కాలనీలో ట్రాఫిక్ సమస్యతో పాటు పార్కులో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏసీపీ గౌస్‌బాబాతో పాటు మహిళ ఎస్సై సుమనను మర్యాదపూర్వకంగా సన్మానించారు.

9న పద్మనాయక సంక్షేమ మండలి ముగ్గుల పోటీలు

మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: మకర సంక్రాంతి పండగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక సంక్షేమ మండలి సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నమనేని హన్మంతరావు, సభ్యులు అంజిత్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పద్మనాయక ఫంక్షన్‌హాలులో మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు వివరించారు. ముగ్గులకు కావాల్సిన రంగులను వెంట తెచ్చుకోవాలని, ఈ పోటీలకు హాజరయ్యే మహిళలు తమ పేరును ఈ చరవాణిల(9949331199, 9440005033)ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

‘వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం’

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: గడప గడపకు పీఎస్ఆర్ అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా శనివారం పాతమంచిర్యాలలోని 27 వార్డులో మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు పర్యటించారు. ముందుగా ఆయనకు స్థానిక మహిళలు, నాయకులు హారతినిచ్చి ఘనస్వాగతం పలికారు. ఇక్కడి ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఏ సమస్య లేకుండా చర్యలు చేపడతామన్నారు. గడప గడపకు పీఎస్ఆర్‌తో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని గుర్తుచేశారు. కార్యక్రమంలో కొక్కిరాల సురేఖ, కొల్లూరి భీమయ్య, గడ్డం అశోక్, పెంట రమేష్,


మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావుకు పాతమంచిర్యాల ద్వారం వద్ద హారతినిచ్చి ఆహ్వానిస్తున్న మహిళలు, నాయకులు

పడాల మాధవి, హేమలత, రజిత, కళావతి, పల్లవి, పెంట రజిత, ఖదీర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి గ్రామీణం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు అన్నారు. దండేపల్లి మండలం గూడెం, మేదరిపేట గ్రామాలలో శనివారం ఆయన పర్యటించారు. నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటానన్నారు. ఇటీవల గూడెం గ్రామానికి చెందిన దమ్మ రాజయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మేదరిపేట గ్రామానికి చెందిన బల్సు బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచి గడ్డం త్రిమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ జాబు కాంతారావు, నాయకులు పర్శ కాంతయ్య, చుంచు శ్రీనివాస్, మంతెన రాజేందర్‌రావు, చొప్పదండి రాజేశ్, గోపతి లచ్చయ్య, కస్తూరి నాగేష్, బిళ్లకూరి శంకరయ్య పాల్గొన్నారు.

హాజీపూర్ (మంచిర్యాలఅర్బన్): విద్యుదాఘాతానికి పాల్పడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న హాజీపూర్ మండలం కర్ణమామిడికి చెందిన ఐత స్వామిని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు పరామర్శించారు. శనివారం కర్ణమామిడి గ్రామంలో పర్యటించిన ప్రేంసాగర్‌రావు స్వామి కుటుంబసభ్యులను కలిసి రూ.5 వేలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు శేఖర్, చుంచు ఆనంద్, తోట రవి, కుటుంబరావు, శ్రీశైలంగౌడ్, పాల్గొన్నారు.

పాఠశాల విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాలలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన 2018 నూతన సంవత్సర కాలసూచీని శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, ఉన్న పాఠశాలను పునర్వ్యవస్థికరించాలన్నారు. ప్రతి పంచాయతీలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు ఒకే పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు, రవాణా సౌకర్యాలు లేని గ్రామాల్లో మాత్రమే నర్సరీ నుంచి 5వ తరగత వరకు పాఠశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ టీయూటీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంటెంకి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భుక్య రాజన్న, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బాదవత్ ప్రకాష్ నాయక్, కోశాధికారి ముంజం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


మంచిర్యాలలో విద్యార్థుల చేతుల మీదుగా నూతన సంవత్సర కాలసూచీని ఆవిష్కరిస్తున్న ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

ప్రజ్ఞాభారతి దైనందిని ఆవిష్కరణ

మంచిర్యాల పట్టణం: ప్రజ్ఞాభారతి సభ్యులు రూపొందించిన నూతన సంవత్సర దైనందినిని శనివారం మంచిర్యాలలో డీసీపీ వేణుగోపాల్‌రావు చేతుల మీదుగా ఆ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి అధ్యక్షుడు డాక్టర్ సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు డేగ రవీందర్, కోశాధికారి కండె కృష్ణ, కార్యనిర్వహక కార్యదర్శి చందా చరణ్‌కుమార్, మీడియా ప్రతినిధి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి శ్రీరాంపూర్ పట్టణాధ్యక్షుడిగా రాంమోహనచారి

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: తెలంగాణ జాగృతి శ్రీరాంపూర్ పట్టణాధ్యక్షుడిగా, ఏరియా కన్వీనర్‌గా కొండపర్తి రాంమోహన్‌చారి నియామకమయ్యారు. శనివారం శ్రీరాంపూర్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో రాంమోహన్‌చారికి నియామక పత్రాన్ని జాగృతి జిల్లా కోశాధికారి పడాల వెంకటేశ్వర్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి ప్రాంతంలో జాగృతి పటిష్టం చేసి కార్యక్రమాలను విస్తృతం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ పండగ శివ, చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ మేడి రాజశేఖర్, జైపూర్ మండల కన్వీనర్ తాళ్లపల్లి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



లక్సెట్టిపేట: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లక్సెట్టిపేట మండలం మోదెల గ్రామానికి చెందిన పాదం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ నెల 5న మంచిర్యాలలోని లారీ ట్రాన్స్‌ఫోర్ట్ అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన జిల్లా మున్నూరు కాపు సంఘం సమావేశం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ

ఏసీసీ(మంచిర్యాల): మంచిర్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బొలిశెట్టి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. కాపు కులస్థులను ఐక్యం చేసి సంఘాన్ని బలోపేతం చేస్తానని సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీపతి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దాసరి లచ్చన్న, బుద్దార్థి రాంచందర్, బొలిశెట్టి కిషన్, సభ్యులు బోయిని శ్రీనివాస్, నరేడ్ల శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


బొలిశెట్టి సత్యనారాయణకు నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ తదితరులు


ఎంఈఓకు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనుమతి లేని ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి

దండేపల్లి, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకున్నా యాజమాన్యం తమ ఇష్టానుసారం నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు దుంపల రంజిత్ కుమార్ ఆరోపించారు. ఇటువంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఎమ్మార్సీలో మండల విద్యాధికారి బొలిశెట్టి రాజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస వసతులు లేకున్నా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని ఆన్నారు. మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల వివరాలపై సర్వే చేసి అనుమతులు లేని పాఠశాలలను మూసివేయించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాజు, చిన్న, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళల డిగ్రీ గురుకుల కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, స్థానిక వికాస తరంగిణి, రాందేవ్ బాబా ట్రస్ట్ సహకారంతో శనివారం స్థానిక ఎన్టీఆర్‌కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఈనెల 9న వైద్య పరికరాలు అందచేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు హన్మంతరావు, రాజేశ్వరరావు, ఉమ, విష్ణుప్రియ, అధ్యాపకులు జ్యోత్స్న, చంద్రదత్, దివ్యశ్రీ, నర్మద, సరిత, పాల్గొన్నారు.

బహిరంగ ఖండన ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా 05-01-2018 రోజున ఈనాడు దినపత్రికలో సీనియర్ న్యాయవాది గాజుల కోట మల్లయ్య గారు ఇచ్చిన ప్రకటనకు ఖండిస్తూ సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా... నా క్లయింట్ అయిన శ్రీమతి మాధవరం సంధ్య, భర్త: నర్సింగరావు, నివాసం: గౌతమినగర్, మంచిర్యాల మరియు శ్రీమతి కొత్త విజయలక్ష్మీ, భర్త: సత్తయ్య, నివాసం: ఏషియన్ టవర్స్, హైటెక్ కాలనీ, మంచిర్యాల గార్లు ఉమ్మడిగా డాక్యుమెంట్ నం. 6157/2011 ద్వారా ఖరీదు చేసిన హైటెక్ కాలనీ ప్లాట్ సర్వే నం. 366, 367, 368, 371, 372, 373, 374, 375 & 396 సమీప ఇం.నం. 3-367, మంచిర్యాల హైటెక్ సిటీ కోడ్ నం. 98, మంచిర్యాల మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్ మంచిర్యాల, జిల్లా: ఆదిలాబాద్, సబ్-రిజిస్ట్రార్ మంచిర్యాల, ప్రస్తుత జిల్లా: మంచిర్యాల గల ప్లాట్ నం. 165, హద్దులు: తూర్పు: 40 ఫీట్ల రోడ్డు, పడమర: ప్లాట్ నం. 160, ఉత్తరం: ప్లాట్ నం. 166, దక్షిణం: ప్లాట్ నం. 164.60 ఫీట్ల పొడవు 40 ఫీట్ల వెడల్పుతో దీని యొక్క విస్తీర్ణం: 266.66 చ॥గ॥లు సరియగు 222.95 చ॥మీ॥ గల భూమిని ఉమ్మడిగా పైవారు ఖరీదు చేసియుండిరి. ఇట్టి భూమిపై నా క్లయింట్ అయిన మాధవరం సంధ్య మరియు కొత్త విజయలక్ష్మీకు సమంగా హక్కు ఉన్నది కనుక నా క్లయింట్ అనుమతి లేకుండా ఎలాంటి క్రయవిక్రయాదులు మరియు తనఖా వగైరా చేసినా చెల్లనేరవు అని తెలియజేయనైనది. అదేవిధంగా 05-01-2018 రోజున ఈనాడు దినపత్రికలో ప్రకటన చేసిన తాకట్టు (మార్టిగేజ్)కు నా క్లయింట్ అనుమతి లేదు, కావున ఆ లావాదేవీలో ముందుకు పోవద్దని తెలియజేయనైనది. మరిన్ని వివరాలకు ఈ క్రింద తెలిపిన న్యాయవాదిని సంప్రదించగలరు.

ఇట్లు, సం/-, **నిశాంత్ గాంధీ,** ఎం.కాం., ఎల్ఎల్.బి.
న్యాయవాది, ఎస్.హెచ్.రోడ్, మంచిర్యాల
సెల్: 93903 21322

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING ... CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

EENADU THE WAY CLASSIFIEDS

AUTOMOTIVE

ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ఫ్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

BUSINESS SERVICES

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క నూతన బ్రాంచ్ కొరకు Working Partners కావలెను. Q: 10+2, Investment అవసరం లేదు. ✆ 8297851663.

WANTED DEALERS/AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www. hindustansoya.org

FOR SALE

Medical Equipment for sale 1) IVF Equipment Complete, 2) 6.5 A.C. Unit, 3) 50 MA X-Ray Plant with table & all Accessories for sale. As an Where in Karimnagar. Cell: 94400 62272, 94400 77955.

సోయాపాల తయారీ యంత్రం అమ్మబడును. పూర్తి వివరాలకు సంప్రదించండి. ఈశ్వర్ హెల్త్ ఫుడ్స్, నస్పూర్, మంచిర్యాల్. Cell: 94920 02630.

న్యూ లాంచింగ్ ఆఫర్: R.Blue Groups హైద్రాబాద్, మంచిర్యాల. తక్కువ పెట్టుబడి, తక్కువ టైంలో ఎక్కువ సంపాదన. 100% Land సెక్యూరిటీ, రిఫరల్ ఇన్‌కం, డైలీ ఇన్‌కం. సంప్రదించండి. సెల్: 83742 57080.

COMPUTER EDUCATION

Limra Inforsys Computer Education 50% off Tally GST, PGDCA, DTP, Multimedia, C, C++ Etc... Netaji Chowk, ADB. ✆: 9533850123.

MULTIMEDIA

1+1 న్యూ ఇయర్ ఆఫర్: ఏదైనా ఒక కోర్సులో (2D/3D ఆనిమేషన్/VFX/వెబ్ డిజైన్) ఫీజు చెల్లించి చేరండి& కోర్సుకు సంబంధించిన మిగితా టాపిక్స్/సాఫ్ట్ వేర్లు ఉచితంగా నేర్చుకోండి. # శిక్షణ తర్వాత ఉద్యోగం కల్పించబడును. ARENA ఆనిమేషన్, KNR. ✆ 99513 77744.

EDUCATION

RMP Doctors Training+ Certificate (Para Medical Course, Delhi) Qul: 10th Pass, Age: 18 to 55Years. ✆ 9603878980/ 8639475709

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ (PPTTC) ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ ఇవ్వబడును. 10th, ఇంటర్, డిగ్రి చదివినవారు అర్హులు. శ్రీ మిత్ర అకాడమి, మంచిర్యాల. Cell No: 87905 60307.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 99590 68816, 94946 22053, WGL.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 175/- Only
Colour Rs. 205/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
99590 97631
99590 97634
99496 14363
80084 99968

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 89778 00014, 040-40020011. www.fortunecreditservices.com

HEALTH CARE

NUERO

మేడ న్యూరో కేర్ మంచిర్యాల నందు ప్రతి ఆదివారం న్యూరో ఫిజీషియన్ డా॥ శరవణ్ కుమార్ దేవులపల్లి MD, DM (న్యూరో USA) గారు అందుబాటులో కలరు. తీవ్రమైన తలనొప్పి, వెన్నునొప్పి, మెడనొప్పి, శరీరంలో ఒక ప్రక్కకు లాగడం నరములకు సంబంధించిన అన్ని వ్యాధుల చికిత్స కొరకై సంప్ర: 73309 93507, 94946 16108.

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

REAL ESTATE

FLAT FOR SALE

రూ. 50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ. 15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

HOUSE FOR SALE

24 లక్షలకే B.B.నగర్ దగ్గరలో వరంగల్ హైవేను ఆనుకొని HMDA డీలక్స్ Indp., 2BHK ఇంట్లో A/c, T.V., ఫుల్ ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ కలవు. విత్ బ్యాంక్ లోన్. Ph: 8019959696.

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

PLOT FOR SALE

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

మంచిర్యాల్ పద్మశాలినగర్ Opp: SR Digital School దగ్గర 2 గుంటలు (47x47) గల open plot అమ్మబడును. నో బ్రోకర్స్. Cont: 99599 74125.

మంచిర్యాల లక్ష్మి టాకీస్ బైపాస్ రోడ్, లక్ష్మినగర్ Road No. 4 ఓపెన్ ప్లాట్ 1016 చ॥ గజాల ప్లాట్ అమ్మబడును. Contact: 98494 82700, 94415 20543.

మంచిర్యాల జిల్లాలో 100 ఫీట్స్ రోడ్డుకు అతి సమీపంలో గీతామందిర్ ఎదురుగా దొరగారిపల్లి రోడ్డుకు East-North, East-West, West-North ప్లాట్లు అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్. సెల్: 79896 66492.

మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు 2 1/2 km దూరంలో తక్కువ ధరకు Open Plots అమ్మబడును. Near Govt Model School & College, KGBV School, సర్వేచేయబడిన ప్రపోస్డ్ రాజీవ్ రహదారి (బైపాస్ రోడ్) సం॥ 80082 56555.

మంచిర్యాల మున్సిపాలిటీ రంగంపేట వందఫీట్టరోడ్‌కు ప్రక్కన ప్లాట్స్ కలవు గజం రూ॥ 7500 ఇండిపెండెంట్ ఇళ్ళకు అనుకూలం లక్ష్మిటాకిస్ నుండి 1.5 km దూరం కలదు. సెల్: 9440141215.

మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు అతి దగ్గరలో 200 చ॥ గజాల ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. సెల్: 93936 55316, 73866 70872.

GRAND OPENING On 7-1-2018
DTCP APPROVED LAYOUT @ YADADRI
Per Sqyd 3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

SHOP FOR SALE

Fashion jewellers Stock with fully decorative furniture for sale in Mancherial. Cell No. 98855 84196.

LEASE/RENT

మంచిర్యాల బస్టాండ్ దగ్గర గీతాభవన్‌కు ఎదురుగా ఉన్న రోడ్డులో గల 1st & 2nd Floor గల బిల్డింగ్ లీజ్‌కి/ కిరాయికి ఇవ్వబడును. సంప్ర: Cell: 98663 60299, 96182 09936.

WANTED

ప్లాట్లు కొనబడును. హైదరాబాద్ నుండి విజయవాడ హైవేలో హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం లలో కొనబడును. నో బ్రోకర్స్. ఓన్లీ ఓనర్స్. Cell: 92471 40333.

TOLET

మంచిర్యాల గద్దెరాగడిలో శ్రీనివాస గార్డెన్స్ వెనుక గల శ్రీనివాసనగర్‌లో 12 గుంటల స్థలంలో 2 రూమ్స్ (12x15) బోర్ 2 వీలర్స్, 4 వీలర్స్ వెహికిల్ ఫైనాన్స్ గోదాముకు అద్దెకు ఇవ్వబడును. 98666 83654, 90304 15175.

మంచిర్యాల పట్టణంలో సాయిబాబా గుడి దగ్గర రోడ్డు ప్రక్కన బస్‌డిపో దగ్గర గల విశాలవమైన (1760 చ॥గజముల) 1, 2, 3 ఫ్లోర్లు భవంతి బ్యాంక్/ కళాశాల/ పాఠశాల/ ఆఫీస్‌లకు అద్దెకు లేదా లీజుకు ఇవ్వబడును. సెల్: 91543 93986, 94920 71143.

JOBS

Pallavi Model School, Mancherial. Require Degree Qualified E/M Lady Teachers with Good Communication Skills, Last Date for Receiving CV is 11/01/18. Cell: 87905 60307.

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/-PM. ✆ 8919641609

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

మంచిర్యాల, కాగజ్‌నగర్ SONALIKA TRACTORS Showroomsలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Salary+ Incentive+ TA (15,000-20,000) వరకు వస్తుంది. సంప్ర॥ 79979 91406, 79979 91407.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్- 09. ✆ 9505512220/ 9247593725

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

Hyd 5 స్టార్ హోటల్స్, ఫిలింఫంక్షన్ హాల్స్‌కి, పబ్స్‌కి, క్యాటరింగ్ బాయ్స్, సెక్యూరిటీగార్డ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 10,500 - 13,500/- రూం+ భోజనం ఫ్రీ. ✆ 7799275977

S.R.R. Motors T.V.S. షోరూం, ఆసిఫాబాద్ నందు పనిచేయుటకు Managers, Sales Executives మరియు Lady Receptionists కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Cell: 99897 91060.

State Bank of India Life Insurance మంచిర్యాలలో పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. అర్హత: 10th, Housewifes, Retired Employees, నిరుద్యోగులు. Cell: 91777 97713.

మంచిర్యాలలో TVS ఆటో షోరూం నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు మెకానిక్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + TA + Incentive. Cont: 96663 72000, 91771 84885.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూసోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంఛార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

భైంసా ఏరియాలో ప్రముఖ సోలార్ పవర్ ప్లాంట్‌లో పనిచేయుటకు సె॥గార్డ్స్, సె॥సూపర్‌వైజర్స్ కావలెను. మంచి జీతం 040-27793360 / 9347556212

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

టేకు కర్ర అమ్మబడును. వైట్ టేకు కర్ర ఫీట్‌కు 1475/- మాత్రమే. ఫుల్ కలర్ టేకు కర్ర ఫీట్‌కు 2675/- మాత్రమే. సంప్ర: మంచిర్యాల్ మార్కెటింగ్ టింబర్ మర్చంట్. సెల్: 99894 90848.

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

TOURS & TRAVELS

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్యనాధ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారాముల అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రై+ A/C బ+టీ+ టీ+భో+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 96663 88301 / 79811 34650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



మందమర్రి ఆదర్శ పాఠశాలలో వెజ్‌బిర్యాని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ గణేష్

ప్రభుత్వ బడుల్లో వెజ్ బిర్యాని పంపిణీ

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వెజ్ బిర్యాని వడ్డించే కార్యక్రమాన్ని మందమర్రి మండలంలో శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు ఆరంభించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ గణేష్ ప్రారంభించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి శనివారం వెజ్ బిర్యాని వడ్డించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మొదటిరోజు పాటించిన నాణ్యతనే ప్రతి శనివారం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు.



వెజ్‌బిర్యాని తింటున్న విద్యార్థినులు

కేంద్రీయ విద్యాలయాల క్లస్టర్ క్విజ్ పోటీల్లో మంచిర్యాల విద్యార్థుల ప్రతిభ

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: రామగుండంలోని ఎన్టీపీసీ కేంద్రీయ విద్యాలయంలో శనివారం జరిగిన క్లస్టర్ స్థాయి క్విజ్ పోటీల్లో మంచిర్యాల కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, గణితం, హిందీ తదితర అంశాలపై జరిగిన క్విజ్‌లో వేదసంహితరెడ్డి, ప్రకృతివర్మ, హాసిని, రణవీర్ బృందం ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

8న జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే: మంచిర్యాల దేశభక్తుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 8న జిల్లాలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జాతీయ సమైక్యతపై ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తెలిపారు. రిపబ్లిక్ డే పురస్కరించుకొని నిర్వహించు ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని, వివరాలకు 9440383277 సంప్రదించాలని ఆయన కోరారు.

డయల్ 100కు 1862 ఫిర్యాదులు

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: రామగుండం కమిషనరేట్ పరిధిలో గత నెల డిసెంబర్‌లో డయల్ 100కు 1862 ఫిర్యాదులు వచ్చినట్లు కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ శనివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. వచ్చిన ఫిర్యాదులలో 78 కేసులు నమోదు చేస్తామని.. మిగతా వాటిపై విచారణ జరిపి తగు విధమైన చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. శారీరకమైన నేరాలకు సంబంధించి 182 ఫిర్యాదులు అందగా వాటిలో 13 కేసులు, మహిళల నేరాలపై 151 ఫిర్యాదులు రాగా వాటిలో 2 కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. రోడ్డుప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు సంబంధించి 571 ఫిర్యాదులలో 52 కేసులు, ఆస్తి నేరాలకు 25 ఫిర్యాదులలో ఒక కేసు, ఆత్మహత్య, ఆత్మహత్యాయత్నానికి సంబంధించి 159 ఫిర్యాదులపై 10 కేసులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇతర నేరాలకు సంబంధించి 768 ఫిర్యాదులను స్వీకరించామని, ప్రజలు డయల్ 100కు మంచి స్పందన కలిగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డయల్ 100ను నిర్విరామంగా విజయవంతంగా కొనసాగిస్తున్న కంట్రోల్ గది బాధ్యుడు శ్రీనివాస్, ఎస్సై శ్యాంసుందర్, సిబ్బంది రాము, సత్యనారాయణ, సుమన్, సంపత్, అనిల్, సతీష్, సత్తయ్య, బాలకృష్ణలను ఆయన అభినందించారు.

నేతల ట్రాక్టర్ వస్తోంది.. పక్కకు పక్కకు జరగండి..



★ చెన్నూరు గోదావరి నుంచి ఇసుక తరలింపునకు సింగరేణికి అనుమతులున్నాయి. ఈ సంస్థ కోసం అధికారులు తీరంలో హద్దులు ఏర్పాటు చేశారు. అయితే అక్రమార్కులు హద్దు రాళ్లను తొలగించి మరీ తవ్వకాలు జరుపుతున్నారు. గతనెలలో వాటిని తొలగించి ఇసుకను తోడేశారు.

★ గోదావరినదిలో ఇసుక తవ్వకాలతో ఏర్పడ్డ గుంతలివి. నిలువెత్తు గుంతలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నా.. పట్టించున్న వారే కరవైయ్యారు. అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు భూగర్భగనులు, రెవెన్యూ, పోలీసుశాఖల అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నా.. వారు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.



(మొదటిపేజీ తరువాయి)

సరఫరా చేస్తున్నాయి. పనులు ప్రారంభం కాగానే వారిని సంప్రదించి గోదావరి నుంచి చేరవేస్తున్నారు. వారు చెప్పిన ధరను గుత్తేదారులు అంగీకరించకుంటే బెదిరింపులకు గురిచేసి మరీ సరఫరా చేస్తుండటం గమనార్హం. ఇలా కొనసాగుతున్న అక్రమ వ్యాపారంపై అధికారులు నోరు మెదపకపోవడం పట్ల అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అనుమతులు లేవు - దిలీప్‌కుమార్, తహసీల్దారు, చెన్నూరు

గోదావరి నదిలో సింగరేణి సంస్థకు మినహా ఇసుక తవ్వకాలకు ఎవరికీ అనుమతులు లేవు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటాం. ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. ఇకపై నిఘా పెంచి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం.



మాట్లాడుతున్న అదనపు డీసీపీ రవికుమార్

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక బృందాలు

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: రామగుండం కమిషనరేట్ పరిధిలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినట్లు రామగుండం అదనపు డీసీపీ(లా అండ్ ఆర్డర్) రవికుమార్ పేర్కొన్నారు. శనివారం రామగుండంలోని తన కార్యాలయంలో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన అధికారులతో ఆయన సమావేశమయ్యారు. జనవరి 6 నుంచి 31 వరకు ఐదు డివిజన్లలో ఎస్సై స్థాయి అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చిరునవ్వులు చిందించాల్సిన చిన్నారులు వివిధ రకాల పనులలో మగ్గిపోతున్నారని, వారికి వెలుగులు నింపే జీవితం అందించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు. తప్పిపోయిన పిల్లలు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు, బాల కార్మికులు కనిపిస్తే మంచిర్యాల జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్ 9618404384కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు దొనబండ విద్యార్థినులు

హాజీపూర్ (మంచిర్యాలఅర్బన్), న్యూస్‌టుడే: హాజీపూర్ మండలంలోని దొనబండ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికై ఈనెల 9 నుంచి నిజామాబాద్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు తెలిపారు. ఈనెల 5న జిల్లాకేంద్రంలో జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో పాఠశాల విద్యార్థినులు జి.శ్రావణి, సోనియా, అనూష, అఖిల ప్రతిభ కనబరిచి జిల్లాజట్టులో చోటు దక్కించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పీఈటీ నందం, ఉపాధ్యాయులు నాగేందర్, సర్పంచి జాడి సత్యం, ఎంపీటీసీ సభ్యుడు బేతు ఉమాదేవి అభినందించినట్లు ఆయన తెలిపారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

నిఘా నిర్వీర్యం..

(మొదటిపేజీ తరువాయి)

కొరత, కనీస సౌకర్యాలు లేక చెక్‌పోస్టుల తీరు అధ్వానంగా మారింది. దీంతో కలప స్మగ్లర్లకు అనుకూలంగా మారి యథేచ్ఛగా జిల్లాను దాటిస్తున్నారు. వందలాది అక్రమ కలప వాహనాలు పట్టుబడుతున్న అటవీ శాఖ తీరులో మార్పు కనిపించడంలేదు. చెక్‌పోస్టుల తీరును బలోపేతం చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టడంలేదు. ఇటీవల ఇచ్చోడ మండలం మాన్కపూర్ చెక్‌పోస్టును స్మగ్లర్లు ధ్వంసం చేసి మరి సామగ్రిని ఎత్తుకెళ్లారంటే.. అటవీ అధికారుల బలహీనత ఏపాటిదో తెలిసిపోతుంది.

అంతా వసూళ్లమయం..

★ ఆదిలాబాద్ జిల్లాలోని బోరజ్, నిర్మల్ జిల్లాలోని భైంసా, కుమురం భీం జిల్లాలోని వాంకిడి ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద అటవీశాఖ అధికారుల తనిఖీ లేకుండాపోయింది. వాహనదారులే వచ్చి వాహనానికి రూ.200 నుంచి రూ.500 వరకు ముట్టజెప్పుతున్నారు. ఆ డబ్బులు తీసుకుని వాహనాలను పంపుతున్నారు. ఇక్కడి అధికారుల బలహీనతలను ఆసరాగా చేసుకుని అక్రమంగా కలపను తరలిస్తున్నారు. ఆదిలాబాద్ సమీపంలోని దేవాపూర్ తనిఖీ కేంద్రం ఉన్నా ప్రయోజనం లేకుండాపోయింది. ఇక్కడ కూడా డబ్బులు తీసుకుని వాహనాలను వదిలిపెడుతున్నారు.

★ కవ్వాల్ అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే ఉట్నూర్ మండలం కొత్తగూడెం, జన్నారం మండలం తపాల్‌పూర్, కడెం మండలం పాండవాపూర్‌ల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వాహనాన్ని బట్టి రూ.200 నుంచి రూ.300 వరకు అనధికారికంగా వసూళ్లు చేసేవాళ్లు. కనీసం వాహనాల్లో సరకును తనిఖీ చేసే పరిస్థితులు లేవు. ఆ డబ్బులు ఇచ్చేసి అక్రమంగా కలప, అడవి జంతువుల మాంసాన్ని రవాణ సాగిస్తున్నారు. ఇటీవల తపాల్‌పూర్ తనిఖీ కేంద్రం వద్ద ఇప్పటి వరకు అనధికారికంగా సాగిన వసూళ్ల దందాను ఇప్పుడు అధికారిక వసూళ్లకు తెరలేపారు.

★ నిర్మల్‌కు ముందు చించోలి, ఆ తర్వాత సోన్ వద్ద గల చెక్‌పోస్టుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిర్మల్ జిల్లా సరిహద్దులో సోన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు దొంగలదోపిడీకి అడ్డాగా మారింది. ఇది అత్యంత కీలకమైన చెక్‌పోస్టు అయినప్పటికీ ప్రతి వాహనానికి రూ.500 వరకు వసూళ్లు చేస్తున్నారు. కనీసం వాహనంలో వెళ్లే సరకులను పరిశీలించే పరిస్థితి లేకుండాపోయింది.



కవ్వాల్ అభయారణ్యంలోకి ప్రవేశించే ముందు ఉన్న కొత్తగూడెం అటవీశాఖ చెక్‌పోస్టు

★ లక్సెట్టిపేట సమీపంలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసినా అక్కడ నిఘా కరవైంది. రాత్రి సమయంలో అటువైపు వచ్చిన వాహనాలు కవ్వాల్ ప్రాంతం మీదుగా వెళ్లకుండా దారిమళ్లించాల్సి ఉంది. కానీ.. రాత్రివేళల్లో భారీ వాహనాలకు సైతం అనుమతి ఇస్తున్నారు. దీంతో పలు మార్లు అడవి జంతువులు వాహనాల ప్రమాదంలో పడి చనిపోతున్నాయి. ఇక్కడి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

★ చెక్‌పోస్టుల వద్ద డొల్లతనాన్ని ఆసరాగా చేసుకుని స్మగ్లర్లు మరింతగా రెచ్చిపోతున్నారు. నేరడిగొండలో జాతీయరహదారిపై గల మొండిగుట్ట, యిస్‌పూర్ చెక్‌పోస్టు వద్ద శాశ్వత రక్షణ గదులు లేవు. విద్యుత్ సమస్యలున్నాయి. నిఘా కోసం సీసీకెమెరాలు లేవు. హెచ్చరిక బోర్డులు లేవు. అక్కడ కేవలం ఇద్దర్ వాచర్‌లు మాత్రమే పనిచేస్తున్నారు. ఇక్కడ కూడా వాహనాన్ని బట్టి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు.

ఇక్కడ ఏవీ చెక్‌పోస్టులు..

★ మహారాష్ట్ర, తలమడుగు, తాంసీ మండలాల నుంచి అక్రమంగా కలప తరలిస్తున్నారు. ఆయా మండలాల్లో కోసాయి, ఉమ్రి, దేగామా, రత్నాపూర్, కుచలాపూర్, గిరిగాంల నుంచి అక్రమంగా కలప తరలిస్తున్నా.. ఏ ఒక్కచోటా చెక్‌పోస్టు ఏర్పాటు చేయలేదు. ఇది స్మగ్లర్లకు మరింతగా కలిసొచ్చింది.

చెక్‌పోస్టులు ధ్వంసం..

సిరికొండ, ఇచ్చోడ, పెంబీ మండలాల మధ్యన అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద అటవీ సిబ్బంది ఎవరు ఉండరు. కేవలం పేరుకే అక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇచ్చోడ మండలం మాన్కపూర్ వద్ద నూతనంగా చెక్‌పోస్టును కవ్వాల్ టైగర్‌జోన్ కింద ఏర్పాటు చేశారు. కలప స్మగ్లర్లు ఇటీవల ఆ చెక్‌పోస్టును ధ్వంసం చేసి గుడారం, మిగితా సామాగ్రిని ఎత్తుకెళ్లారు. అదే ఏరియాలో గస్తీ కాస్తున్న సిబ్బందిపై దాడులు జరిపారు.

చెక్‌పోస్టు ఎత్తివేత..

మహారాష్ట్ర సరిహదులోని బోథ్ మండలం ఘన్‌పూర్ వద్ద దశాబ్దాలుగా ఉన్న అటవీచెక్‌పోస్టును నాలుగేళ్ల క్రితం తొలగించారు. అటువైపు నుంచి దర్జాగా భైంసా మీదుగా నిజామాబాద్‌కు కలపను తరలిస్తున్నారు. చెక్‌పోస్టును ఎందుకు తొలగించడంతో అజ్జర్‌వజ్జర్ ఏరియాలో రూ.కోట్ల విలువైన కలపను స్మగ్లర్లు కొట్టేసి మైదానంలా మార్చేశారు. చెక్‌పోస్టు లేని కారణంగా గన్‌పూర్‌దాటిన తరువాత మహారాష్ట్ర సింగర్‌వాడీ మీదుగా భైంసా ఏరియాలోకి ప్రవేశించి కలప స్మగ్లర్లు నిజామాబాద్‌కు తక్కువ సమయంలో గుట్టు చప్పుడుకాకుండా దాటిస్తున్నారు.

కట్టుదిట్టమైన చర్యలు..

చెక్‌పోస్టుల బలహీనతల కారణంగానే స్మగ్లర్లు అడవుల్లోకి వెళ్లి చెట్లను నరికేసి రవాణ సాగిస్తున్నారు. ఉన్న వాటిల్లో అక్రమాలను అరికట్టి ప్రతిష్ఠం చేయడంతో పాటు.. అవసరమైన చోటా కొత్తగా ఏర్పాటు చేయాల్సిన అసరం ఉంది. పట్టపగలే డబ్బులు తీసుకుని వాహనాలను పంపుతున్న తనిఖీ కేంద్రాలపైన నిఘా పెట్టి వాటిని ప్రక్షాళన చేయాలి.

★ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలపైన గట్టి నిఘాను ఏర్పాటు చేయాలి. చెక్‌పోస్టులను త్వరితగతిన ఆధునీకరించాలి. శాశ్వత రక్షణగదులు, అక్కడ పూర్తిస్థాయి నియామకం, వారికి వసతులు, సోలార్ దీపాలు, సీసీకెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలతో చెక్‌పోస్టులను పటిష్ఠం చేయవచ్చు.



★ దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిస్థితి ఇది. కళాశాలలో గ్రూపుల వారీగా తరగతులు, ప్రయోగాలు నిర్వహించడానికి తగిన సంఖ్యలో గదులు లేక విద్యార్థులు తరగతి గదుల్లోనే ప్రయోగ పాఠాలను నేర్చుకోవాల్సి వస్తోంది. వివాదాల కారణంగా కళాశాల సొంత భవన నిర్మాణం అర్థంతరంగా నిలిచిపోగా ప్రస్తుతం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియేట్ తరగతులు కొనసాగుతున్నాయి. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రయోగాలు నిర్వహించేందుకు వీలుగా భౌతిక, రసాయన, వృక్ష, జంతు శాస్త్రాలకు వేర్వేరుగా ప్రయోగశాలలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా గదుల కొరత కారణంగా ఇలా తరగతి గదుల్లోనే విద్యార్థులు ప్రయోగాలు నిర్వహించాల్సి వస్తోంది.

అసౌకర్యాలే అసలు పరీక్ష

(మొదటిపేజీ తరువాయి)

కళాశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు పరీక్ష పూర్తి కాగానే ఎప్పటికప్పుడు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో మార్కులను నమోదు చేసేలా చర్యలు తీసుకుంది. ఇక ప్రైవేటు కళాశాలల్లో వసతులు ఉంటేనే వార్షిక గుర్తింపు ఇచ్చిన ఇంటర్ బోర్డు ప్రభుత్వ కళాశాలల్లో సైతం ప్రయోగశాలల్లో పరికరాలు ఇతర వసతుల కల్పనకు శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలకు అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలు, రసాయనాలు, చార్టులను అందజేసింది. ప్రయోగాలు నిర్వహించేందుకు వీలుగా కావాల్సిన గదులు లేకపోవడం కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఇబ్బందిగా మారింది. కొత్తగా నిర్మించిన భవనాల్లో మినహా పాతవాటిలో గదుల కొరత కారణంగా విషయాలవారీగా వృక్ష, జంతు శాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రాలకు వేర్వేరుగా ప్రయోగాలు నిర్వహించేందుకు ప్రయోగశాలలు ఏర్పాటు కాలేదు. మరో వైపు కొన్ని కళాశాలల భవనాల్లోనే పాఠశాల, కళాశాలలు నడుస్తున్నందున గదుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో తప్పని పరిస్థితుల్లో తరగతి గదుల్లోనే విద్యార్థులకు ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. ప్రయోగాల నిర్వహణకు తగినంత సామగ్రి లేకపోవడం కూడా ఇబ్బందిగా మారింది.

ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం

- బీనారాణి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి, మంచిర్యాల

ప్రయోగ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి కావొచ్చాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. ప్రైవేటు కళాశాలల్లో మౌలిక వసతులు ఉన్న కళాశాలలకే గుర్తింపు ఇచ్చాం. ప్రభుత్వ కళాశాలలకు గతేడాది మూడు విడతల్లో ప్రయోగ పరికరాలు, ఇతర వస్తువులు అందజేశాం. కొన్ని కళాశాలల్లో సామగ్రి, గదుల కొరత ఉంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.



జన్నారంలో ఫర్నిచర్ కొరత కారణంగా ఇలా ఒకే బల్లపై ప్రయోగాలు చేస్తున్నారు


తల్లిదండ్రులతో కలిసి పత్తి ఏరే పనిలో నానుబాయి

నానుబాయిని ప్రోత్సహిద్దాం.. థాయిలాండ్ పంపిద్దాం..

- అంతర్జాతీయ ఖ్యాతి.. దిక్కుతోచని పరిస్థితి
- ఆర్థిక ఇబ్బందుల్లో యోగా ఆణిముత్యం

తాండూరు, న్యూస్‌టుడే

చదువైనా, ఆటలైనా, మరేదైనా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లారంటే అది ఘనకీర్తే.. ఇలాంటి ఘనతను సాధించింది ఈ మారుమూల గ్రామానికి చెందిన బాలిక.. తనలోని ప్రతిభను, సహజత్వాన్ని గుర్తించిన వ్యాయామ ఉపాధ్యాయుడి శిక్షణలో మెరికలా తయారై పతకాలు సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది ఈ విద్యార్థిని.. అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు ఈ ఆణిముత్యానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డుపడుతున్నాయి. ఈనెల 13 నుంచి థాయిలాండ్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన భీమిని మండలం మామిడిగూడ బాలిక దాకిరే నానుబాయి పరిస్థితిపై ప్రత్యేక కథనం..

భీమిని సర్కారు బడిలో తొమ్మిదో తరగతి చదువుతున్న నానుబాయి స్వగ్రామం మామిడిగూడెం.. భీమిని మండల కేంద్రం నుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈగ్రామం నుంచి రోజూ నడిచి వస్తూ చదువుకుంటోంది. లచ్చుమేర, చంద్రుబాయి దంపతుల ఐదుగురు సంతానంలో నానుబాయి చివరి అమ్మాయి. తల్లిదండ్రులతో పాటు నానుబాయి కూడా బడి లేని రోజుల్లో కూలీ పనులకు వెళ్తుంది. అటు చదువులోనూ రాణిస్తూ, మరోవైపు యోగా విద్యపై తన మక్కువను ప్రదర్శించింది. నానుబాయిలో ఉన్న సహజమైన ప్రతిభ యోగా విద్యకు తగ్గట్టుగా ఉందని గుర్తించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాంబమూర్తి గత రెండేళ్లుగా నానుబాయికి యోగాలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జిల్లా, జోనల్ స్థాయిల్లో ప్రదర్శనలు చేసిన నానుబాయి.. తన ఆసక్తితో యోగాలో అద్భుతాలు చేసే విధంగా కృషి చేసింది. 2017లో యోగా అథారిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మంచి సత్తా చాటి ఏకంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. గతేడాది సెప్టెంబరులో నాసిక్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో 10 - 15 ఏళ్ల వయసు విభాగంలో అసాధారణ ప్రదర్శనతో బంగారు పతకం సాధించడమే కాకుండా అంతర్జాతీయ పోటీలకు



యోగా పోటీల్లో నానుబాయి ప్రదర్శన

కూడా ఎంపికైంది. ఈనెల 13 నుంచి థాయిలాండ్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ పోటీల్లో నానుబాయి పాల్గొనాల్సి ఉంది..

ప్రోత్సహిస్తే అంతర్జాతీయ వేదికపై..

నానుబాయికి విమానం ఎక్కాలంటే ఆర్థిక పరిస్థితులు అడ్డు వస్తున్నాయి. థాయిలాండ్ వెళ్లాలంటే విమానం ఖర్చే రూ.30 వేల వరకు ఉంటుంది. అక్కడ, ఇక్కడ ఇతర రవాణా ఖర్చులు మరో రూ.10వేల వరకు ఉంటాయి. యోగా దుస్తులు, ఇతరత్రా వీటన్నింటితో కలిపి మొత్తం రూ.70వేల వరకు నానుబాయికి ఖర్చు అవుతోంది. అంతర్జాతీయ పోటీలు 13 నుంచి ప్రారంభమవుతుండగా ఈనెల 12న నానుబాయి విమానం ఎక్కాలి. ఎక్కాలంటే ఆమెకు అండగా నిలిచే దాతలు, ఔదార్యులు కావాలి. ఇప్పటికే



అడ్డంకిగా కటిక పేదరికం..

పేద కుటుంబానికి చెందిన నానుబాయి పాఠశాలలోనే సాయంత్రం సమయంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సాంబమూర్తి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటోంది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు నానుబాయి వెళ్లడానికి ఎన్నో కష్టాలను అధిగమించాల్సి వచ్చింది. యోగా పోటీల్లో నిర్ణేతలు చూసి మార్కులు ఇచ్చే వాటిలో యోగా దుస్తులు కూడా ఉంటాయి. మానసిక, శారీరక పరిస్థితులతో పాటు ముఖ కవళికలకు కూడా మార్కులు సాధించడం ఎంతో ముఖ్యం.. అయితే నానుబాయికి యోగా దుస్తులు కూడా లేని పరిస్థితిలోనే పతకాలు సాధించి ప్రశంసలందుకుంటోంది. పోటీలు నిర్వహించే ప్రాంతాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు తన సొంత ఖర్చులతో తీసుకెళ్లి, ఇతర యోగా క్రీడాకారులు, సీనియర్ల వద్ద దుస్తులు అడిగి నానుబాయికి ఇచ్చి పోటీల్లో దించేవారు.

మామిడిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇద్దరు కలిసి రూ.ఐదువేలు ఆమెకు అందజేశారు. క్రీడాభిమానులు, సహృదయులు స్పందిస్తే మారుమూల భీమిని మండలానికి చెందిన ఈపేద బాలిక అంతర్జాతీయ వేదికపై సత్తా చాటేందుకు సిద్ధంగా ఉంది. లేదంటే పేదరికం కారణంగా ప్రతిభ ఇక్కడితోనే ఆగనుంది.

ఎలా వెళ్తావమ్మా అని అడిగితే..

థాయిలాండ్‌కు ఎలా వెళ్తావమ్మా అని నానుబాయిని మామిడిగూడెం వెళ్లి 'న్యూస్‌టుడే' పలకరించినప్పుడు ఆమె ముఖంలో చిరునవ్వులే కనిపించాయి. ఆ సమయంలో ఆమె పాఠశాల నుంచి వచ్చి తల్లిదండ్రులతో కలిసి పత్తి ఏరే పనిలో కనిపించింది. "డబ్బులుంటే వెళ్తా సార్.. మా సార్ డబ్బులు ఎలాగైనా ఇప్పిస్తానని చెప్పాడు. విమానం ఎక్కి వెళ్లాలి అని చెప్పారు." అంటూ నవ్వుతూ చెప్పింది. అయితే ఆర్థిక ఇబ్బందులు ఇలా ఉంటాయని ఆ పసి వయసుకు తెలిసినట్టుగా కనిపించలేదు. అంతర్జాతీయ పోటీల ఘనత కూడా ఆమెకు పూర్తిగా తెలియదు. "నానుబాయి వెళ్లాల్సిన తేదీ సమీపిస్తోంది. ఇప్పటి వరకైతే డబ్బులు జమ కాలేదు. అంతర్జాతీయ పోటీలకు వచ్చిన అవకాశం వదులుకుంటే మరోసారి ఇంతటి అవకాశం రాదేమో.. మండలంతో పాటు ఇతరులను కూడా సంప్రదించి పరిస్థితిని చెబుతున్నాను." అంటూ నానుబాయి శిక్షకుడు సాంబమూర్తి తెలిపారు.



యాప్‌ల యుగం... అతివలకు అభయం

- చరవాణుల్లో ప్రత్యేకమైన మహిళల యాప్‌లు
- ఉపయోగకరంగా ఉండటంతో విరివిగా వాడకం

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే

సమాజం ఆధునికత వైపు అడుగులు వేస్తోంది. అందులో సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. వృత్తిరీత్యా, చదువులు, ఉన్నత ఉద్యోగాలు ఇలా అన్ని రంగాల్లో వారి పాత్ర కీలకంగా ఉంటుంది. సమాజంలో సగభాగమైన వారికి భద్రత ప్రస్తుత పరిస్థితుల్లో క్లిష్టంగా మారుతోంది. వారి భద్రతను వారే చూసుకునేలా సరికొత్త ఆలోచనలు కొంగొత్త యాప్‌లు అందుభాటులో ఉంటున్నాయి. దీని కోసం ఏదైనా కొత్తగా చేయాలనే తపనతో ప్రభుత్వాలు, ప్రైవేటు వ్యక్తులు వినూత్నమైన ఆలోచన సరళితో సరికొత్త యాప్‌లను రూపొందించి అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

మహిళల భద్రతతో పాటు వారి ఆరోగ్యం, అందం, వస్త్రధారణ, ఇంటి అలంకరణ తదితరాలు అంతర్జాలంలోని వెబ్‌సైట్లలో అందుబాటులో ఉండగా ప్రస్తుతం చరవాణుల్లోకి యాప్‌ల రూపంలో వచ్చి చేరుతున్నాయి. మహిళల కోసం అందుబాటులో ఉన్న వివిధ యాప్‌లను తెలియజేస్తూ... వాటి ద్వారా ఉపయోగాలను వివరిస్తూ న్యూస్‌టుడే కథనం....

★ ఉమ్మడి జిల్లాలో 27.41 లక్షల జనాభా ఉంది. ఇందులో 1.14లక్షల మంది యువతులు, మహిళలు ఉన్నారు. ఇందులో చరవాణులు ఉపయోగిస్తున్న వారు 54 వేల మంది ఉండగా ఇందులో 14 వేల మంది అండ్రాయిడ్ చరవాణిలను ఉపయోగిస్తున్నారని నెట్ వర్క్ సంస్థల అంచనా....మన జిల్లాలోని యువతులు మహిళలు అండ్రాయిడ్ చరవాణిల ద్వారా వివిధ యాప్‌లను ఉపయోగించుకుంటూ ప్రయోజనం పొందుతున్నారు.

ఆరోగ్య భద్రత కోసం..

ప్రస్తుత బిజీ జీవితంలో ఆరోగ్య సమస్యలు తీవ్రతరమవుతున్నాయి. చేసే పని, అందులో ఉండే ఒత్తిడులను తట్టుకొని విధి నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న అతివలు అధికంగా ఉంటున్నారు. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యత నుంచి బయటపడేందుకు ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకమైన యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్‌లు ఉపయోగించి ఆరోగ్యం కాపాడుకోవడానికి కావాల్సిన సూచనలు, సలహాలు తీసుకొని వాటిని పాటిస్తే ఉపయుక్తంగా ఉంటుంది. ఉమెన్ హెల్త్ డైరీ పేరుతో యాప్ అందుబాటులో ఉంది. మానసిక రుగ్మతలు, ఇతర సమస్యలు, ఇలా అన్నిటికీ ఈ యాప్‌లో పరిష్కారం లభిస్తుంది.

శిరోజాల రక్షణ...

కేశ సంరక్షణ కోసం ప్రత్యేకమైన సమయం కేటాయిస్తుంటారు. మహిళలు దీని కోసం ప్రత్యేకమైన షాంపులు, సబ్బులు ఉపయోగిస్తూ కాపాడుకుంటున్నారు. కేశ సంరక్షణ కోసం న్యూహేయిర్ స్టైల్ యాప్ అందుబాటులో ఉంది. ఇందులో కేశ సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, వివిధ రూపాల్లో శిరోజాలను ఏ విధంగా అమర్చుకునే టిప్స్, విపణిలో వచ్చే మార్పులను గుర్తించి దానికి అనుగుణంగా వాడుకునే అవకాశం ఉంటుంది.

ఇంటి అలంకరణకు...


ఇంటి అలంకరణలో మహిళల పాత్ర ఎంత కీలకమో ఇంటిని అందంగా తీర్చిదిద్దడంలో వారికి వారే సాటి.. సరికొత్త ఆలోచనలతో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులకు అనుగుణంగా సరికొత్తగా ఇంటిని అలంకరణ చేస్తుంటారు. ప్రస్తుత తరుణంలో ఇంటిని అలంకరించడం మరింత సులువయింది. ఇంటి అలంకరణ కోసం వేరుగా ఆలోచన చేయాల్సిన పని లేకుండా పోయింతి. ఇంటి అలంకరణ కోసం ప్రత్యేకమైన ఇంటీరియల్ డిజైల్ యాప్ అందుబాటులో ఉంది, ఏ గదిని ఏవిధంగా అలంకరించాలి. విదేశాలు, రిసాట్స్ వంటి స్థలాల్లో ఉన్న భవంతుల్లో ఏ విధంగా అలంకరణ ఉంది వంటి శైలిని ఈ యాప్ కళ్లకు కట్టినట్లు చూపుతోంది.



రక్షణ కోసం యాప్‌లు...




ఆపద సమయాల్లో, రాత్రుల్లో మహిళలు, యువతులు వెళ్లే పరిస్థితి ఉంటే కచ్చితంగా రక్షణకు సంబంధించిన యాప్‌లు అందుబాటులో ఉంచుకోవాలి. వెళ్లే సమయంలో ఆపదత, విపత్కర పరిస్థితులు ఉంటే ఆ యాప్‌లనుఆన్‌చేసి ఉపయోగిస్తే చాలు వారు ఎక్కడ ఉన్నారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారనే విషయాలను ఇతరులకు(పోలీసులకు) తెలియజేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీంతో వారిని చేరుకోవడానికి పోలీసులకు, ఇతరులకు సులువుగా తెలియజేయవచ్చు. మహిళల భద్రతకు సంబంధించిన నిర్భయ, రక్ష, ఉమెన్ సేఫ్టీ తదితర రకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిని అండ్రాయిడ్ చరవాణుల్లో డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. యాప్‌లో ఇచ్చిన సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేసుకోవాలి. అనంతరం యాప్‌ను ఉపయోగిస్తే ఒంటరిగా వెళ్లే సమయంలో ఎలాంటి ఆందోళన ఉండదు. దీంతో పాటుగా మహిళలపై ఏ ప్రాంతంలో అధికంగా దాడులు జరుగుతున్నాయో గుర్తించేందుకు వీలు కలగడంతో పాటు ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసే అవకాశం పోలీసులకు ఉంటుంది.



అలంకరణకు సూచనలు...

అతివల సౌందర్యానికి బ్యూటీ టిప్స్ అనే యాప్ అందుబాటులో ఉంది. ప్రస్తుత బిజీ జీవనంలో కారణంగా అందం పాడవుతోందని అనేక మంది అతివలు బాధపడిపోతున్నారు. వీరి బాధను దూరం చేసేందుకు ప్రత్యేకమైన యాప్ బ్యూటీ టిప్ అందుబాటులో ఉంది. అందం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను వివరిస్తూ చక్కటి సూచనలు, సలహలు తెలుసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా ఏర్పడుతోంది.



వేడుకల కోసం..



వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించేందుకు అతివలు మేకప్ అవుతారు. ఇందులో ముఖ్యంగా వివాహలు చేసుకునే వారైతే మరీ గంటల తరబడి మేకప్ వేసుకుంటుంటారు. ఈ కష్టాలన్నింటికి చెక్ పెట్టేందుకు సరికొత్త యూక్యామ్ మేకప్ యాప్ అందుబాటులో ఉంది. ఈ యాప్ ద్వారా ఆధునాతన అలంకరణకు పెద్దపీట వేయవచ్చు

ఎంతో ఉపయుక్తం...

- శిరిషా, షీ టీం ఇన్చార్జీ

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు అండ్రాయిడ్ చరవాణులను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు వృత్తిరీత్యా చదువులు, వివిధ పనుల నిమిత్తం రాత్రుల్లో బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతుంటాయి. వీటిని దూరం చేసేందుకు చరవాణుల్లో మహిళల రక్షణకు సంబంధించిన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగిస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఎవరి భద్రత వారే చూసుకునేందుకు ఈ యాప్‌లు దోహదపడుతున్నాయి.

పోటాపోటీగా యాప్‌లు...

- ఫాతిమా, కాసిపేట ఉపాధ్యాయురాలు

వివిధ సంస్థలు మహిళలకు ఎంతో ఉపయోగపడే విధంగా పలు రకాల యాప్‌లను రూపొందించి అందుబాటులోకి తీసుకురావడం బాగుంది. ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఈ యాప్‌ల ద్వారా వాటిని అధిగమించే అవకాశం ఉంది. మహిళల రక్షణకు సంబంధించిన యాప్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలి.


వ్యవసాయ పరికరంతో విద్యార్థులు చిత్రంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుడు

భిన్న ఆలోచనకు రూపం.. కొత్త వ్యవసాయ పరికరం

- ఆవిష్కరించిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు
- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక..

ఉట్నూరు, న్యూస్‌టుడే

'విజేతలు భిన్నమైన పనులు చేయరు. కానీ చేసే పనినే ఇతరులకన్న కాస్త భిన్నంగా చేస్తారు'- అన్న నానుడిని నిజం చేసి చూపించారు ఉట్నూరు-లాల్‌టెక్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కశాశాలకు చెందిన విద్యార్థులు. తమ మదిలో మెదిలిన ఓ వినూత్న ఆలోచనకు రూపకల్పన చేసి కొత్త వ్యవసాయ పరికరాన్ని కొనుగొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పనిచేసే ఈ సాధనం ఇప్పటికే జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శన పోటీలలో మొదటి బహుమతిని సాధించింది. తాజాగా సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి సృజన ప్రదర్శన పోటీలకు ఎంపికైంది. ఆ పరికరం పనితీరుపై ప్రత్యేక కథనం.

లావుడ్యా శేఖర్ లాల్‌టెక్డి పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఒకసారి యుట్యూబ్‌లో పొలాల్లో పురుగుల మందును పిచికారీ చేసే వ్యవసాయ పరికరాన్ని చూశాడు. ఈ విషయాన్ని తనతోపాటు చదువుతున్న ధారవత్ సురేందర్, మునావత్ అరుణ్‌కుమార్, గోపతి సాయికృష్ణల దృష్టికి తీసుకెళ్లాడు. భారీగా ఉన్న ఆ పరికరం ఉపయోగించడానికి కష్టంగా ఉండడమే కాకుండా దాని ఖర్చు ఎక్కువగా ఉందని గ్రహించారు. దీంతో వారు తక్కువ ఖర్చు, బాగా పనిచేసే కొత్త పరికరం తయారుచేయాలని సంకల్పించారు. తమ అధ్యాపకుడు మురళీ, కళాశాల ప్రిన్సిపల్ అనిల్ చౌహాన్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. వారు స్పందించి సృజనా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఇన్‌స్ట్రక్టర్ రవీందర్ సహకారంతో కొత్త పరికరం తయారుచేసి విజయం సాధించి అబ్బురపర్చారు.

ఇదే ఆ పరికరం..

పురుగుల బెడద నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు పురుగుల మందు పిచికారీ చేయడానికి, కలుపు మొక్కలను తొలగించడానికి, ఎరువుల బస్తాలను చేనుగట్టు వరకు మోసుకెళ్లడానికి ఉపయోగపడే విధంగా కొత్త వ్యవసాయ పరికరాన్ని విద్యార్థులు తయారు చేశారు. దానికి 'అగ్రో మల్టిపర్పస్ డివైస్' అనే నామకరణం చేశారు. దీని తయారీకి మొత్తం రూ.ఐదు వేలు ఖర్చు అవుతోందని విద్యార్థులు వివరించారు. అంగుళం మందంతో సుమారు 8 కిలోల బరువుతో కూడిన ఇనుప జీఐ కడ్డీలతో కూడిన పైపును తీసుకొని వెల్డర్ సహాయంతో చిత్రంలో చూయించిన ఆకారంలో చిన్న సైకిల్ చక్రం, చైనును అమర్చారు. దానికి ప్లాస్టిక్ డబ్బాను అనుసంధానం చేయడంతోపాటు చేనులో సాగులో ఉన్న పంటకు ఒకసారి నాలుగు వరుసల్లో మందును పిచికారీ చేసేలా నాలుగు పరికరాలను బిగించారు. కలుపు మొక్కలను తొలగించేందుకు, దున్నడానికి ఉపయోగించేందుకు ఇనుపకడ్డీలతో నాగలిని బిగించారు. ముందు, వెనకకు నెట్టుతూ బలప్రయోగం చేయడంతో చక్రం తిరిగి ఉత్పత్తి అయ్యే శక్తి సహాయంతో డబ్బాలోని మందు పిచికారీ అవుతోంది.

పని చేస్తోందిలా..



ఈ వ్యవసాయ పరికరాన్ని ఉపయోగించి పంటలకు నాశం చేసే పురుగుల మందును ఒకేసారి నాలుగు వరుసల్లో పిచికారీ చేస్తోంది. కలుపు మొక్కలను తొలగించడంతోపాటు చిన్ననాగలి సహాయంతో విత్తనం నాటిన తరువాత పెరిగే గడ్డిని తొలగించొచ్చు. రెండు ఎరువుల బస్తాలను ఈ యంత్రం సహాయంతో పంట చేనుగట్టువరకు తీసుకెళ్లవచ్చును. విద్యుత్తు అవసరం లేకుండా తక్కువ ఖర్చుతో ఈ పరికరం పని చేస్తోంది.

ప్రతిభకు గుర్తింపు..

విద్యార్థులు రూపొందించిన కొత్త వ్యవసాయ పరికరం గతనెల 29న బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన సృజన ప్రదర్శన పోటీల్లో మొదటి బహుమతిని సాధించడంతోపాటు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. వినూత్న ఆలోచనతో రూపొందించిన ఈ పరికరం బాగుందని అధికారులు ప్రశంసించడమే కాదు విద్యార్థులను అభినందించారని కళాశాల ప్రిన్సిపల్ అనిల్‌చౌహాన్ తెలిపారు.

పసిప్రాయం.. ప్రతిభ అబ్బురం..

ఎవరిలో ఏలాంటి ప్రతిభ దాగిఉంటుందో ఎవరికి తెలుసు.. గుర్తించి వెలికి తీస్తే తప్ప.. ఈచిన్నారిని చూడండి.. యోగాసనాలు ఎలా సునాయాసంగా వేస్తుందో చూశారా.. చిన్నారి పేరు నికోడె సరోజన. భీమిని మండలం మామడిగూడ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతోంది. ఎలాంటి శిక్షణ లేకుండా తనలోని సహజత్వంతో కష్టమైన ఆసనాలను సైతం నవ్వుతూ అలవోకగా ప్రదర్శిస్తోంది. ఎనిమిదేళ్ల ప్రాయంలోనే కష్ట సాధ్యమైన యోగాసనాలను ఇలా అడిగిన వెంటనే ప్రదర్శన చేస్తోంది. మామిడిగూడకు న్యూస్‌టుడే వెళ్లిన సందర్భంలో ఈచిన్నారి పాఠశాలలో ఆడుతూ, పాడుతూ సరదాగా చేసిన ప్రదర్శన ఇది.. ఇలాంటి వారిని గుర్తించి ప్రోత్సహిస్తే గర్వపడే క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయి.





- న్యూస్‌టుడే, తాండూరు


పచ్చగా కనువిందు చేస్తున్న మొక్కలు

ఉద్యానవనం కాదు.. ఆశ్రమం..

- ఆహ్లాద వాతావరణంలో విద్యాబోధన
- ప్రతి ఒక్కరూ పర్యావరణ ప్రేమికులే..

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే

అందమైన పూల మొక్కలు..పచ్చగా కనువిందు చేసే విధంగా పెరుగుతున్న మొక్కలతో ఉద్యానాన్ని తలపిస్తోంది. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల చూడటానికి చుట్టు రక్షణ గోడతో బయటకు ఇంద్రభవనంలా కనిపిస్తోంది. లోపలికి అడుగు పెట్టగానే పచ్చందాలు చూపరులకు ఆహ్లాదాన్ని పంచిపెడుతున్నాయి. ఈ పాఠశాలలో 3వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న బాలికలు మొక్కలను దత్తత తీసుకోని రక్షించుతున్నారు. దీంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఇక్కడ నెలకొనిఉంది. అందమైన పూల మొక్కలు, చెట్లు కనువిందు చేస్తున్నాయి.

విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ

విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యం ఇస్తున్నారు. మొక్కలను పెంచుటకు తగిన చర్యలు తీసుకుంటు సంరక్షిస్తున్నారు. ఆశ్రమంలోని అన్ని తరగతుల బాలికలు మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను పెంచుతున్నారు. ప్రతి రోజు అరగంట పాటు ఆశ్రమంలో స్వచ్ఛ భారత్‌ను నిర్వహిస్తున్నారు.


బాలికలు పెంచుతున్న పూల మొక్కలు

మొక్కలను దత్తత తీసుకున్నాం..

- పంచపుల, 6వ తరగతి

ఆశ్రమంలో విద్యను అభ్యసిస్తూనే మొక్కలను దత్తత తీసుకున్నాం. రోజూ మొక్కలకు నీళ్లు పోస్తున్నాం. మొక్క చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తాం.



నిత్యం పర్యవేక్షణ చేస్తున్నాం..

- విజయలక్ష్మి, పంచపుల 5వ తరగతి

ప్రతిరోజు సాయంకాలం దత్తత తీసుకున్న మొక్కలను పరిరక్షించుతున్నాం. మొక్కలకు నీళ్లు పట్టుతూ, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నాం.





మెగా వైద్య శిబిరానికి పేర్ల నమోదు

నేడు శంకర్‌పల్లి, సంద్రోనిపల్లిల్లో...

మందమర్రి: మందమర్రి ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించే మెగా వైద్య శిబిరానికి సమీప గ్రామ ప్రజల నుంచి పేర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం మందమర్రి మండలం సారంగపల్లి పంచాయతీలోని సారంగపల్లిలో 120 మంది, తుర్కపల్లిలో 80 మంది గ్రామస్థుల పేర్లు నమోదు చేసుకున్నారు. ఆదివారం సారంగపల్లి పంచాయతీలోని శంకర్‌పల్లి, సంద్రోనిపల్లి గ్రామాల్లో పేర్లను నమోదు చేసుకుంటామని ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి, డీజీఎం పర్సనల్ పి. గోవిందరాజు తెలిపారు. ఈనెల 9న చిర్రకుంట, 10 తేదీన వెంకటాపూర్, గుడిపెల్లి, 11న మామిడిగట్టు, 12న ఆదిల్‌పేట, పోన్నారం గ్రామాల్లో పేర్లను నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

త్రిశంకు స్వర్గంలో విశ్రాంత కార్మికుల వైద్య పథకం

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే:

సుదీర్ఘకాలం తమ శక్తినంతా ధారపోసి జాతీయ సంపదను వెలికి తీసిన నల్ల కలువలు ఉద్యోగ విరమణానంతరం వచ్చే జబ్బులకు అయ్యే వైద్యానికి పెద్ద మొత్తం సొమ్ము వెచ్చించాల్సి వస్తోంది. అవసాన దశలో విశ్రాంత కార్మికులు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ఉండేలా ఒక బృహత్తరమైన వైద్య పథకానికి పునాది పడింది. సింగరేణిలో ఈ పథకం ఇప్పటికీ త్రిశంకు స్వర్గంలో పడిన నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం...



* సింగరేణిలో వెలువడని అమలు ఉత్తర్వులు

బొగ్గు గనుల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వేజ్ బోర్డు పరిధిలోని కార్మికులకు వైద్య సదుపాయం కల్పించడానికి నిర్ణయించిన కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం-నాన్ ఎగ్జిక్యూటివ్స్ (సీపీఆర్‌ఎంఎస్-ఎన్‌ఈ) తొమ్మిదో వేతన ఒప్పంద కాలంలో తాత్కాలికంగా అమలు చేయాలని జేబీసీసీఐలో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఉద్యోగ విరమణ పొందిన కార్మికుడు, అతని జీవిత భాగస్వామికి నగదు రహిత వైద్య సేవలు అందుతాయి. ఈ పథకాన్ని కోల్ ఇండియాలో అమలు చేయాలని 2014 నవంబరు 26న ఉత్తర్వులు వెలువడ్డాయి. సింగరేణిలో 2015 డిసెంబరులో ఈ పథకంలో చేరడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తూనే, అందిన దరఖాస్తుల ఆధారంగా పదో వేతన ఒప్పందంలో తీసుకునే నిర్ణయం మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. 2016 మార్చి వరకు దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయింది. తొమ్మిదో వేతన ఒప్పంద కాలపరిమితి ముగిసిపోయింది. పదో వేతన ఒప్పందంలో పలు సవరణలతో ఈ పథకం తుది మెరుగులు దిద్దుకుని ఆమోదం పొందింది. కోల్ ఇండియాలో అమలకు నోచుకుంటున్నప్పటికీ, సింగరేణిలో యాజమాన్యం ఈ పథకంపై ఇప్పటి వరకు అమలు ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో అవసాన దశలో విశ్రాంత ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు వచ్చే వ్యాధులకు పెద్ద మొత్తం అయ్యే వ్యయాన్ని భరించలేక నానా అవస్థలు పడుతున్నారు.

విధి విధానాలు ఇవి..

ఈ పథకం (సీపీఆర్‌ఎంఎస్-ఎన్‌ఈ)లో చేరడానికి కోల్ ఇండియా అనుబంధ సంస్థలు, సింగరేణి కార్మికులు అర్హులు. ఆరో వేతన ఒప్పంద కాలం నుంచి తొమ్మిదో వేతన ఒప్పంద కాలం మధ్యలో ఉద్యోగ విమరణ పొందిన వారు ఈ పథకంలో చేరాలంటే రూ. 40 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్నవారు, కొత్తగా చేరే వారంతా ఈ పథకంలో తప్పనిసరి భాగస్వాములు అవుతారు. ఉద్యోగంలో ఉన్నవారి వేతనాల నుంచి కూడా వాయిదా పద్ధతిలో రూ. 40 వేల చొప్పున కోత విధిస్తారు. యాజమాన్యం తన వాటా కింద రూ. 18 వేలు చెల్లిస్తుంది. ఈ పథకం కోసం నిర్దేశించిన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో పథకం కొనసాగుతుంది. ఉద్యోగ విరమణ పొందిన వారు ఈ పథకంలో చేరడానికి నోటీసు జారీ చేసిన ఆరు మాసాల్లోగా రూ. 40 వేలు చెల్లించాలి. ఒకవేళ ఉద్యోగ విరమణ పొందిన కార్మికుడు మరణిస్తే, అతని జీవిత భాగస్వామి ఈ పథకంలో చేరవచ్చు. సర్వీసులో ఉన్న ఉద్యోగి మరణించినా, అతని/ఆమె జీవితభాగస్వామి సభ్యత్వ రుసుము చెల్లించి పథకంలో చేరడానికి వెసులుబాటు ఉంది. ఉద్యోగ విరమణ పొందినవారు, మెడికల్ అన్‌ఫిట్ అయినవారు, స్వచ్ఛంద పదవీ విరమణ పొందినవారు, 57 ఏళ్లు నిండిన తర్వాత రాజీనామా చేసిన వారు ఈ పథకంలో సభ్యత్వం పొందవచ్చు. తొమ్మిదో వేతన ఒప్పందం పరిధిలో సభ్యత్వం ఉన్నవారంతా సవరించిన పథకంలో కొనసాగుతారు. ఉద్యోగిపై ఆర్థికంగా ఆధారపడి అంగవైకల్యం ఉన్న పిల్లలకు సైతం ఈ పథకం వర్తిస్తుంది.

ప్రయోజనాలు ఇవీ..

ఈ పథకంలో చేరినవారికి యాజమాన్యం ఆరోగ్య కార్డులు అందించి, వాటి ద్వారా నగదు రహిత వైద్య సదుపాయాన్ని అందిస్తుంది. నిర్దేశించిన ఆసుపత్రుల్లో వైద్య చికిత్స తీసుకునే వెసులుబాటు ఉంది. భార్యాభర్తలకు కలిపి జీవిత కాలంలో గరిష్ఠంగా రూ. 8 లక్షల వరకు ఈ పథకం కింద వైద్య ఖర్చులు చెల్లిస్తారు. భార్యాభర్తల్లో ఒకరు మధ్యలో మరణిస్తే మిగతా సొమ్మును జీవించి ఉన్న భాగస్వామి వైద్య ఖర్చుకి చెల్లిస్తారు. దివ్యాంగులైన పిల్లలకు వారి జీవిత కాలంలో గరిష్ఠంగా రూ. 2.5 లక్షలు భరిస్తారు. యాజమాన్యం నిర్వహించే ఆసుపత్రుల్లోనూ వైద్య చికిత్స అందిస్తారు. ఈ గరిష్ఠ వైద్య పరిమితులు సాధారణ, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు మాత్రమే. శస్త్రచికిత్స అవసరమైన గుండె జబ్బులు, క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధులు, హెచ్ఐవీ/ఎయిడ్స్, పక్షవాతం, మెదడువాపు వ్యాధులు, కుష్ఠు, అడ్రినల్ హైలో ప్లాస్మాసిస్, మోకాలిచిప్ప/తుంటి ఎముక మార్పిడి లాంటి ప్రాణాంతక వ్యాధులకు గరిష్ఠ వ్యయ పరిమితి ఏమీ లేదు. ఇందులో అవుట్ పేషంట్‌గా చికిత్స తీసుకునే వైద్య ఖర్చులు ఏడాదికి రూ. పదివేల చొప్పున లభిస్తాయి.

యాజమాన్యం ఇచ్చిన హామీ విస్మరించింది

- మంద నర్సింహారావు, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి



పదో వేతన ఒప్పందం చర్చల సందర్భంగా గతంలో వైద్య పథకంపై కుదిరిన ఒప్పందం సింగరేణిలో అమలుకు నోచుకోవడంలేదని ప్రస్తావించినప్పుడు యాజమాన్యం పదో వేతన ఒప్పందంలో తీసుకునే నిర్ణయం ఆధారంగా అమలు చేస్తామని హామీ ఇచ్చింది. కోల్ ఇండియాలో ఇది 2014 నవంబరు నుంచే అమలు అవుతోంది. యాజమాన్యం జాప్యం చేయడం వల్ల ఉద్యోగ విరమణ పొందినవారు అనేక మంది ఆర్థికంగా నష్టపోతున్నారు. తొమ్మిదో వేతన ఒప్పందంలో కుదిరిన అంగీకారం మేరకు ఆరో వేతన ఒప్పంద కాలంలో దిగిపోయిన వారికి రూ. 10 వేలు, ఏడో ఒప్పందంలో ఉద్యోగ విరమణ పొందినవారికి రూ. 15 వేలు, 8వ వేజ్‌బోర్డు పరిధిలో ఉన్నవారికి రూ. 20 వేల చొప్పున సభ్యత్వ రుసుము వసూలు చేయాలి. ఈ పథకాన్ని వెంటనే సింగరేణిలో అమలు చేసి, ఉద్యోగ విరమణ పొందినవారికి ఆరోగ్యకార్డులు అందించి వైద్య సహాయం కల్పించాలి.

ఉచితంగా పథకంలో చేర్చుకోవాలి

- లక్కార్సు ఆగయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు



1996 జులై 1 నుంచి 2011 జూన్ 30 (ఆరు నుంచి ఎనిమిదో వేతన ఒప్పంద కాలం) వరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారికి అప్పట్లో దక్కిన ఆర్థిక ప్రయోజనాలు అతి స్వల్పం. పిల్లల పెళ్లిళ్లు, సొంటింటి నిర్మాణాలకే అప్పట్లో వచ్చిన సొమ్ము సరిపోలేదు. వారికి నెలనెలా లభించే పింఛను కూడా రూ. 3 వేలలోపే ఉంటుంది. అనేక మంది విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. వైద్యానికి అయ్యే ఖర్చు భరించలేక ఎంతో మంది మరణించిన దాఖలాలు ఉన్నాయి. యాజమాన్యం, కార్మిక సంఘాలు మానవతా దృక్పథంతో ఆలోచించి 8వ వేతన ఒప్పందం లోపు ఉద్యోగ విరమణ పొందినవారందరినీ ఎలాంటి సొమ్ము వసూలు చేయకుండా ఈ పథకాన్ని అమలు చేయాలి.

జాతీయ స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: దిల్లీలో ఫిబ్రవరిలో 10 నుంచి 13 వరకు నిర్వహించే జాతీయ స్థాయి మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి 16 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి రాజేశ్వర్‌రావు, మందమర్రి జడ్పీటీసీ సభ్యుడు, పోటీల నిర్వాహకులు కంబగోని సుదర్శన్‌గౌడ్, కట్ట ఈశ్వరచారిలు తెలిపారు. రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో ఈనెల 4, 5 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించి జాతీయ స్థాయి పోటీలకు అవకాశం దక్కించుకున్నట్లు తెలిపారు. పోటీలకు ఎంపికైన వారిలో సింగరేణి ఉద్యోగులు జి. సుజాత, తిరుపతమ్మ, రాజేశ్వరి, విమలకుమారి, విజయరాణి, మధునయ్య, శ్రీనివాసాచారి, ఫక్రూల్‌హూడా, హెచ్. రమేష్, పప్పు నారాయణ, జి. బాలకృష్ణ, ఎం. రాజకొమురయ్య ఉన్నారు. మిగిలిన వారిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గాజుల శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగులు రాజబద్రి, టి. కొమురయ్య, మాధవి ఎంపికయ్యారన్నారు.

వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన ఎస్సార్పీ-I గని

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-1 గని మూడు నెలల ముందుగానే వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకొంది. 2017-18 సంవత్సరానికి ఎస్సార్పీ-1 గని ఉత్పత్తి లక్ష్యం 1,20,000 టన్నులు కాగా శనివారం నాటికి 1,20,503 టన్నులను సాధించింది. దీన్ని పురస్కరించుకొని ఏరియా జీఎం సుభాని మాట్లాడారు. ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకొన్న ఎస్సార్పీ-1 గని కార్మికులు, సూపర్‌వైజర్లు, అధికారులను అభినందించారు. ఎస్సార్పీ గ్రూపు ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, గని మేనేజర్ వెంకటరమణ నేతృత్వంలో ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. గత రికార్డులను తిరగరాస్తూ వచ్చే మూడు నెలల్లో మరింత ఎక్కువ ఉత్పత్తిని సాధించాలని ఆయన సూచించారు. నష్టాలతో నడుస్తున్న భూగర్భ గనులు వార్షిక ఉత్పత్తి లక్షాల్ని చేరుకోవడం కష్టమవుతుంటే, ఎస్సార్పీ-1 గని మూడు నెలల ముందుగానే లక్ష్యాన్ని అధిగమించి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ గని కార్మికులను స్ఫూర్తిగా తీసుకొని ఇతర గనుల్లోని ఉద్యోగులు నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకొనేలా తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు.

'భూ నిర్వాసితుల పట్ల ఇంత నిర్లక్ష్యమా!'

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి భూ నిర్వాసితుల పట్ల మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పెద్దంపేట సర్పంచి తోట చంద్రయ్య, నాయకుడు కాసిపేట శ్రీనివాస్ అన్నారు. శనివారం కాలనీలో వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో భూములు, ఇళ్లు కోల్పోయి నష్ట పరిహారం కోరుతున్న వారికి అండగా నిలవాల్సిన ఎమ్మెల్యే, యాజమాన్యానికి వత్తాసు పలికేలా కేవలం రూ. 5.90 లక్షలు ఇప్పిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పక్కనున్న నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం ఎకరాకు రూ. 8.50 లక్షలు చెల్లిస్తుండగా సింగరేణి భూ నిర్వాసితులకు రూ. 2 లక్షలు తక్కువగా చెల్లించడం ఏం న్యాయమన్నారు. గ్రామస్థుల పక్షాన నిలిచిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబును దూషిస్తున్నారని, ఈ విషయంలో ఎమ్మెల్యే వైఖరి మారాలన్నారు. సమావేశంలో రాజేందర్, కృష్ణస్వామి, చంద్రమౌళి, రాజు, నాగరాజు, శ్రీను, వైకుంఠం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం వాగ్దానాల అమలుకు దశలవారీ ఆందోళనలు

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఈ నెల 11 నుంచి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు వై. గట్టయ్య తెలిపారు. శనివారం ఆయన గోదావరిఖనిలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తింపు ఎన్నికలకు ముందు, ఎన్నికల్లో గెలిచిన తర్వాత కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికలు ముగిసి మూడు నెలలైనా ఎలాంటి కదలిక లేదన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కార్మికులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారసత్వ ఉద్యోగాతో పాటు సొంతింటికి రూ. 10 లక్షలు వడ్డీ లేని రుణం అందజేస్తామని ప్రకటించిన ఆయన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై ఈనెల 11న అన్ని గనులు, విభాగాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నారు. అదే విధంగా 17న జీఎం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంకా కమిటీలు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న గుర్తింపు సంఘం మాటలకు కార్మికులు మోసపోయారన్నారు. ఆరో వేతన సవరణ ఒప్పంద సమయంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు సీఎంపీఎఫ్ నుంచి కొంత మందికి ఇంకా బకాయిలు రాలేదని, వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎల్లయ్య, జాకబ్, రాజరత్నం, మల్లయ్య, రవీందర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-2లో అయిదుగురికి జమేదార్లుగా అవకాశం

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి భద్రత విభాగంలో జమేదార్ పదోన్నతి పరీక్షలో ఆర్జీ-2 డివిజన్ నుంచి అయిదుగురికి అవకాశం దక్కింది. డిసెంబరు 30న కొత్తగూడెంలో నిర్వహించిన రాత పరీక్షలో ఆర్జీ-2 డివిజన్ నుంచి 72 మంది సీనియర్ గార్డులు జమేదార్ పరీక్ష రాశారు. సింగరేణి వ్యాప్తంగా 47 జమేదార్ స్థానాలకు గాను ఆర్జీ-2 డివిజన్ నుంచి కూనమల్ల నర్సయ్య, తోట రాజేషం, ఎం. కృష్ణ, టి. కామరాజు, రవీందర్‌రెడ్డి స్థానం లభించింది. వీరికి మరో వారం రోజుల్లో పదోన్నతి పత్రాలు అందే అవకాశం ఉంది.

9న సేవా సమితి ముగ్గుల పోటీలు

గోదావరిఖని, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఖని జీఎం కాలనీ క్రీడా మైదానంలో ఈ నెల 9న ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు పర్సనల్ డీజీఎం హన్మంతరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వేసే ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ తోపాటు కన్సోలేషన్ బహుమతులుంటాయని వివరించారు. ఆసక్తి ఉన్న మహిళలు నేరుగా ముగ్గుల పోటీలకు హాజరుకావాలని కోరారు.



11వ గనిపై కార్మికుల నిరసన

★ గంటన్నర పాటు విధులకు ఆటంకం

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి జీడీకే-11వ గనిపై ఉదయం షిఫ్టులో కార్మికులు నిరసనకు దిగారు. కార్మికులు విధులకు ఆలస్యంగా చేరుకుంటున్నారని గని మేనేజర్ మ్యాన్‌రైడింగ్‌ను నిలిపివేయడంతో కార్మికులు గనిలోకి దిగలేదు. ఉదయం 7 గంటలకు హాజరు పడ్డ కార్మికులు మ్యాన్‌రైడింగ్ ద్వారా గనిలోకి వెళ్లాల్సి ఉండగా, దాన్ని నిలిపివేయటంతో ఆందోళన చెందారు. నడుచుకుంటూ వెళ్లాలని అధికారులు సూచించడంతో గంటన్నర పాటు కార్మికులు గని పైనే ఉండి నిరసన తెలిపారు. చివరకు కార్మిక సంఘం నాయకులు అక్కడికి చేరుకోగా మ్యాన్‌రైడింగ్‌ను పునరుద్ధరించడంతో కార్మికులు విధులకు హాజరయ్యారు.

సింగరేణి ఆధ్వర్యంలో సీహెచ్‌పీ నిర్మాణం

- ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభించడానికి సన్నాహాలు
- తగ్గనున్న బొగ్గు రవాణా దూరం


గోలేటి క్రాసు రోడ్డు సమీపంలో నిర్మిస్తున్న సీహెచ్‌పీ

రెబ్బెన, న్యూస్‌టుడే

బొగ్గు ఉత్పత్తి, లాభాలు ఆర్జించడంలో బెల్లంపల్లి ఏరియా గనులు సింగరేణిలోనే మొదటి స్థానంలో నిలిచాయి. ఏరియాలోని మూడు ఉపరితల గనుల నుంచి రోజుకు 20 వేల టన్నులను వరకు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం బెల్లంపల్లి ఏరియాలో సీహెచ్‌పీ ఏర్పాటుతో రవాణా దూరాన్ని తగ్గించుకొని, బొగ్గును అత్యధికంగా రవాణా చేసేందుకు యాజమాన్యం సన్నాహాలు చేస్తోంది. రూ. కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్(సీహెచ్‌పీ)తో ఉపరితల గనుల నుంచి ఇతర ప్రాంతాలకు 30 నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీహెచ్‌పీకి బొగ్గును లారీల ద్వారా తరలించే పని తప్పనుంది. త్వరలోనే పనులు పూర్తయితే ఈ ఏరియా బొగ్గును నూతనంగా ఏర్పాటు చేసే సీహెచ్‌పీ నుంచి రైల్వే(వ్యాగిన్ల)ద్వారా చేసే రవాణా పెరగనుంది. దీంతో ఉత్పత్తితో పాటు రవాణాలోనూ ప్రథమ స్థానంలో నిలిచేందుకు అవకాశం ఉంటుంది. ఇందుకోసం సింగరేణి యాజమాన్యం ఫిబ్రవరి మొదటి వారంలో పనులు పూర్తి చేసి ప్రారంభించుకోవడానికి శరవేగంగా పనులను ముమ్మరం చేసింది.


వాగుపై నిర్మిస్తున్న వంతెన

గోలేటి క్రాసు రోడ్డులో సీహెచ్‌పీ

బెల్లంపల్లి ఏరియాలోని ఉపరితల బొగ్గు గనుల నుంచి ఉత్పత్తి చేసే బొగ్గును రైల్వే ద్వారా రవాణా చేయాలనే ఉద్దేశంతో గోలేటి క్రాసు రోడ్డులో సింగరేణి యాజమాన్యం సీహెచ్‌పీ నిర్మాణ పనులు ప్రారంభించింది. కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటుతో పాటు రైల్వేసైడింగ్, భూసేకరణ కోసం రూ. 79 కోట్లు కేటాయించింది. ఇందులో రైల్వే సైడింగ్ కోసం రూ. 29.65 కోట్లు కాగా, మిగితా డబ్బులను సీహెచ్‌పీ కోసం కేటాయించారు. సుమారు రూ. 48 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సీహెచ్‌పీ ప్లాంట్ సామర్థ్యం 5 మిలియన్ టన్నులు ఉంటుంది. సీహెచ్‌పీ నిర్మాణం పనుల్లో 6 వేల జీఎల్ బంకర్లు, 60 టన్నుల సామర్థ్యం గల నాలుగు బంకర్లు, అంతర్గత రహదారులు, లారీ బంకర్ చుట్టూ ప్లాట్‌ఫాం నిర్మాణం, కనెక్టింగ్ గ్యానెట్రీ, టన్నెల్ టిప్లర్ కనెక్టింగ్ గ్యానెట్రి పనులు పూర్తయ్యాయి. సీహెచ్‌పీకి వెళ్లే పులికుంట వాగుపై రూ. 3 కోట్ల వ్యయంతో వంతెన పనులు తుది దశకు చేరుకున్నాయి.

పెరగనున్న బొగ్గు రవాణా.. తగ్గనున్న దూరం

గోలేటి క్రాసు రోడ్డు సమీపంలో నిర్మిస్తున్న సీహెచ్‌పీ పనులు పూర్తయి వినియోగంలోకి వస్తే బొగ్గు రవాణా దూరం తగ్గడంతో పాటు, బొగ్గు రవాణా పెరగనుంది. ప్రస్తుతం బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ, డోర్లి-1, బీపీఏ ఓసీపీ-2 ఉపరితల గనులలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గును రోజు తాండూరు మండలం రేచ్ని కోల్‌యాడ్‌కు, రెబ్బెన కోల్‌యాడ్‌కు, మరి కొంత బొగ్గును శ్రీరాంపూర్, రామకృష్ణపూర్ ఏరియాలోని సీహెచ్‌పీలకు లారీల ద్వారా రవాణా చేస్తున్నారు. అయితే బెల్లంపల్లి ఏరియాలో ఇప్పటికే బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఈ బొగ్గును ఇతర ప్రాంతాలకు రవాణా చేయడంతో సమయంతో పాటు, బొగ్గును అనుకున్న దానికంటే ఎక్కువగా సరఫరా చేయలేకపోయే అవకాశం ఉంటుంది. అదే గోలేటి క్రాసు రోడ్డులోని సీహెచ్‌పీకి బొగ్గును రవాణా చేయడంతో రవాణా దూరంతో పాటు ఎక్కువగా లారీల ద్వారా బొగ్గును సరఫరా చేసే అవకాశం ఉంటుంది. దీంతో రైల్వే వ్యాగిన్ల ద్వారా గతంలో కంటే ఎక్కువగా బొగ్గును సరఫరా అయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా వ్యాగిన్ల ద్వారా సరఫరా చేస్తే తక్కువ, ఎక్కువ కాకుండా సరాసరి ఉంటుంది. దీంతో వినియోగదారుడు కూడా సంతృప్తి చెందే అవకాశం ఉంటుంది. అలాగే రైల్వే ట్రాక్ పనులు సైతం మరో నెల రోజుల్లో పూర్తి చేసేందుకు రైల్వే అధికారులు కసరత్తు చేస్తున్నారు.


బొగ్గు రవాణా కోసం ప్రత్యేక రైల్వే ట్రాక్


60 టన్నుల సామర్థ్యం గల నాలుగు బంకర్లు

మరో నెలలో సీహెచ్‌పీ ప్రారంభించుకుంటాం
- కె.రవిశంకర్, బెల్లంపల్లి ఏరియా జీఎం



గోలేటి క్రాసు రోడ్డు సమీపంలో సింగరేణి కంపెనీ నిర్మిస్తున్న సీహెచ్‌పీ నిర్మాణం పనులు నెలలో పూర్తి కానున్నాయి. ఇప్పటికే పనులను వేగవంతం చేయడంతో ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నాం. రూ. 79 కోట్ల వ్యయంతో సీహెచ్‌పీ, రైల్వే సైడింగ్ ఇతరత్రా పనులు జరుగుతున్నాయి. సీహెచ్‌పీని ప్రారంభించుకోవడంతో ఏరియాలోని బొగ్గు రవాణా సైతం పెరగనుంది. లాభాల్లోతో పాటు బొగ్గు సరఫరాలో కూడా ముందంజలో ఉండేందుకు కృషి చేస్తున్నాం.

అందుబాటులోకి రాని ఈతకొలను

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే సీఈఓ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఈతకొలను సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో సింగరేణి యాజమాన్యం జాప్యం చేస్తోంది. రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించిన ఈతకొలను గతేడాది నవంబర్ 25న సింగరేణి సంచాలకుడు(పీపీ) భాస్కర్‌రావు ప్రారంభించారు. దీంతో తమకు ఈతకొలను సేవలు అందుబాటులోకి వచ్చాయని స్థానికులు సంతోషపడ్డారు. అయితే వారి సంతోషం ఎంతసేపు లేకుండా పోయింది. రెండు నెలల కాలం గడుస్తున్నా యాజమాన్యం స్థానికులకు కొలను సేవలు అందించడంలేదు. కొలను నిర్వహణ, శిక్షకుడిని నియమించడంలో యాజమాన్యం జాప్యం చేస్తోంది. సింగరేణి తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. రూ. లక్షల నిధులతో నిర్మించిన ఈతకొలను నడిపించడంపై యాజమాన్యం దృష్టి పెట్టడంలేదని ఆరోపిస్తున్నారు. గెలిచిన కార్మిక సంఘాలు సైతం పట్టించుకోవడంలేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఈతకొలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.


రామకృష్ణాపూర్‌లో అందుబాటులోకి రాని సింగరేణి ఈతకొలను


ఈతకొలను ప్రారంభించిన సింగరేణి సంచాలకులు భాస్కర్‌రావు (పాతచిత్రం)

రహదారిని ఆక్రమించి నిర్మాణాలు

● దారి ఇరుకుగా మారడంతో ఇబ్బందుల్లో ప్లడ్ కాలనీవాసులు

నస్పూర్(శ్రీరాంపూర్ (గ్రామీణం), న్యూస్‌టుడే: నస్పూర్ పంచాయతీ పరిధి ప్లడ్ కాలనీ రెండో వార్డు బ్రాహ్మణవాడలోని రహదారిపై అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీనివల్ల కాలనీవాసులు ఇరుకైన దారిలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రాహ్మణవాడలోని రహదారి సర్వే నెంబరు 102, 64లో విస్తరించి ఉంది. పంచాయతీ రికార్డుల ప్రకారం కాలనీలో రహదారి 33 ఫీట్ల వెడల్పుతో ఉండాలి. సర్వే నెంబరు 102లో రహదారి వెడల్పు 33 ఫీట్లు ఉండగా, సర్వే నెంబరు 64లో కేవలం 19 ఫీట్ల వెడల్పు మాత్రమే ఉంది. అక్రమ నిర్మాణాలు చేపట్టడం, ఇళ్ల ముందు మొక్కలు పెంచి వాటి చుట్టు ఇనుప తీగలతో కంచె ఏర్పాటు చేయడంతో రహదారి ఇరుకుగా మారింది. దారిపై నిర్మాణాలు ఉండటంతో కాలనీలో సీసీ రోడ్డు వేయలేని పరిస్థితి నెలకొంది. పంచాయతీ సిబ్బంది స్పందించి బ్రాహ్మణవాడలోని రహదారిపై వెలిసిన నిర్మాణాలను తొలగించి, నిబంధనల ప్రకారం రహదారి వెడల్పు ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


కాలనీలో చెట్లను పెంచడంతో ఇరుకుగా మారిన దారి


బ్రహ్మణవాడలో రహదారిపై వెలిసిన నిర్మాణాలు

విద్యుత్తు కేంద్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలి

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి విద్యుత్తు కేంద్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలోకి తీసుకువచ్చే విధంగా ఉత్పత్తి చేపట్టాలని సీఎండీ ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం జైపూర్ విద్యుత్తు కేంద్రం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు దేశంలో నాలుగో స్థానానికి చేరుకున్న కేంద్రాన్ని మొదటి స్థానంలోకి తీసుకువెళ్లే విధంగా అత్యుత్తమ పీఎల్‌ఎఫ్ సాధించేందుకు ప్రయత్నించాలని సూచించారు. డిసెంబరు నెలలో మొదటి యూనిట్ 100 శాతం పీఎల్‌ఎఫ్ సాధించగా, రెండో యూనిట్ 99 శాతం పీఎల్‌ఎఫ్ నమోదు చేసుకోవడం అభినందనీయమన్నారు. డిసెంబరులో మొత్తం 99.5 శాతం పీఎల్‌ఎఫ్‌తో విద్యుత్తు ఉత్పత్తిలోనే అగ్రగామిగా నిలుస్తున్న జైపూర్ సింగరేణి విద్యుత్తు కేంద్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. 9 నెలల్లో 90 శాతం పీఎల్‌ఎఫ్ సాధించిన జైపూర్ విద్యుత్తు కేంద్రం రానున్న మూడు నెలల్లో కూడా అదే సామర్థ్యంతో పని చేసి మొదటి స్థానానికి చేరుకోవాలన్నారు. ఇప్పటివరకు 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేసినట్లు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అందించటంలో సింగరేణి భాగస్వామి కావటం ఆనందంగా ఉందని సీఎండీ పేర్కొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
   - ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
   - బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
   - సి) ఇరాన్ - ఇరాక్
   - డి) భారత్ - పాకిస్థాన్
2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
   - ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
   - బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
   - సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
   - డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్
3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
   - ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
   - బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
   - సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
   - డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ
4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
   - ఎ) రాజేంద్రసింగ్
   - బి) సుభాష్ పాలేకర్
   - సి) బిందేశ్వర్ పాఠక్
   - డి) ఎం.ఎస్. స్వామినాథన్
5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
   - ఎ) నరేంద్ర మోదీ
   - బి) ఎం. వెంకయ్యనాయుడు
   - సి) రామ్‌నాథ్ కోవింద్
   - డి) సుష్మా స్వరాజ్
6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
   - ఎ) బరోడా
   - బి) బెంగాల్
   - సి) ఝార్ఖండ్
   - డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
   - ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
   - బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
   - సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
   - డి) పై ముగ్గురూ
8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



   - ఎ) జమ్మూ కశ్మీర్
   - బి) హిమాచల్ ప్రదేశ్
   - సి) సిక్కిం
   - డి) ఉత్తరాఖండ్
9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
   - ఎ) 2017 డిసెంబరు 30
   - బి) 2017 డిసెంబరు 31
   - సి) 2018 జనవరి 1
   - డి) 2018 జనవరి 2
10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
    - ఎ) 7%
    - బి) 17%
    - సి) 27%
    - డి) 37%
11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృతిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
    - ఎ) ఐఐటీ మద్రాస్
    - బి) ఐఐటీ ఖరగ్‌పూర్
    - సి) ఐఐటీ బాంబే
    - డి) ఐఐటీ కాన్పూర్
12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
    - ఎ) 10.93%
    - బి) 12.93%
    - సి) 14.93%
    - డి) 16.93%
13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
    - ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
    - బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
    - సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
    - డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
    - ఎ) రూ. 75 వేలు
    - బి) రూ. లక్ష
    - సి) రూ. 1.5 లక్షలు
    - డి) రూ. 2 లక్షలు
15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
    - ఎ) బోయిళ్ల విద్యాసాగర్
    - బి) చిలకమర్రి నర్సింహ
    - సి) ఎర్రోళ్ల శ్రీనివాస్
    - డి) సుంకపాక దేవయ్య
16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
    - ఎ) ఇంఫాల్
    - బి) ఇటానగర్
    - సి) కోహిమా
    - డి) గువహటి
17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్ హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
    - ఎ) ముంబయి
    - బి) బెంగళూరు
    - సి) విశాఖపట్నం
    - డి) హైదరాబాద్
18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
    - ఎ) 12.73%
    - బి) 16.73%
    - సి) 20.73%
    - డి) 24.73%
19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
    - ఎ) దిల్లీ
    - బి) బెంగళూరు
    - సి) చెన్నై
    - డి) ముంబయి
20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
    - ఎ) 2018 జనవరి 1
    - బి) 2018 జనవరి 2
    - సి) 2018 జనవరి 3
    - డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.


ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH

ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.


A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)


Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

బింబా & బిబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



హాయ్! బుజ్జీ!!

బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

'అహంకారాన్ని వీడితే అన్నీ శుభాలే'

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: నేటి సమాజంలో మనిషి అహంకారాన్ని వీడితే అన్ని శుభాలే కలుగుతాయని హరి భక్త పారాయణ మారుతి ధన్నురే మహరాజ్ అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి పంచాయతీలోని గురుసాధక ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సత్సంగ ప్రవచన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంసారంలో సుఖ శాంతులు పొందడానికి ప్రతిఒక్కరూ భక్తి మార్గంలోకి రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గజానంద్, గోవింద్, నాందేవ్, వెంకటరావ్, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: గుడిహత్నూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ప్రత్యేక దృష్టి సారించి వంతెన నిర్మాణానికి రూ. 21.22 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని గుడిహత్నూర్ జడ్పీటీసీ సభ్యుడు కేశవ్‌గిత్తె అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని తెరాస పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడిహత్నూర్ ప్రయాణ ప్రాంగణం ముందర వంతెన లేని కారణంగా గతంలో అక్కడ జరిగిన రహదారి ప్రమాదంలో ఎందరో మంది ప్రాణాలు పోగొట్టుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యరాజ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ అడెశీల, సర్పంచులు నిర్మల, జలంధర్, ప్రతాప్, నాయకులు వినోద్, రమేష్ జాదవ్, చంద్రశేఖర్, వామన్‌పటేల్, గఫార్, వైజనాథ్, బర్కత్ అలీ, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయ సదస్సులో జిల్లా రైతు

దండేపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ ఆడిటోరియంలో శనివారం సుస్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రకృతి ఆధారిత వ్యవసాయం సాగు చేస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్న దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్‌కు చెందిన రైతు గాదె శ్రీనివాస్ హాజరై తను పండించిన వరి ధాన్యంతో పాటు ఇతర పప్పు దినుసులను ప్రదర్శనలో ఉంచారు. వీటిని అటవీ శాఖ కార్యదర్శి రంజిత్ పరిశీలించారు. రసాయన ఎరువులతో భావి తరాలకు ముంపు పొంచి ఉందని, ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేస్తూ జీవవైవిధ్యాన్ని కాపాడాలన్నారు.



ప్రకృతి వ్యవసాయం ద్వార జిల్లా రైతు పండించిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖ కార్యదర్శి రంజిత్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పెదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ ఛీఫ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ **పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ **ముక్కెశివాలయం, పాలక్కాడ్, కేరళ, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC TTD

ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV

ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ZEE తెలుగు

ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

maa

ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఏటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: **జులాయి.**

GEMINI

ఉదయం: 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO

ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES

ఉదయం: 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

PIX

ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సిక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి

‘గిరి’ పుణ్యక్షేత్రం.. ఖాందేవుని ఆలయం

పక్షం రోజుల జాతరలో ప్రత్యేక పూజలకు వస్తున్న ఆదివాసీలు



ఖాందేవుని మందిరం; (అంతరచిత్రం) మందిరంలోని వాగోబా విగ్రహం

నార్నూర్, న్యూస్‌టుడే

పుష్యమాసం ఆదివాసీల పవిత్ర మాసం. మాస ప్రారంభం నుంచి అంతిమం వరకు ఆదివాసీలు పవిత్రతలను అనుసరిస్తూ వారి కుల దైవాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. రాయిసిడాం కటోడ వారి జంగుబాయి పెర్సపేన్ (కెరమెరి మండల పుణ్య క్షేత్రం), నాగోబా పూజకు మేస్రం వంశస్థుల జంగాజల్ యాత్ర(ఇంద్రవెల్లి మండల పుణ్యక్షేత్రం), జైజంగు - జై లింగు దీక్షలు(కుమురం భీం జిల్లా జైనూర్ మండలం జంగాంవ్ క్షేత్రం) ఇలా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోనే కాకుండా ఉత్తర - దక్షిణాదిన ఆదివాసీలు తమ దేవీ దేవతలకు ప్రత్యేక పూజలు చేసే పవిత్ర మాసం ఇదే.

ఖాందేవుని ప్రస్థానం..

1919 సంవత్సరంలో నార్నూర్ గ్రామంలో ఆబాది (గ్రామ ఏర్పాటు)నకు అప్పటి పూర్వీకులు అడవిని కొట్టి గ్రామాన్ని, వ్యవసాయ క్షేత్రాన్ని తయారు చేశారు. కానీ దట్టమైన అడవిలో పులులు అధికంగా ఉండడంతో పశువులను, మనుషులను పులులు వేటాడేవి. ఇలా కొనసాగితే ఈ ప్రాంతంలోని మనుషులు, పశువులన్నీ అంతరించి పోతాయన్న భయం గ్రామాన్ని ఏర్పాటు చేసిన తొడసం ఖమ్ము పటేల్, చాలూర్కర్ లింగూజీ, బాణోత్ శంకర్ పటేల్‌లకు పట్టుకుంది. కానీ అసహాయకులుగా మిగిలి, వ్యవసాయానికి వెళ్తే కలిసి కట్టుగా వెళ్లేవారు. ఒక రోజు ఖమ్ముపటేల్ ఎదురుగానే పెద్దపులి వచ్చి ఎద్దులపై దాడి చేసి ఎత్తుకొని వెళ్లింది. ఆలోచిస్తూ ఖమ్ముపటేల్ తమ చేను నుంచి ఇంటిముఖం పట్టారు. రాత్రి తిని పడుకోగా పటేల్ కలలోకి నరసింహావతారం వచ్చి మీరు ఫలానా స్థలానికి వెళ్లి చూస్తే అక్కడ ఖాందేవుడుంటాడు. అక్కడ శాంతి పూజలు చేస్తే గ్రామానికి, పశువులకు శాంతి కలిగి, రైతుల సమృద్ధి, అందరికీ క్షేమం ఉంటుందని అదృశ్యమయ్యాడు. మరుసటి ఉదయం పుష్య పౌర్ణమిన గ్రామంలోని పెద్దలు లింగూజీ, లోఖండే సోమాజీ, శంకర్ పటేల్‌లకు కల గురించి ఖమ్ము పటేల్ వివరించాడు. వీరందరు కలిసి వెంటనే స్నానమాచరించి పవిత్ర ఉపవాసాలతో పూజ సామగ్రి తీసుకొని స్థలానికి వెళ్లగా వాస్తవంగానే ఖాందేవుడు కొలువుదీరి ఉన్నాడు. పక్కన పెద్దపులి పాదాల ముద్రలు నేలపై ఉన్నాయి. తొడసం ఖమ్ము పటేల్, సహ పెద్దలు దేవునికి ప్రత్యేక పూజలు ఇంటికి తిరిగి వచ్చారు. గ్రామంలో అన్నదానం తదితర సాంప్రదాయ కార్యక్రమాలు చేశారు. అప్పటి నుంచి పెద్దపులులు ఎవ్వరికి కనిపించలేదని తొడసం వంశ కటోడలు తొడసం సోనేరావు, తొడసం గోపాల్, తొడసం నాగోరావులు చెబుతున్నారు.



ఖాందేవునికి పూజలు చేస్తున్న తొడసం వంశ కటోడలు

ఏటా జాతర..

ప్రతి ఏడాదిలాగానే జనవరి ఒకటిన పుష్య మాస పౌర్ణమి రోజున నార్నూర్ మండల కేంద్రంలోని ఖాందేవుని వద్ద ఆదివాసీ తొడసం వంశస్థులు తొలిగా ఖాందేవుని పూజలు చేసి జాతరను ప్రారంభించారు. మరుసటి రోజు 2న తొడసం ఆడపడుచు ఖైర్‌డాట్వా గ్రామానికి చెందిన మడావి హన్వంతిబాయి దేవుని ఎదుట కూర్చొని 2 కిలోల నువ్వుల నాటు నూనెను తాగి విశ్వశాంతి కోరింది. ఆ ఘట్టంతో జాతర ప్రారంభమై వివిధ రకాల దుకాణాలు, హోటళ్లు, పిల్లలకు రంగుల రాట్నాలు, యువతులకు గాజుల దుకాణాలు వెలిశాయి. నార్నూర్ మండల ఇరుగు పొరుగు మండలాలే కాకుండా ఆసిఫాబాద్, ఖానాపూర్, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల ప్రజలతో పాటు మహారాష్ట్రలోని ప్రజలు దేవుని ప్రత్యేక పూజలకు, జాతరకు తరలి వస్తున్నారు.



ఖాందేవుని వద్దకు ఎడ్ల బండ్లపై వస్తున్న ఆదివాసీలు

జాతరలో జిలేబీ ప్రత్యేకం..

కుటుంబ సమేతంగా బంధువులతో కలిసి జాతరకు వచ్చిన వారు ఇష్టపూర్వకంగా హోటళ్లకు వెళ్లి జిలేబీ (తియ్యటి తిను బండారం) తింటారు. దోస్తులు-మిత్రులు జాతరలో కలిసినా ప్రత్యేకంగా జిలేబీ తింటారు. జాతరకు వచ్చిన ప్రజలు గాజులు, పెళ్లిల్లో బహూకరించే వస్తువులు, చిన్న పిల్లల ఆట సామగ్రి, తదితర వస్తువులను కొనుగోలు చేసి అంతిమంగా తప్పకుండా జాతరలోని రంగుల రాట్నాలు(ఉయ్యాలలు) ఊగుతారు.



విశ్వశాంతి కోరుతూ 2 కిలోల నాటునూనె తాగుతున్న తొడసం ఆడపడుచు హన్వంతిబాయి



తొడసం ఆడపడుచులతో కలిసి ఖాందేవుని పూజల్లో ఎమ్మెల్యే కోవలక్ష్మీ



జాతరలోని ప్రత్యేక తినుబండారం ‘జిలేబీ’ చేస్తున్న దృశ్యం

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న


ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. ప్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

ఈనాడు ఈటీవీ తెలంగాణ

పొగమంచులో పరిశ్రమ అందాలు..!



జిల్లాకు తలమానికంగా నిలిచిన సిమెంటు పరిశ్రమ పరిసరాలు అందాలు కనువిందు చేస్తున్నాయి. పొగమంచుతో పాటు పచ్చని పంటలు, భారీగా పెరిగిన వృక్షాలు ఆహ్లాదాన్ని పంచుతున్న చిత్రమిది.

చిత్రం: ఈనాడు, ఆదిలాబాద్

18 నుంచి ప్రథమ సంవత్సరం ప్రయోగ పరీక్షలు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: డా. బీ.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో ఈ నెల 18వ తేదీ నుంచి బీఎస్సీ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభమవుతాయని ప్రాంతీయ సమన్వయ అధ్యయన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్లయ్య తెలిపారు. 18 నుంచి 21వ తేదీ వరకు బాటనీ, ఫిజిక్స్, 22 నుంచి 25 వరకు కెమిస్ట్రీ, 27 నుంచి 30 వరకు జువాలజీ, మ్యాథమెటిక్స్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఉంటాయని వివరించారు. సిర్పూర్-కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, రెబ్బెన, మంచిర్యాల, బెల్లంపల్లి, నిర్మల్, భైంసా విద్యార్థులకు ఈ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. హాల్‌టికెట్లు వారి అధ్యయన కేంద్రాలకు పంపించామని వాటి ఆధారంగా సబ్జెక్టుల వారిగా సమయ సారణి చూసుకొని తరగతులకు హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు 08732- 221016 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

భూప్రక్షాళన కాగితాలకే పరిమితమా..?

నెన్నెల, న్యూస్‌టుడే: భూ దస్త్రాల ప్రక్షాళన కేవలం కాగితాలకే పరిమితమా అని రైతు ఐకాస మండల అధ్యక్షుడు పర్సే మల్లేష్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కనీసం రైతులు విరాసత్ కోసం దరఖాస్తు చేసుకున్న పేరు మారలేదన్నారు. జోగాపూర్ గ్రామంలో విరాసత్ కోసం 10 మంది రైతులు దరఖాస్తు చేసుకుంటే ఒక్కరి పేరు కూడ రికార్డుల్లో మారలేదు. ఇక భూ దస్త్రాల ప్రక్షాళన ఎక్కడ జరిగినట్లు అని ప్రశ్నించారు. నామమాత్రపు సర్వేలు చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు.

మండల తెదేపా యువత అధ్యక్షుడి రాజీనామా

నెన్నెల, న్యూస్‌టుడే: నెన్నెల మండల తెదేపా యువత అధ్యక్షుడు బొర్లకుంట సురేందర్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవికి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. తాను వ్యక్తిగత కారణాలతో పార్టీకి దూరంగా ఉండటానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. తన రాజీనామ లేఖను శనివారం జిల్లా అధ్యక్షులకు పంపించినట్లు తెలిపారు. తనకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు చెప్పారు. తన భవిష్యత్తు ప్రణాళికను త్వరలో వెల్లడిస్తానని పేర్కొన్నారు.



కాలసూచీ విడుదల చేస్తున్న ఉపపాలనాధికారి రాహుల్‌రాజ్

కాలసూచీ విడుదల చేసిన ఉపపాలనాధికారి

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: బెల్లంపల్లి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం కాలసూచీ, దైనందిలను శనివారం ఉపపాలనాధికారి పి.ఎస్. రాహుల్‌రాజ్ ఆవిష్కరించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలసూచీ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉపపాలనాధికారి రాహుల్‌రాజ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయవృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. ఉపాధ్యాయులంటే తనకు ప్రత్యేకమైన గౌరవం ఉందన్నారు. తాను ఈరోజు ఈ స్థితిలో ఉండటానికి ఉపాధ్యాయులే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బి.నర్సింహస్వామి, ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, కళామోహిని, బబిత పాల్గొన్నారు.

ఉప పాలనాధికారిని కలిసిన నాయకులు

కాసిపేట గ్రామీణం: ఉప పాలనాధికారి పి.ఎస్. రాహుల్ రాజ్‌ను శనివారం మాల మహసమితి అధ్యక్షులు మేడ సమ్మయ్య ఆధ్వర్యంలో అ సంఘం నాయకులు కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. నాయకులు పిట్టల ఈశ్వర్, మేకల నర్సయ్య, అందుగుల రాజయ్య ఉన్నారు.

నిరంతరం సేవా కార్యక్రమాలను చేయాలి

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: నిరంతరం సేవా కార్యక్రమాలను



వస్త్రాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

చేయడమే లయన్స్‌క్లబ్ అక్ష్యమని రీజియన్ ఛైర్మన్ కె.సత్యనారాయణ, బెల్లంపల్లి క్లబ్ అధ్యక్షుడు డి.కె.రాజలింగం అన్నారు. శనివారం బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పెద్దనపల్లి, చంద్రవెల్లి, పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ బ్యాగులను లయన్స్‌క్లబ్ సభ్యులు ఎస్.నర్సింగం, ఎన్.వెంకటేశ్వర్లు క్లబ్‌ద్వారా విరాళంగా ఇచ్చారు. అనంతరం పెద్దనపల్లి, బుగ్గగూడెం, కర్షలఘటం గ్రామాలకు చెందిన నిరుపేదలకు దుప్పట్లు, ఇతర వస్త్రాలను ఉచితంగా అందజేశారు. ఇందుకు లయన్స్‌క్లబ్ సభ్యులు బి.రాజారావు, టి.సత్యనారాయణ, ఇ.సువర్ణ, టి.రమేష్, జి.వినోద్, ఎం.డి.ఖాజాసాధికొద్దిన్ ఆర్థిక సహాయం చేశారు. కర్షలఘటం గ్రామానికి చెందిన గిరిజనులకు లయన్స్‌క్లబ్ సభ్యుడు ఇ.ఏ.విన్సెంట్ తన తండ్రి స్మారకార్థం ఉచితంగా అన్నదానం చేశారు. కన్నాలబస్తీలో పేదలకు దుప్పట్లు పి.గోపాలకృష్ణ సహకారంతో పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో రీజియన్ ఛైర్మన్ కె.సత్యనారాయణ, పి.రాజన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

బెల్లంపల్లి గ్రామీణం: ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులను వెచ్చిస్తున్నట్లు బెల్లంపల్లి ఎంపీపీ సుభాష్‌రావు తెలిపారు. శనివారం బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. స్వచ్ఛభారత్ లో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12వేలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఆకెనపల్లిలోనూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్న వారికి సైతం చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, సర్పంచులు పాల్గొన్నారు.

అడుగడుగునా సమస్యలు.. ప్రజలకు తప్పని అవస్థలు

బెల్లంపల్లి, న్యూస్‌టుడే

బెల్లంపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న పేరుమోసిన స్టేషన్ రోడ్డు కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. ఏళ్ళ తరబడి అన్నిరకాల సింగరేణి క్వార్టర్లతో, అంతర్గత దారులతో ఎంతో అందంగా ఉండే ఈ కాలనీలో నిర్వహణ కొరవడి, పర్యవేక్షణ లోపంతో వీధుల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సింగరేణి కంపెనీలోని గనులు, విభాగాల్లో పనిచేసే కార్మికులు అధికారులు ఉండే ఈ కాలనీలో ఎక్కడకికక్కడే దారులన్నీ శిథిలమై, కాల్వలు పూడుకుపోయి, చెత్తకుప్పలు తొలగించక అంతా అస్తవ్యస్తంగా కనిపిస్తున్నాయి. ఈ కాలనీలోని పేరుకుపోయిన సమస్యల, ప్రజల పడే అవస్థల పై న్యూస్‌టుడే కథనం.

స్టేషన్‌రోడ్డు కాలనీలో వీధులన్నీ అస్తవ్యస్తం

బెల్లంపల్లిలో ముఖ్యమైన కార్మికుల కాలనీల్లో స్టేషన్‌రోడ్డు కాలనీ ఒకటి. ఈ కాలనీలో స్టాఫ్‌చెమ్రి, బి, సి, డి.క్వార్టర్లు 300 లకు పైగా ఉన్నాయి. దీంతో ఎక్కడికక్కడే వీటిని అంతర్గత దారులు, మురుగుకాల్వలను సింగరేణి నిర్మాణం చేసింది. ఈ క్వార్టలను సింగరేణిలో పనిచేసే వివిధ స్థాయిల అధికారులు, మైనింగ్ సిబ్బందికి, క్లర్కులు కేటాయించే వారు. దీంతో ఈకాలనీ నిత్యం అన్నివిధాలు నిర్వహణలు చేస్తు 2005 వరకు కళకళలాడింది. ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు, క్లర్కులు, ఇతర అధికారులు బెల్లంపల్లి ఏరియాను ఎత్తివేయడంతో చాలా మంది బదిలీ అయ్యారు. బెల్లంపల్లిలో ఉన్న జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ఇక్కడ నుంచి గోలేటికి తరలించడంతో క్వార్టర్ల నిర్వహణ, దారులు, మురుగుకాల్వలను మర్మతులు చేయడం నిర్వహణ చేపట్టడంలో సింగరేణి అధికారులు నిర్లక్ష్యంచేస్తున్నారు. దీంతో ఎక్కడికక్కడే సమస్యలు తిష్టవేశాయి. దీంతో ఈ కాలనీల్లో అడుగడుగున సమస్యలు పేరుకుపోయి ఇక్కడ నివాసం ఉండే వారికి అవస్థలను మిగిల్చాయి. కొన్ని క్వార్టర్లు ఖాళీ అయితే వాటిని తిరిగి ఎవరికి కేటాయించలేదు. దీంతో చాలా క్వార్టర్లు నిర్వహణ, రక్షణలేక శిథిలమయ్యాయి. అవి ఉన్న చోట చుట్టు పక్కల వారికి అవస్థలు తప్పడం లేదని వాపోయారు.


నివాసాల మధ్య తాత్కలిక మురుగుకాల్వ

వార్షిక మరమ్మతులు ప్రారంభించాలి

ప్రతిఏటా సింగరేణి యాజమాన్యం ఎంఅండ్‌ఆర్ పేరుతో సింగరేణి కాలనీల్లో చేసే నిర్వహణ పనులను పూర్తిగా విస్మరించింది. దీంతో ఇక్కడ ఉన్న అంతర్గత దారులు, మురుగుకాల్వలు నిర్వహణకొరవడి అధ్వాన్నంగా మారాయి. చాలా వీధుల్లో ఉండే క్వార్టర్లవెనకాల నిర్మాణంచేసిన మురుగుకాల్వలు నిర్వహణ మర్మతులు లేక శిథిలమై, చెత్త, మట్టితో నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. సివిల్ విభాగం ద్వారా చేపట్టే పారిశుద్ధ్యంపనులు కూడా సక్రమంగా లేక ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. చాలా చోట్ల పెద్దచెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. బూడిదగడ్డకు వెళ్ళే మార్గంలో నివాసా చెంతనే తాత్కలిక కాల్వలు నిర్వహణ లేకుండా అస్తవ్యస్తంగా తయారయ్యాయి. సింగరేణి యాజమాన్యం ప్రత్యేకంగా శ్రద్ధచూపి ఇక్కడ ఉన్న ఖాళీ క్వార్టర్లను కార్మికులకులకు, సిబ్బందికి కేటాయించి దారులు, మురుగుకాల్వలు, ఇతర పనులు సక్రమంగాచేపట్టాలని కార్మికుల కుటుంబాల వారు కోరుతున్నారు.


క్వార్టర్ల మధ్య పేరుకుపోయిన వ్యర్థాలు


శిథిలమైన కంపెనీ క్వార్టరు

త్రీ ఆర్స్‌పై పర్యవేక్షక బృందం పరిశీలన

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న త్రీ ఆర్స్ కార్యక్రమంపై శనివారం కాసిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర పర్యవేక్షక బృందం పరిశీలించింది. బృంద సభ్యులు కర్ర రమేష్, సాంబారి శ్రీనివాస్ మండల విద్యాధికారి దామోదర్‌రావుతో కలిసి కస్తూర్బా పాఠశాల, దేవాపూర్ ఉన్నత, కాసిపేట ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే త్రీ ఆర్స్ విద్యా విధానాలను ఏ విధంగా అమలు చేస్తున్నారనే అంశాలపై రికార్డులను, విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. ఫార్మెటివ్, సంగ్రహణ పరీక్షల నిర్వహణ, విద్యార్థుల స్థాయి, నిరంతర సమగ్ర మూల్యాంకనం పలు అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి పి.సరిత, దేవాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణభాస్కర్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.


కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న పర్యవేక్షక బృందం సభ్యులు

మందకృష్ణను విడుదల చేయాలని రాస్తారోకో

బెల్లంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. స్థానిక ఎస్బీహెచ్ సమీపంలోని ప్రధాన రహదారి కల్వర్టు దగ్గర ఎమ్మార్పీఎస్ నాయకులు దారికి అడ్డంగా బైఠాయించి వచ్చిపోయే వాహనాలను అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న రాస్తారోకోకు కాంగ్రెస్, భాకపా, ఇఫ్టూ నాయకులు మద్దతు పలికారు. దీంతో ప్రధాన రహదారికి ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, భాకపా నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం నియంత పాలన సాగిస్తుందన్నారు. రాస్తారోకోను నాయకులు ఎంతకు విరమించకపోవడంతో వన్‌టౌన్ ఎస్సై ప్రేంకుమార్ సిబ్బందితో వచ్చి నాయకులతో మాట్లాడి ఆందోళన విరమింప చేసి వాహనాలను క్రమబద్ధీకరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.చిన్నరాజం, సముద్రాల మురళి, ఎం.కొమురయ్య, నక్క కృష్ణ, వి.రాములు, కాంగ్రెస్, భాకపా నాయకులు ఎం.సూరిబాబు, సి.హెచ్.శంకర్, కె.శ్రీనివాస్, ఎం.డి.అఫ్జల్, మంతెన మల్లేష్, చిప్పనర్సయ, టి.మల్లేష్, ఆర్.అయిలయ్య, ఎం.డి.చాంద్ పాషా పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాసిపేట గ్రామీణం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను ప్రభుత్వం నిర్బందం నుంచి వెంటనే విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కల్వల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన సోమగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ.. 23 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగపై అక్రమకేసులు బనాయించి అరెస్టు చేయడం అన్యాయమన్నారు.


దిష్టిబొమ్మపై నీళ్లు చల్లుతున్న పోలీసులు

ప్రధాని దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను భాజపా నాయకులు దహనం చేయడాన్ని నిరశిస్తు శనివారం బెల్లంపల్లిలో ఆ పార్టీ నాయకులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ప్రధాని దిష్టిబొమ్మను తయారు చేసిన నాయకులు కాంటాచౌరస్తాలో దాన్ని దహనం చేయడానికి విశ్వప్రయత్నం చేశారు. దీంతో వన్‌టౌన్ ఎస్సై ప్రేంకుమార్ తన సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు. అయినా దిష్టిబొమ్మను నాయకులు దారిపైనే వేసి పెట్రోలుపోసి నిప్పంటించారు. ఈ సందర్భంగా పోలీసులు దాన్నిఅడ్డుకున్నారు. ఎస్సై ప్రేంకుమార్, కానిస్టేబుళ్లు దిష్టిబొమ్మను కాలకుండా దానిపై నీళ్లు చల్లారు. ఈ సందర్భంగా పోలీసులతో కాంగ్రెస్ నాయకుల పెనుగులాట జరిగింది. కొంచెం సేపు ఉద్రిక్తత నెలకొంది. భాజపా డౌన్...డౌన్, రాహుల్‌గాంధీ జిందాబాద్‌అంటూ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూరిబాబు మాట్లాడుతూ.. ముస్లింల తలాక్ విషయంలో రాహుల్‌గాంధీ మాట్లాడిని విషయాన్ని వక్రీకరించి భాజపా నాయకులు శుక్రవారం బెల్లంపల్లిలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇందుకు కారణమైన భాజపా నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జి సి.హెచ్. శంకర్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి.అఫ్జల్,పట్టణ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జయరాం, నాయకులు ఎం.చిన్నరాజం, పి.రాజేష్‌కుమార్, ఎల్.శ్రీనివాస్, చక్రపాణి, జె.బానయ్య, ఎ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

బెల్లంపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని తాళ్లగురిజాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు శివప్రతాప్ అన్నారు. శనివారం మండలంలోని తాళ్లగురిజాల అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అంగన్‌వాడీలు, ఆశాకార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దీనితో పాటు వ్యక్తిగత నరి శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

మైదానాల అభివృద్ధికి నిధులు మంజూరు

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం, ఎఎంసీ-2 మైదానాల అభివృద్ధికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.రాఘవులు నిధులు మంజూరు చేసినట్లు ప్రతినిధులు జి.వెంకటయ్య, పి.బొంద్యాలు, తిరుపతి తెలిపారు. శనివారం వారు ఎఎంసీ మైదానంలో మాట్లాడారు. తెలంగాణ వివేకానంద వాకర్స్ అసోసియేషన్, సింగరేణి విశ్రాంత కార్మికులు, సీనియర్ సిటజెన్స్ అసోసియేషన్ల ప్రాతినిధ్యం మేరకు జి.ఎం.స్పందించారన్నారు. ఈ మేరకు రూ.16 లక్షలు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. ఈ నిధులతో ఎఎంసీ మైదానం చుట్టు కంచె ఏర్పాటుతోపాటు ప్రధానద్వారాలను అభివృద్ధి చేస్తారన్నారు. అలాగే తిలక్ మైదానంలో నడక మార్గం (వాకింగ్ ట్రాక్) నిర్మాణం చేస్తారన్నారు.

పరిహారం చెల్లించాలని పాలనాధికారికి ఫిర్యాదు

నెన్నెల, న్యూస్‌టుడే: జెండావెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతుల భూముల్లో హైటెన్షన్ విద్యుత్తు 765 కేవీ లైన్ మహారాష్ట్రలోని వరోరా నుంచి కర్ణాటక వెళ్లటం కోసం పెద్ద పెద్ద టవర్‌ల నిర్మాణం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా కనీసం నోటీసులు ఇవ్వకుండ పట్టా భూముల్లో టవర్‌ల నిర్మాణం చేస్తున్నారు. ఈవిషయంపై పరిహారం చెల్లించకుండా టవర్ల నిర్మాణం చేయవద్దని పాలానధికారికి ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. ఒక్కో టవర్ నిర్మాణం నాలుగు గుంటల స్థలంలో నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుకు నాలుగు లక్షల పరిహారం చెల్లించాలని జీవో ఉన్నప్పటికి గుత్తేదారులు ఇవ్వడం లేదన్నారు. తమకు ప్రభుత్వ నిబంధన ప్రకారం పరిహారం చెల్లించే వరకు పనులు చేయమని రైతులు హెచ్చరించారు.


తహసీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

17న అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె

తాండూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్కీం వర్కర్ల దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈనెల 17న అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా సమ్మెలో పాల్గొంటున్నట్లు ఆసంఘం నాయకులు తెలిపారు. ఈమేరకు వారు శనివారం తాండూరు తహసీల్దారు రామచంద్రయ్యకు సమ్మె నోటీసును అందజేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఐసీడీఎస్‌కు సరిపడా నిధులను వెంటనే విడుదల చేయాలని, ఇతర డిమాండ్లతో కూడిన నోటీసును వారు తహసీల్దారుకు అందజేశారు. సీఐటీయూ జిల్లా నాయకుడు దాగం రాజారాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం నాయకులు లీలారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన లేకనే నిరసన కార్యక్రమాలు

తాండూరు, న్యూస్‌టుడే: ముస్లిం మహిళలకు సంబంధించిన తలాక్ బిల్లును కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తాండూరు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం తాండూరుఐబీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులో కొన్ని మార్పులు అవసరమని కాంగ్రెస్ పార్టీ సూచన చేసిందే తప్ప వ్యతిరేకించలేదన్నారు. ఇక్కడి భాజపా నాయకులు, కార్యకర్తలు అవగాహన లేకనే కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించడమే కాకుండా దిష్టిబొమ్మలు దహనం చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఇలాంటి చర్యలను తాము ఖండిస్తున్నామని తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించాలి

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: అన్నివర్గాల ప్రజలు, అధికారులు, సిబ్బంది స్వచ్ఛసర్వేక్షణ్ లో కూడా భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ జి.రాజు అన్నారు. శనివారం బెల్లంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఐకేపీ సిబ్బంది, ఆర్.పి.లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛపట్టణంగా బెల్లంపల్లిని ఉంచాలని ఆయన కోరారు. తడిపొడి చెత్తను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా రద్దుచేయాలని కోరారు. అలాగే పట్టణంలోని అన్నివార్డుల్లో బహిరంగ మల, మూత్ర రహితంగా ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుతం బెల్లంపల్లి పట్టణాన్ని స్వచ్ఛభారత్‌కింద కేంద్రం గుర్తించిందన్నారు. మరోసారి స్వచ్ఛసర్వేక్షణ్ పోటీలో కూడా బెల్లంపల్లి బల్దియా పోటీలో ఉందన్నారు. ఇందుకోసం అందరం కలిసి ఇందులో కూడా విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.దయాకర్, ఆర్.ఓ. జి.మల్లారెడ్డి, ఏ.ఇ. సందీప్, ఐకేపీ పీఆర్‌పీ దుర్గయ్య, సీ.ఓ.లు ఇ.కిషోర్, రామకృష్ణ, ఆర్‌పీలు, మహిళ గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.


వార్డుల్లో పారిశుద్ధ్యపనులు తనిఖీచేస్తున్న కమిషనర్ రాజు

వార్డుల్లో కమిషనర్ పర్యటన

బెల్లంపల్లి పురపాలకసంఘం పరిధిలోని వివిధ వార్డుల్లో శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ జి.రాజు పర్యటించారు. పట్టణంలోని 34వ వార్డులోని కాల్‌టెక్స్‌లో ని పలు వీధుల్లో పారిశుద్ధ్యం నిర్వహణపై ఆయన ఆరా తీశారు. ఆయన వెంట సానిటరి ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముఖద్దాం ఇంద్రపాల్, శ్రీనివాస్, ఉన్నారు. ఆయన అనంతరం పట్టణంలోని రాంనగర్, హన్మాన్‌బస్తిలలో పర్యటించారు. చెత్తతో నిండిన మురుగుకాల్వలను, వీధులను ఆయన తనిఖీ చేశారు. కంపెనీ క్వార్టర్లున్న ప్రాంతాల్లో మురుగుకాల్వలను, ఖాళీస్థలాలను ఆక్రమించడంతో పారిశుద్ధ్యం నిర్వహణ కష్టంగా ఉందని కమిషనర్ తెలిపారు.

రతన్‌లాల్ సేవలు మరువలేనివి

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: బెల్లంపల్లి పట్టణంలోని బజార్‌ఏరియాకు చెందిన ప్రముఖ వస్త్రవ్యాపారి రతన్‌లాల్ అగర్వాల్ మృతిపై శనివారం స్థానిక వస్త్ర వ్యాపారులంతా ప్రగాఢసంతాపం తెలిపారు. శనివారం ఉదయం కొన్ని గంటలసేపు బెల్లంపల్లిలోని అన్నీ రకాల వస్త్రాల దుకాణాలను మూసివేసి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం ప్రతినిధులు రతన్‌లాల్ మృతి అందరికి తీరని లోటన్నారు. ఆయన సేవలను వారు కొనియాడారు. ఆయన మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వి.మనోహర్ ప్రధాన కోశాధికారి ఎస్.నర్సయ్య, ప్రతినిధులు వి.తిరుపతి, ఎం.భాస్కర్, జి.సతీష్, టి.లక్ష్మినారాయణ, డి.మనోహర్, డి.రాజన్న తదితరులు పాల్గొన్నారు.


రతన్‌లాల్ మృతిపట్ల సంతాపం తెలుపుతున్న వ్యాపారులు

రతన్‌లాల్‌మృతి పట్ల భాజపా సంతాపం

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: బెల్లంపల్లి పట్టణానికి చెందిన వస్త్రవ్యాపారి, భాజపా నాయకుడు రతన్‌లాల్‌అగర్వాల్ మృతి పట్ల ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు దూదిసోమశేఖర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. వ్యాపారంతో పాటు భారతీయ జనతాపార్టీ అభివృద్ధి కి ఆయన అనేక సేవలు చేశారన్నారు. ఆయన ఉమ్మడి ఆదిలాబాద్ భాజపా జిల్లా కోశాధికారిగా, జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేశారన్నారు. ఆయనలేని లోటు పార్టీకితీరని లోటన్నారు. ఆయన మృతిపట్ల వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఆదివాసీల హక్కుల పోరాట కమిటీ ఎన్నిక

నెన్నెల, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూర్ గ్రామ ఆదివాసీల హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా ఏనుక మల్లయ్య, ఉపాధ్యాక్షులుగా కొర్తెనారాయణ, ప్రధాన కార్యదర్శిగా,బోయిని పోశం, సహాయ కార్యదర్శిగా తలండి నగేష్, కోశాధికారిగా కొడిపే శంకర్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. గ్రామంలో ఆదివాసులంత ఐక్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఎస్సీ కాలనీలో రహదారిపై కల్వర్టు కూలి ఇక్కట్లు

నెన్నెల, న్యూస్‌టుడే: మైలారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంట్ రహదారి ఉంది కానీ రోడ్డు క్రాస్ చేయడానికి వేసిన వేసిన కల్వర్టు కూలి పోయింది, కేవలం ఇనుప రాడులు మాత్రమే ఉన్నవి. ఎద్దుల బండ్లు దాటడానికి ఇబ్బందింగా మారింది. శనివారం ఒక ఎద్దుల బండి దాటుతుండంగా మురికి కాల్వలో పడిపోయినట్లు కాలనీవాసులు తెలిపారు. ప్రతి రోజు నిత్యం ఇబ్బందిగా మారిందన్నారు. పశువులు సైతం కాల్వలో పడిపోతున్నట్లు చెప్పారు. అధికారులు స్పందించి కాల్వపైన కల్వర్టు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



పరీక్ష నెంబరు కోసం కాదు.. భూమి సర్వే నెంబరు కోసం..

ఈచిత్రం చూశారా.. ఇప్పుడేం పరీక్షలున్నాయి.. పరీక్ష గది నెంబరు వెతుక్కుంటున్నారు అనుకుంటున్నారా.. వీరు పరీక్షలో గది కోసం వెతుక్కునే వారు కాదు.. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన తుది జాబితాలను రెవెన్యూ వారు ఇలా పంచాయతీ కార్యాలయాల్లో గోడలకు అంటించారు.. రైతులు జాబితాలు చూసి సరిగా ఉన్నాయో లేదో తెలుసుకోవాలని రెవెన్యూ వారు ఇలా గోడలకు అంటించారు. అయితే గ్రామాల్లో సర్వే నెంబర్ల ప్రకారం కాకుండా ఇష్టం వచ్చినట్టుగా గోడలపై పేజీలు అంటించారు. దీంతో తమ సర్వే నెంబర్లను చూసుకోవడానికి ఇలా రైతులు తంటాలు పడుతున్నారు. ఈదృశ్యం అచ్చులాపూర్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కనిపించింది. **- న్యూస్‌టుడే, తాండూరు**

క్రీడల్లో సమ్మయ్య ప్రతిభ

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 4, 5 తేదీల్లో రామకృష్ణాపూర్‌లోని ఠాకూర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగవ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బెల్లంపల్లి ఏ.ఆర్. హెడ్‌క్వార్టర్స్ కు చెందిన పూదరి సమ్మయ్య ప్రతిభ చూపి బంగారు, వెండి పతకాలను పొందారు. ఆయన షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం పొంది బంగారు పతకం, డిస్కస్ త్రో, జావెలిన్‌త్రోలో ద్వితీయ స్థానం పొంది వెండి పతకాలను స్వాధీనం చేసుకున్నారు. ఈపోటీల్లో ప్రతిభ చూపిన సమ్మయ్యను ఆర్.ఐ.వెంకట్, ఎంటీ ఆర్.ఐ.అంజయ్య, సి.ఐ.ప్రవీణ్‌కుమార్, ఎస్సై సురేష్ అభినందించారు.


క్రీడల్లో ప్రతిభచూపిన సమ్మయ్యను అభినందిస్తున్న అధికారులు


మౌనికకు ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రేంసాగర్‌రావు

మౌనికకు సాయం అందచేత

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ 5వ రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో పాల్గొన్న కందుల మౌనిక దిల్లీలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైంది. బెల్లంపల్లి మండలంలోని లింగపూర్ గ్రామానికి చెందిన మౌనిక రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్‌లో అసమాన ప్రతిభ చూపి రెండు బంగారు పతకాలను గెలుపొందింది. జాతీయ పోటీలకు ఎంపికైన మౌనికను మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు శనివారం అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆర్థిక సహాయం అందచేశారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి జడ్పీటీసీ సభ్యుడు కార్కూరి రాంచందర్, నాయకులు ఆర్.తులసిదాస్, టి.రవి, ఆర్.శ్రీనివాస్, వీనేష్, కోచ్‌భరత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఖరిపై భాజపా ఆందోళన

తాండూరు, న్యూస్‌టుడే: తలాక్ బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న వైఖరిపై భాజపా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాండూరు మండల కేంద్రంలో భాజపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు, మైనార్టీ మహిళలు తదితరులు కలిసి తంగళ్లపల్లి నుంచి తాండూరుఐబీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాండూరుఐబీలో రాస్తారోకో చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం చేశారు. భాజపా ప్రభుత్వం ముస్లిం మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన తలాక్ బిల్లుకు కాంగ్రెస్ నాయకులు అడ్డు పడుతూ రాజకీయాలు చేస్తున్నారనని ఆరోపించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చిలువేరు శేషగిరి, తుకారాం, నాయకులు తౌటం రాజేంద్రప్రసాద్, మహీధర్‌గౌడ్, ఆసం అశోక్, గుజ్జేటి శేఖర్, కోమండ్ల శ్రీనివాస్, రాచర్ల సురేష్, సిద్ధం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నీటి సరఫరాకు అంతరాయం

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: సింగరేణి యాజమాన్యం కార్మికవాడలకు చేస్తున్న గోదావరి మంచినీటి సరఫరాకు 10 రోజుల వరకు అంతరాయం ఏర్పడిందని బెల్లంపల్లి సివిల్ విభాగం జే.ఈ.బాలరాజు తెలిపారు. సీతారాంపల్లి గోదావరినదిలో ఉన్న ఇన్‌టేక్ వెల్‌లో మోటార్ల మరమ్మతుల కారణంగా 10 రోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని కార్మిక వాడలకు, ఇతర ప్రాంతాలకు రోజువిడిచి రోజు గనుల నుంచివచ్చే నీళ్లు సరఫరా చేస్తామని తెలిపారు. ఇందుకు బెల్లంపల్లిలోని కార్మికులు, ప్రజలు సహకరించాలని కోరారు.

చెన్నూరు

రక్తనిధి కేంద్రంలో నిల్వలు

ఏసీసీ(మంచిర్యాల): మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రంలో నిల్వలు శనివారం వరకు ఎ పాజిటివ్ 17 ఎ నెగటివ్ 1, బి పాజిటివ్ 27, బి నెగటివ్ 1, ఏబీ పాజిటివ్ 5, ఏబీ నెగటివ్ 2, ఒ పాజిటివ్ 24, ఒ నెగటివ్ 8 అన్ని పరీక్షలు చేసి సిద్ధంగా ఉన్నాయి. అవసరం ఉన్నవారు కేంద్రం స్థిరవాణి సంఖ్య(08736-259259, 252259)లను, లేదా రక్తనిధి కేంద్రం నిర్వాహకుడు విష్ణుమూర్తి చరవాణి(9492557337)ని సంప్రదించగలరు.

రేపు అవగాహన సదస్సు

మందమర్రి పట్టణం: కళ్యాణిఖని ఉపరితల గని ఏర్పాటుతో మందమర్రి పురపాలిక పరిధిలో ప్రభావితం అవుతున్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సోమవారం స్థానిక పురపాలిక కార్యాలయం ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సల్వాజీ సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థ డిస్ట్రిక్ట్ మినిరల్ ఫౌండేషన్ ట్రస్టు (డీఎంఎఫ్‌టీ) నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను పంపించేందుకు జిల్లా పాలనాధికారి కర్ణన్ సమక్షంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

విజ్ఞాన విహారం ఇ

క్షేత్ర పర్యటనలతో నేర్చుకున్నామంటున్న విద్యార్థులు

జైపూర్, న్యూస్‌టుడే:

తరగతి గదుల్లో నేర్చిన పాఠాలు, పరిసరాలను గమనిస్తూ నేర్చుకున్న పాఠాలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. గదిలో ఉపాధ్యాయుడు చెప్పే బోధన కేవలం అప్పటి వరకు మాత్రమే విద్యార్థులకు గుర్తుంటుంది. అలా కాకుండా తమ విద్యార్థులకు పరిసరాలను గమనిస్తూ తెలుసుకున్న విజ్ఞానం అనుభవాన్ని అందించడంతో పాటు తీపి గుర్తులను అందిస్తూ వాళ్ల మనస్సులో బలంగా నాటుకుపోతాయి. విజ్ఞాన యాత్రల పర్యటనలో భాగంగా శివ్వారంలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతు శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలినకు వచ్చిన ధర్మపురిలోని మగ్గిండి ప్రభుత్వ మోడల్ పాఠశాల విద్యార్థులపై 'న్యూస్‌టుడే' కథనం..

పాఠశాల్లో విద్యార్థులకు ఏడాదిలో ఒక్క రోజైనా విహారయాత్ర, విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్లేవారు. అనుకోని ప్రమాదాలు సంభవించడంతో కొన్నేళ్లుగా యాత్రలను అనుమతి లేకపోవడంతో విద్యార్థులు విజ్ఞాన యాత్రలకు దూరం అయ్యారు. అలాంటి తరుణంలో ప్రభుత్వం ఇటీవల క్షేత్ర పర్యటనలకు అనుమతులు ఇవ్వడంతో యాత్రలు చేయడానికి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ విద్యార్థులకు "సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు- సేంద్రియ వ్యవసాయం" అనే అంశంపై అవగాహన పెంచాలనే ఉద్దేశంతో జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం మగ్గిండి గ్రామంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలకు చెందిన 45 మంది విద్యార్థులు శుక్రవారం మండలంలోని శివ్వారం గ్రామంలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రకృతి వ్యవసాయం ద్వారా మామిడి తోటల పెంపకం, పురుగుమందులు వాడకుండా కూరగాయలు, పూల తోటలు, వరి, పత్తి, పప్పు దినుసుల సాగు చేయడాన్ని ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. స్థానిక వ్యవసాయ అధికారులు ముత్యం తిరుపతి, బాదావత్ అఖిల్‌లు సేంద్రియ పద్ధతులను అనుసరిస్తూ జీవన ఎరువుల తయారీ, వినియోగం, నేలల్లో సేంద్రియ కార్బన పదార్థాల



వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తున్న విద్యార్థులు

పెంపు, నీటి పొదుపు, కలుపు నివారణ చర్యల్లో భాగంగా ఉపయోగించే మల్చింగ్ విధానం వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల స్థాయి నుంచే కేవలం చదువుపైనే కాకుండా పాఠ్యాంశాల్లోని అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించినప్పుడే విద్యార్థులకు అవగాహన కలుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు

తల్లిదండ్రులను ఆచరించమని చెబుతా


-పూజ, పదో తరగతి విద్యార్థిని



10 ఎకరాల్లో ఎలాంటి రసాయనిక మందులు వాడకుండా కేవలం సేంద్రియ పద్ధతులనే ఉపయోగించడం నాకు ఆనందాన్నిచ్చింది. ఈ పద్ధతుల వల్ల ఆరోగ్యవంతమైన దిగుబడులు పొందడానికి అవకాశం ఉంది. మా తల్లిదండ్రులను కూడా ఇలాంటి పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేయమని చెబుతాను.

పర్యటన చాలా ఆనందాన్నిచ్చింది

-రఘు, పదవ తరగతి విద్యార్థి



ఇక్కడి రైతు ఆచరిస్తున్న పద్ధతుల వల్ల నేను ఆనందాన్ని, విజ్ఞానాన్ని పొందాను. విద్యార్థిగా నా జీవితంలో ఈ పర్యటన చాలా ఆనందాన్నిచ్చింది. మా తల్లిదండ్రులకు ఇలాంటి పద్ధతుల వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించి ఆచరించమని తెలియజేస్తా.

వృత్తి, విద్య కోర్సులో భాగంగా

-బుచ్చన్న, ప్రధానోపాధ్యాయుడు మోడల్ పాఠశాల



విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం అనే వృత్తి, విద్య కోర్సులో భాగంగా ఇక్కడికి వచ్చాను. రైతు శ్రీనివాస్ ఆచరిస్తున్న సేంద్రియ పద్ధతులను గురించి వ్యవసాయ అధికారులు చక్కగా పిల్లలకు, మాకు వివరించారు. ఇలాంటి పర్యటనలు చేయడం ద్వారా విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన పెరుగుతుంది. పిల్లలు కూడా ఇలాంటి పద్ధతులను తమ తల్లిదండ్రులు ఆచరించేలా అవగాహన కల్పిస్తాం అని చెప్పడం ఆనందంగా ఉంది.

అవగాహన పెరుగుతుంది

-ముత్యం తిరుపతి, వ్యవసాయ విస్తారణాధికారి



విద్యార్థులకు కేత్ర పర్యటనల వల్ల వ్యవసాయంపై అవగాహన పెరుగుతుంది. రైతు ఆచరిస్తున్న విధానాల గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాను. పిల్లలను వారి తల్లిదండ్రులకు ఆ పద్ధతులను ఆచరించడం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించాలని కోరాం.

రుణ చెల్లింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చెన్నూరు, న్యూస్‌టుడే: ఎస్‌బీఐ చెన్నూరు శాఖలో మొండి బకాయిలున్న ఖాతాదారులు ఈనెల 8, 9, 10 తేదీల్లో పెండింగ్‌లో ఉన్న రుణాలను చెల్లించాలని బ్రాంచి మేనేజర్ రాంకుమార్ కోరారు. మొండి బకాయిల్లో 50 శాతం రాయితీతో ఒకేసారి చెల్లించుకునే విధంగా ఎస్‌బీఐ రిన్ సమాధాన్ పేరుతో ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తోందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి రుణాలు చెల్లించకుండా ఉన్న బకాయిదారులు బ్యాంకును సంప్రదించి రుణ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈనెల 31 వరకు కల్పించిన ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు.



తుర్కపల్లిలో చేతిపంపు వద్ద మురుగుకంపు

చేతిపంపు వద్ద అపరిశుభ్రం

క్లిక్... క్లిక్

మండలంలోని తుర్కపల్లి గ్రామంలో చేతి పంపు వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. చేతిపంపు నుంచివచ్చే వృథానీళ్లు అక్కడే నిలిచి ఉంటున్నాయి. దీంతో ఆప్రాంతంలో దోమలు విపరీతంగా వ్యాప్తిచెంది వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి చేతిపంపు వద్ద సామూహిక ఇంకుడుగుంత నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చెన్నూరు గ్రామీణం

సమస్యలపై కమిషనర్‌కు వినతి

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి పురపాలిక పరిధిలోని ఐదోవార్డు సుభాష్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కొరుతూ కమిషనర్ సమ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. శనివారం బోడ జనార్దన్ యువసేన ఆధ్వర్యంలో నాయకులు కమిషనర్‌ను కలిసి సమస్యలు వివరించారు. సుభాష్‌నగర్ శివారు వార్డు కావడంతో అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. పారిశుద్ధ్యపు నిర్వహణ అధ్వానంగా మారిందని, పందుల సంచారంతో స్థానికులు ఇబ్బందిపడుతున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు సైతం స్థానికుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు కడగొండ సాయికుమార్, అధ్యక్షుడు బన్ని, ప్రధాన కార్యదర్శి చొప్పదండి ఆరుణ్‌కుమార్, కళ్యాణ్, అజయ్, వెంకటేశ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యువసేన నాయకులు

కూరగాయల ధరలు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: నిన్నటి ధరలు:, కిలో రూపాయల్లో: టమాట 10, వంకాయ 30, మిర్చి 30, బెండకాయ 30, అల్చింత 30, దొండ 40, క్యాబేజీ 40, కాలిఫ్లవర్ 60, కాకర 40, బోడ కాకర 150, క్యారెట్ 70, బీర 80, గోరుచిక్కుడు 40, చిక్కుడు 50, సొరకాయ 15, పాలకూర 20, తోటకూర 20, చుక్కకూర 30, కోతిమీర్ 30, ఆలు 12, ఉల్లిగడ్డ 35.



ఎన్నికైన వారికి నియామక పత్రం అందిస్తున్న సతీష్‌కుమార్

ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కోటపల్లి, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ఇంటింటికి మరుగుదొడ్డిని తప్పక నిర్మించుకోవాలని ఎంపీడీఓ రవీంద్రనాథ్ సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి, ఏదుల్లబంధం గ్రామాల్లో కొనసాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలను శనివారం ఏపీఓ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. పలు కాలనీల్లో క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించి మరుగుదొడ్ల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో స్థానికులతో సమావేశమై మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రతి వర్షాకాలంలో ఈ గ్రామాల్లో వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయని దీనికి అపరిశుభ్రతే కారణంగా పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతగా సూచిస్తూ అవగాహనతో ముందడుగువేసి మరుగుదొడ్ల వాడకంతో ఆరోగ్యరహిత గ్రామాలుగా మలుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రమేష్ గౌడ్, ఈజీఎస్ సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



రొయ్యలపల్లిలో మరుగుదొడ్ల ప్రయోజనాన్ని వివరిస్తున్న ఎంపీడీఓ

కామబాపు కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

కోటపల్లి: కోటపల్లి మండల ఐకాస కన్వీనర్ కామబాపు అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా శనివారం ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్సీ సతీష్‌కుమార్ పరామర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కామబాపు చేసిన సేవలను కొనియాడుతూ తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుతెచ్చుకున్నారు. వ్యక్తిగతంగా, రాజకీయంగా ఆయన అందించిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని చెప్పారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు గట్టాగౌడ్, రాజన్న తదితరులున్నారు.

వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం మందమర్రి మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఇక్కడ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పర్లపెల్లి పద్మావతి, ఉపాధ్యక్షురాలిగా బి. సంధ్యారాణి, కార్యదర్శిగా జె. జ్యోతి, సంయుక్త కార్యదర్శిగా పి. సైదులు, కోశాధికారిగా ఎం. సరితలు ఎన్నికయ్యారు. వీరిని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తలూరి సతీష్‌కుమార్ నియామక పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు పద్మావతి మాట్లాడుతూ తమ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన అందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వసతిగృహ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కోటపల్లి: కోటపల్లి మండల కేంద్రంలోని ఎస్సీబాలుర వసతిగృహ వార్డెన్, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిణి విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు స్థానికంగా ఉండకపోగా వచ్చిపోతుండటంతో విద్యార్థులపై ఆలనాపాలనా కరవైందన్నారు. పట్టిక ప్రకారం భోజనం అందకపోవడంతో పాటు కాస్మొటిక్ ఛార్జీలు సక్రమంగా ఇవ్వడం లేదని తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. ఈ మేరకు సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

త్వరలోనే ఇంటింటికి గోదావరి నీరు

జైపూర్, న్యూస్‌టుడే: పేద ప్రజలకు పరిశుభ్రమైన గోదావరి నీరు అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో మిషన్ భగీరథ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని విప్ నల్లాల ఓదెలు అన్నారు. శనివారం మండలంలోని కుందారం గ్రామంలో పర్యటించిన విప్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో రూ.4 లక్షల పంచాయతీ నిధులతో నూతనంగా నిర్మించిన దోబిఘాట్లను ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా మహిళలకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి విజయలక్ష్మి రామారావు, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి,



చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్న విప్ ఓదెలు

నాయకులు మధుకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవి, లక్ష్మణ్, పుల్లా రెడ్డి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్థుడికి విప్ ఓదెలు పరామర్శ

జైపూర్: మండల కేంద్రానికి చెందిన అసంపెల్లి రాజక్క-రాజయ్య దంపతుల కుమారుడు రఘుచందర్ గత ఆరునెలలుగా మూత్రపిండాలు పాడైపోయి అనారోగ్యం పాలు అయ్యాడు. బాధితుడి విషయం తెలుసుకున్న విప్ నల్లాల ఓదెలు శనివారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయంగా రూ.10 వేలను అందచేశాడు. ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. రఘుచందర్ పరిస్థితికి చలించిన స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రూ.5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు రాజయ్య, లక్ష్మణ్, నాయకులు మధుకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలం, తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికులు

మహాసభలకు తరలిన ఒప్పంద కార్మికులు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాద్ సుందరయ్య పార్కులో పురపాలిక కార్మికులు, ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే 2వ రాష్ట్ర మహాసభలకు శనివారం మందమర్రి నుంచి ఒప్పంద కార్మికులు, నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక పాతబస్టాండ్ వద్ద ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి కాసర్ల రాజలింగు మాట్లాడుతూ పురపాలికల్లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఈ సభ ద్వారా తీసుకువెళ్తామన్నారు.



మందమర్రి నుంచి శబరిమలకు తరలివెళ్తున్న అయ్యప్ప స్వాములు

మాల విరమణకు తరలిన స్వాములు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: మందమర్రిలో 41 రోజుల పాటు అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు దీక్ష విరమణ చేసేందుకు శనివారం శబరిమలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాల ధరించిన అయ్యప్ప స్వాములు వారి కుటుంబసభ్యులు హరిహర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి సదానందంతో ఇరుముడి ధరించారు. ఆలయం నుంచి మార్కెట్ మీదుగా ప్రదర్శన చేపట్టారు. రామగుండం రైల్వేస్టేషన్‌లో రైలులో వెళ్లేందుకు ఇక్కడి నుంచి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన పొలంపల్లి రమేష్ అనే కుటుంబానికి స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయూతనందించారు. మృతుని భార్య రాజ్యలక్ష్మికి రూ.16,200 నగదు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గణేష్ మాట్లాడుతూ గత నెలలో నీట మునుగుతున్న వృద్ధురాలిని కాపాడే ప్రయత్నంలో రమేష్ కూడా మృతి చెందడం దురదృష్టకరం అన్నారు. మృతుని పిల్లలు ఇద్దరు తమ పాఠశాలలోనే చదువుతున్నందున వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఇందుకు సహకరించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయుడి ప్రతిభ



శ్రీనివాస్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రామకృష్ణాపూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో చెన్నూరు మండలంలోని అస్నాద్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గాజుల శ్రీనివాస్ అత్యంత ప్రతిభను చాటారు. హైజంప్‌లో ప్రథమ, లాంగ్‌జంప్‌లో ద్వితీయ, 4*100రిలే పరుగుపందెంలో తృతీయస్థానంలో నిలిచారు. అథ్లెటిక్స్ పోటీల్లో రాణించి యువతకు ఆదర్శంగా నిలిచిన శ్రీనివాస్‌ను శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.



సోమన్‌పల్లి గ్రామసభను నిర్వహిస్తున్న పాలకవర్గం సభ్యులు

అభివృద్ధి పనులపై గ్రామసభ

చెన్నూరు గ్రామీణం: మండలంలోని సోమన్‌పల్లిలో శనివారం గ్రామసభను నిర్వహించారు. పంచాయతీకి సంబంధించిన మూడు నెలలుగా ఆదాయ-వ్యయాలను ప్రజలకు వివరించారు. అందుబాటులో ఉన్న నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీర్మానం చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచి లింగయ్య, కార్యదర్శి మాధవ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



పత్తిరైతులకు బీమా పరిహారం చెక్కులను అందజేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

పత్తి రైతులకు బీమా పరిహారం అందజేత

చెన్నూరు, న్యూస్‌టుడే: వాతావరణ ఆధారిత పంటల బీమా కింద 2016-17లో పత్తిపంటకు బీమా చేయించుకున్న చెన్నూరు మండల రైతులకు శనివారం వ్యవసాయశాఖ కార్యాలయంలో అధికారులు బీమా పరిహారం చెక్కులను అందజేశారు. మండలంలోని 101 మంది రైతులకు పరిహారం మంజూరైనట్లు వ్యవసాయశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఎకరాకు రూ.1,200 బీమా ప్రీమియం చెల్లించగా ఎకరాకు రూ.2,280 మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు.

గుత్తేదారు నిర్లక్ష్యం.. అసంపూర్తిగా పాఠశాల భవనం

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సుందర్‌శాల ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతుల కింద మంజూరైన భవన నిర్మాణం ఏళ్లతరబడి అసంపూర్తిగా దర్శనమిస్తోంది.. 2012-13లో ఆర్వీఎం పథకంలో రు.5 లక్షలు మంజూరుకాగా పనులను చేపట్టారు. గుత్తేదారు నిర్లక్ష్యానికి ఆర్వీఎం అధికారుల అలసత్వం జతకావడంతో నాలుగేళ్ల నుంచి పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. దీంతో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించినా.. ఫలితంలేదు. ఇప్పటికైనా అధికారులు, సంబంధిత అధికారులు స్పందించి పనులు పూర్తయ్యేలా కృషిచేయాలని పోషకులు కోరుతున్నారు.



సుందర్‌శాలలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం



రహదారి పొడవున బయటపడ్డ కంకర

కంకర దారి బాగుపడేదెన్నడు?

దర్పణం

కోటపల్లి మండలం లింగన్నపేట్ మీదుగా అన్నారం గ్రామానికి వెళ్లే దారి కంకరలేచి అధ్వానంగా మారింది. తొమ్మిదేళ్ల కిందట నిర్మించిన దారిపై మట్టి కొట్టుకపోవడంతో కంకర బయటపడింది. రహదారి పొడవున కంకర పైకి తేలడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా తగ్గిపోయాయి. మండల కేంద్రానికి చేరువచేసే దారి ఇదే అయినప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. రహదారి నిర్మించి దశాబ్దకాలానికి చేరువవుతున్నా ఇంతవరకు నిర్వహణ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శాశ్వతంగా ఉండేలా తారు రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కోటపల్లి

ప్రైవేటు పాఠశాలలపై నిఘా పెంచాలి

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు పలు శిక్షణల పేరిట విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ సంఘం నాయకులు శనివారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో బోధన ఉపాధ్యాయులు తగిన అర్హతలు కలిగి ఉండటం లేదని, బస్సులలో డ్రైవర్లతో పాటు క్లీనర్‌లు ఉండాల్సి ఉండగా ఏలాంటి భద్రత చర్యలు లేకుండా రవాణా నిర్వహణ సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్తిక్, సునిల్, నవీన్, అక్షయ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

వృథా నీటితో చెదిరిపోతున్న తారు



రహదారిపై ఏర్పడ్డ గుంతలు

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అంగ్రాజ్‌పల్లి మూలమలుపు వద్ద ఏర్పాటుచేసిన బోరుపంపు నుంచి నిత్యం వెలువడే వృథానీళ్లు ప్రధాన రహదారిపై చేరుతున్నాయి. రోడ్డుపైనే నీళ్లు నిలిచి ఉండటంతో తారుచెదిరి గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. బోరుపంపు నుంచి నీళ్లు వృథాగా వెళ్లకుండా తగినచర్యలు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు.